

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM, SRIKAKULAM

13-7-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 163, పేజీలు : 12 వెల : 6.50



ఫ్రాన్స్ 'నేషనల్ డే' వేడుకలకు ప్రధాని మోడీ

ప్రపంచ వేద విజ్ఞాన కేంద్రంగా ఎస్‌కెయు 9లో


## అధికారంలోకి వచ్చాక సంపద సృష్టిస్తాం సంక్షేమం సాధిస్తాం..



రాష్ట్రానికి విభజన నష్టం కంటే వైఎస్సార్సీతో జరిగిన నష్టం ఎక్కువ

జల్లికట్టుకోసం తమిళనాడు ఏకమైంది రాష్ట్రంకోసం మనం కాలేమా?

రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడతా..

మీడియాతో ఇష్టాగోష్టిలో మాజీ సిఎం చంద్రబాబు

**అమరావతి, జులై 12, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విభజన సమయంలో ప్రజలు బాధను అనుభవించారి, రాష్ట్రం కూడ నష్టపోయిందని, కానీ రాష్ట్రానికి విభజనతో జరిగిన నష్టం కంటే వైఎస్సార్సీ పాలనలోనే ఎక్కువ నష్టం జరిగిందని టిడిపి అధినేతచంద్రబాబునాయుడు అన్నారు. సిఎం జగన్ మూర్ఖపు నిర్ణయాలకు రాష్ట్రం బలైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. జగన్ తన అసమర్థతతో పోలవరంను, కక్షతో అమరావతిని నాశనం చేశారని అన్నారు.. దీని వల్ల అంతిమంగా నష్టపోయింది రాష్ట్రం, ప్రజలే అన్నారు.. బుధవారం ఉండవల్లిలోని తన నివాసంలో మీడియా ప్రతినిధులతో చంద్రబాబు చిట్‌చాట్ చేశారు. రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులు, పాలనా పరమైన వ్యవహారాలు, ప్రజల సమస్యలు, టిడిపి నిర్వహించబోయే కార్యక్రమాలపై తన ఆలోచనలను పంచుకున్నారు..

**మహిళ జీవితాలు మార్చేలా మహాశక్తి':**

మహానాడులో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రకటించిన పథకాలను మరింతగా ప్రజల్లో తీసుకెళ్లనున్నట్టు తెలిపారు. ఇప్పటికే బస్సు యాత్ర నడుస్తోందని, మహిళలకు ప్రకటించిన పథకాలపై ప్రత్యేకంగా ప్రచార కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈనెల14న పార్టీకార్యాలయంలో మహాశక్తి కార్యక్రమంపై ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చంద్రబాబు తెలిపారు.. బస్సులు, కార్లు ద్వారా మహిళా నేతలు, కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా 50 రోజులపాటు పర్యటనలు చేస్తారని అన్నారు. ఇందులో భాగంగా వేలాది గ్రామాల్లో డోర్‌టుడోర్ ప్రచారం ఉంటుందని అన్నారు. అన్ని అంశాలు చర్చించి మహిళలకు సంబంధించిన 'తల్లికి వందనం', 'మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం', 'ఆడబిడ్డ పథకం కింద నెలకు రూ.1500, ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాలు ప్రకటించినట్టు ≫10



## ఎన్నికలు వస్తున్నాయి.. సిద్ధంకండి: సిఎం

**విజయవాడ,జులై12 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరో తొమ్మిదినెలల్లో ఎన్నికలు వస్తున్నాయని,సిద్ధపడాలని సిఎం జగన్ స్పష్టం చేసారు.బుధవారం మంత్రి మండలి సమావేశం తరువాత ఆయన మంత్రులతో మాట్లాడుతూ జగన్న సురక్షణను గమనించాలన్నారు.రాష్ట్రంలో నిర్దేశిత షేడ్యూల్ మేరకు ఎన్నికలు జరుగుతాయన్నారు.మన లక్ష్యం 175/175 ఇందుకుఅనుగుణంగా వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లాలన్నారు.ఎన్నికలకు ఇంకా మిగిలి ఉన్నది తొమ్మిది నెలలేనన్నారు.ఈ తొమ్మిది నెలలు మనం కష్టపడితే మన అనుకున్న లక్ష్యాలకుఅనుగుణంగా పూర్తిస్థాయి గెలుపు మన దేనన్నారు. ఉద్యోగుల వేతనాల సవరణ కోసం కమిటీ వేసామన్నారు. లంక భూములు, అసైన్డ్ ≫2

# లంక భూములపై హక్కు సాగుదారులకే

- కేబినెట్ సమావేశంలో నిర్ణయం
- అమరావతి ఆర్-5 జోన్‌లో 47 వేల ఇళ్లు
- వర్సిటీ అధ్యాపకుల రిటైర్మెంట్ 65కు పెంపు
- గండికోట రిజర్వాయర్ నిర్వాసితులకు ప్యాకేజి
- శ్రీసిటీలో కోకోబటర్, పౌడర్ ఫ్యాక్టరీ నిర్మాణం

**విజయవాడ,జులై12, ప్రభాతవార్తప్రతినిధి:** భూమిలేని నిరుపేదలకు అసైన్డ్‌ల్యాండులు, లంక భూములను వాటి సాగుదారులకే కేటాయింపుకు మంత్రి మండలి సమావేశం కీలక నిర్ణయం తీసుకుంది.కృష్ణా,గోదావరి లంకభూముల్లో ఇప్పటికే వాటిని సాగు చేసుకుంటున్న రైతులకు వాటిపై హక్కు కల్పించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధ్యక్షతన సచివాలయంలోని కేబినెట్ సమావేశ మందిరంలో మంత్రిమండలి భేటీ జరిగింది. సిఆర్‌డిఏ పరిధిలోని ఆర్-5 జోన్‌లో 47వేల ఇళ్ల నిర్మాణాలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. మొత్తం 55 అంశాలు అజెండా మంత్రి మండలి సమావేశం జరిగింది.ఆయా అంశాలపై మంత్రిమండలి క్షుణంగా చర్చించింది. మొత్తం 63,191,84 ఎకరాల అసైన్డ్‌మెంట్ ల్యాండ్స్, లంకభూముల విషయంలో 66,111 మందికి పూర్తి హక్కులు కేటాయిస్తూ కేబినెట్ తీసుకున్న నిర్ణయం తీసుకుంది.ఈ ప్రతిపాదనపై సిఎం జగన్ మాట్లాడుతూ లంకభూముల సాగుదారులకు పట్టాలు అందిస్తామన్న మన మాటను నిలుపుకుంటున్నామన్నారు. అసైన్డ్ భూములకు సంబంధించి మనం గతంలోఇచ్చిన వాగ్దానాలకు అనుగుణంగానే చర్యలు తీసుకుంటున్నామన్నారు. లంక భూముల సాగుదారులకు పట్టాలను అందించే కార్యక్రమాన్ని త్వరలో అమలు చేస్తామన్నారు.లంకభూములకు సంబంధించి రెవెన్యూ యంత్రాంగం 9,062.39 ఎకరాలకు సంబంధించిన 19,176 దరఖాస్తులను అర్హమైనవిగా గుర్తించింది.ఎ-కేటగిరిలో 475.93 ఎకరాలను,1,178 మందికి, బి.- కేటగిరిలో 848.22 ఎకరాలను 2,333 మందికి,సీ- కేటగిరిలో 7,73,25 ఎకరాలు 15,665 మందికి ఇవ్వాలని నిర్ణయించారు.

ఈ భూములకు జిల్లా కలెక్టర్ సంతకంతో పట్టాలు ఇస్తారు.లంకభూముల పంపిణీలో అత్యధికంగా కృష్ణాజిల్లాలో 3,570 ఎకరాలకు సంబంధించి 6,257 మందికి పట్టాలు ఇవ్వనున్నారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం లంకభూములకు పట్టాలను అందజేస్తోందని సిఎం జగన్ గతంలోనే స్పష్టం చేసారు.ఈ వారంలో మంత్రి మండలి సమావేశం సిఎం జగన్ అధ్యక్షతన జరుగుతుంది,ఈ సమావేశంలో లంకభూములను సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇచ్చే దిశలో ప్రతిపాదన ప్రవేశపెట్టి తీర్మానం చేస్తారు.త్వరలో లంకభూములకు సంబంధించి రైతులకు పట్టాలనుఇచ్చే కార్యక్రమాన్ని సిఎం జగన్ చేపడతారు.

లంక భూములసాగుదారులకు గతంలో మనం ఏమైతే హక్కులు ≫2

# వలంటీర్ల జీతం రోజుకు 164 రూపాయలా?

వారి పరిస్థితిపై విచారం వ్యక్తం చేసిన పవన్

వలంటీర్లలో కొందరు ఇళ్లలో రెక్కీ చేస్తున్నారు

లొంగకపోతే పథకాలు ఆపేస్తామని బెదిరిస్తున్నారు

తాడేపల్లిగూడెం బహిరంగసభలో జనసేనాని



తాడేపల్లిగూడెం బహిరంగ సభలో ప్రసంగిస్తున్న జనసేన అధినేత పవన్

**తాడేపల్లిగూడెం, జులై12,ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వలంటీర్లను వదలలేదు. వారాహి విజయ యాత్ర రెండో విడతలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం ఎస్.వి.ఆర్. సర్కిల్‌లో బుధవారం రాత్రి జరిగిన బహిరంగ సభలో వారాహి వాహనంపైనుంచి పవన్ ప్రసంగించారు. వలంటీర్‌కు ప్రభుత్వం ఇచ్చే ఒక రోజు జీతం 164 రూపాయలు 38 పైసలు బూమ్ బూమ్‌కు ఎక్కువ...ఆంధ్రా గోల్డ్‌కు తక్కువ... అంటూ మద్యం ధరలతో పోల్చి చెప్పారు. వలంటీర్లు తనకు సోదర సమానులని అన్నదమ్ములు, అక్కా చెల్లెలు లాంటివారు, ఇపుడు వస్తున్న రూ.5 వేలకు మరో రూ.5 వేలు వేసి ఇచ్చే మనసున్న వాడిని...అంటూనే మరోవైపు వలంటీర్లలో పుచ్చులు, కుళ్లిపోయిన వ్యక్తులు, క్రిమినల్స్ ఉన్నారంటూ తీవ్ర స్థాయిలో విమర్శించారు. వలంటీర్లు అనే గద్దల కాళ్లు కింద జనం కోడి పిల్లల్లా నలిగిపోతున్నారని పేర్కొన్నారు. ఏ వలంటీరు అయినా ఇబ్బంది పెడితే పోలీస్ స్టేషన్‌కు వెళ్లండి, జనసేనను ఆశ్రయించండి అంటూ పిలుపు ఇచ్చారు. వలంటీర్లు ఇళ్లలో రెక్కీ చేస్తున్నారంటూ పవన్ తీవ్రమైన వ్యాఖ్యలు చేసారు. ఒంటరి ఆడ పిల్లలను టార్గెట్ చేస్తున్నారని, పెద్దలు ఇంట్లో లేని సమయంలో వెళ్లి వాళ్లను లొంగదీసుకుంటున్నారని, లొంగకపోతే పథకాలు ఆపేస్తామని బెదిరిస్తున్నారని వాలంటీర్లనుద్దేశించి పవన్ తీవ్రమైన ఆరోపణలు చేసారు. తిరుపతిలో ఎర్ర చందనం స్మగ్లింగ్, గుంటూరులో రౌడీయిజం, మద్యం అక్రమ రవాణా వంటి కేసుల్లో వలంటీర్లు పట్టుబడ్డారని ఉదహరించారు. జగన్ మాట్లాడితే నేను హైదరాబాద్‌లో ఉంటున్నానంటాడు, మరి వలంటీర్లు ద్వారా సేకరించిన ఈ రాష్ట్ర ప్రజల మొత్తండేటా హైదరాబాద్ నానక్ ≫2

## ఎపి పిఆర్సీ చైర్మన్‌గా మన్మోహన్‌సింగ్

**విజయవాడ,జులై12, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణకు 12వ పీఆర్సీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం ఇటీవల ఉద్యోగులకు 12వ పేస్కేలు సవరణకు సంబంధించి కమిటీని నియమిస్తామని వాగ్దానం చేసింది.ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణకు 12వ పీఆర్సీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ కమిటీకి చైర్మన్‌గా విశ్రాంత ఐఎఎస్ అధికారి మన్మోహన్‌సింగ్‌ను నియమిం చింది. ఏడాదిలోగా పీఆర్సీసీ వివిధ అంశాలపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొంది, వివిధ ప్రభుత్వశాఖలు, కేటగిరిలకు చెందిన ఉద్యోగులందరి వివరాలు, వారికి సంబంధించిన అంశాలతో పాటు స్థానికంగా ఉన్న పరిస్థితులు, కరువు భత్యంపై అధ్యయనం చేసిన తరువాత సిఫార్సులు చేయాలని పీఆర్సీకి ప్రభుత్వం సూచించింది.

ఉద్యోగుల వేతనాల పెంపు ఇతర సదుపాయాల కల్పన తదితరంశాలపై పీఆర్సీ పరిశీలన చేస్తుంది.12వ పీఆర్సీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళన చేసారు.ఈ క్రమంలో వారిని మంత్రుల కమిటీ ద్వారా చర్చలకు పిలిచిన ప్రభుత్వం పీఆర్సీ ఏర్పాటుకు అంగీకరించింది.ఈ కమిటీకి సంబంధించిన పలు వివరాలను ప్రభుత్వం ప్రకటించాల్సి ఉంది.



## తక్కువ ధరకే టమాటా!

అందించేందుకు కేంద్రం వ్యూహం

మిగులు రాష్ట్రాలు ఏపి, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు సరఫరా

కొన్ని రాష్ట్రాల్లో రూ. 250 దాటిన ధర

**న్యూఢిల్లీ, జులై 12:** దేశవ్యాప్తంగా టమాటా ధరలు మండిపోతున్నాయి. అన్ని రాష్ట్రాల్లో దాదాపు కిలో టమాటా ధర రూ.150 నుంచి రూ.200 పలుకుతోంది. కొన్ని ప్రాంతాల్లో అయితే రూ. 250 కంటే అధిక ధరకు టమాటాను విక్రయిస్తున్నారు. అయితే ఇటీవల భారీగా పెరిగిన చికెన్ ధరలు, నేల చూపులు చూడటంతో కిలో చికెన్ రూ.150 నుంచి రూ.180 మధ్య అమ్ముతున్నారు. దీంతో చికెన్ కన్నా టమాటానే ఎక్కువ ధర ఉందని నెటిజన్లు ట్రోల్స్ చేస్తున్నారు. అటు ప్రతిపక్షాల నుంచి కూడా కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టమాటా ధరలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నియంత్రించలేకపోతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం, టమాటా ధరలను తగ్గించి అందరికి అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతోంది. అయితే ఈ టమాటా పంటను ప్రభుత్వం అధిక సంఖ్యలో సేకరించి సబ్సిడీ మీద వినియోగదారులకు అందించాలని కేంద్రం నిర్ణయం తీసు ≫2



ప్రయోగానికి సిద్ధంగా ఉన్న ఎల్‌విఎం3-ఎం4 రాకెట్

# 'చంద్రయాన్'కు కౌంట్‌డౌన్

రేపే ముహూర్తం, షార్‌లో తుది ఏర్పాట్లు

పర్యవేక్షిస్తున్న ఇస్రో చైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట (తడ), జులై 12 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ఉపగ్రహం చంద్రుని వైపు దూసుకెళ్లే సమయందగ్గరపడింది. శుక్రవారం మధ్యాహ్నం 2.35 గంటలకు తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. ఇక్కడి సెకండ్ లాంచ్ ప్యాడ్‌పై ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని అంతరిక్షంలో ప్రవేశపెట్టనున్నారు. ఇందుకు సంబంధించి గురువారం మధ్యాహ్నం 2.35 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. ఈ కౌంట్‌డౌన్‌లో అన్ని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వ్యవస్థలను సరిచూసుకొని ఇంధనాన్ని నింపే ప్రక్రియ కొనసాగిస్తారు. ద్రవ ఇంధన దశ, అతి శీతల క్రయో ఇంధన దశను నింపడం ముగించి రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు.

ఇందుకు సంబంధించి శాస్త్రవేత్తలు షార్‌లో ఎంఆర్ఆర్, ఎల్ఎబి సమావేశాలు నిర్వహించారు. లాంచ్ రిహార్సల్స్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ప్రయోగ వీక్షణకు కేంద్ర శాస్త్ర సాంకేతికశాఖ మంత్రి జితేంద్రప్రసాద్‌తో పాటు పలువురు విఐపిలు వస్తున్నట్లు తెలిసింది. ఇస్రో చైర్మన్ ఎస్. సోమ నాథ్ ఆధ్వర్యంలో రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదిలావుంటే ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ ప్రయోగానికి సంబంధించి ఇస్రో విడుదల చేసిన వీడియోలో అత్యద్భుత దృశ్యాలు ఉన్నాయి. రైలు పట్టాల వంటి దారిలో రాకెట్ లాంచ్ ప్యాడ్‌కు వెళ్లే సమయాన దూరంగా ఉన్న తాటిచెట్లు కూడా ఈ దృశ్యాలలో కనిపించి కనువిందు చేశాయి.

చంద్రయాన్-3లో ప్రయోగించే ల్యాండర్, రోవర్‌లు చంద్రునిపై దిగినప్పుడు జరిగే ప్రక్రియను కూడా ఊహాచిత్రాలలో పొందుపరిచారు. రాకెట్ శీర్షభాగాన చంద్రయాన్-3ని అమర్చిన ప్రదేశాన్ని కూడా గ్రాఫిక్స్‌లో ఉంచారు. మొత్తంమీద రాకెట్ ప్రయోగ సన్నాహాలలో శాస్త్రవేత్తలు తలమునకలై ఉంటే, ఇప్పటికే ప్రసార మాధ్యమాల ద్వారా చంద్రయాన్-3 గురించిన సమాచారం ఎప్పటికప్పుడు దేశ ప్రజలు తెలుసుకుంటూనే ఉన్నారు. శ్రీహరికోటలో ఈ రాకెట్ ప్రయోగానికి ≫2

## మదనపల్లెలో రైతు దారుణ హత్య

కాళ్లు, చేతులు కట్టేసి హతమార్చిన వైనం

నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు

**మదనపల్లెక్రైం, జులై 12 ప్రభాతవార్త :** రైతు దారుణ హత్యకుగురైన సంఘటన మదనపల్లెలో మంగళవారం రాత్రి చోటు చేసుకొంది. రైతుకు కాళ్లు, చేతులు కట్టేసి గొంతు నులిమి హత్య చేశారు. వివరాలిలావున్నాయి. మండలంలోని కొండామర్రిపల్లె పంచాయితీ బోడిమల్ దిన్నెకు చెందిన మంచూరి రాజారెడ్డి అలియాస్ రాజశేఖర్‌రెడ్డి(60)రైతు ఇతనికి భార్య జ్యోతి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా మంగళవారం సాయంత్రం పాలు పితికి సమీపంలోని పాల కేంద్రానికి తీసుకెళ్లాడు. ఈ క్రమంలో డిపోలో పాలు పోసిన అనంతరం రాత్రి 8గంటల సమంయలో తిరిగి ఇంటికి బయలుదేరాడు. దారిలో చెరువు మొరవ వద్ద గుర్తు తెలియని వ్యక్తులు కాళ్లు, చేతులు కట్టేసి గొంతుకు టవల్ బిగించి హత్య చేసి ఉండడాన్ని స్థానికులు గుర్తించి బాధిత కుటుంబ సభ్యులకు, తాలూకా పోలీసులకుసమాచారంఅందించారు. సిఐ సత్య నారాయణ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ≫2

# ఆలయ అర్చకులకు ఇక 'నో' రిటైర్మెంట్

కేబినెట్ సమావేశంలో నిర్ణయం



**విజయవాడ,జులై12,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖలో భూముల కుంభకోణంపై మరో మారు విచారణ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకు న్నట్లు ఏపీ సమాచార,పౌర సంబంధాల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ స్పష్టం చేసారు. ఏపీ మంత్రి మండలి సమావేశా లను ఆయన బుధవారం మీడియాకు వివరిస్తూ విశాఖ ల్యాండ్ స్కామ్‌కు సంబంధించి సిట్ ఇచ్చిన నివేది కను మంత్రి మండలి ఆమోదించిందన్నారు, దేవాలయాల్లో అర్చకులకు శాశ్వతంగా పనిచేసే అవకాశం కల్పించామన్నారు.వారికి ఇక ఉద్యోగ విరమణ ఉండదన్నారు.అందుకు అనుగుణంగా చట్టాన్ని సవరించనున్నామన్నారు.దీంతో పాటు కొన్ని ఆలయాల అర్చకులకు వేతనాలు పెంచుతామన్నారు. పోలవరం ప్రాజెక్టు పునరావాసం కోసం ప్రత్యేకంగా ఇంజినీరింగ్ విభాగం ఏర్పాటు చేసామన్నారు. అంతేకాకుండా ఈ విభాగంలో పోస్టుల భర్తీ చేస్తామన్నారు. సిఎం జగన్ ప్రతిపాదించిన తీర్మానాలకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు.రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన జిల్లాల్లో 13 డిప్యూటీ కలెక్టరుల పోస్టులను ఏర్పాటు చేస్తామన్నారు. ఎపి లోని అయిదు కొత్త వైద్య కళాశాలల్లో 706 పోస్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు.బోధన కోసం 480 పోస్టుల భర్తీచేస్తామన్నారు. ఇందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు.సున్నా వడ్డీ కింద రూ.1,350కోట్లు, జగనన్న విదేశీ విద్య తదితర పథకాలకు ఆర్థిక సాయం అందించేందుకు కేబినేట్ ఆమోదం తెలిపిందన్నారు,.20 యేళ్లు హక్కులు లేని అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.22ఏలో ఉన్న ఇనాం భూముల విషయంలో హక్కులు కల్పించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.20 ఏళ్లగా హక్కులు లేని అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తూన్నట్లు తెలిపారు.



భారత్‌లో అమెరికా రాయబారి ఎరిక్ గార్సెటి బుధవారం కేంద్ర మంత్రి జితేంద్రసింగ్‌తో భేటీ దృశ్యం

# సుప్రీంకోర్టు జడ్జిలుగా జస్టిస్ భూయాన్, జస్టిస్ భట్

**న్యూఢిల్లీ, జూలై 12:** తెలుగు రాష్ట్రాలతో సంబంధం ఉన్న ఇద్దరు హైకోర్టు న్యాయమూర్తులు సుప్రీంకోర్టు జడ్జిలుగా నియమితులయ్యారు. ప్రస్తుత తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్న జస్టిస్ ఎస్.వెంకటనారాయణ భట్‌లను సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమిస్తున్నట్లు కేంద్రం వెల్లడించింది. ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం కొలీజియం చేసిన సిఫారసు మేరకు వీరి నియామకాన్ని రాష్ట్రపతి ఖరారు చేశారు. వీరి నియామకానికి సంబంధించి కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ బుధవారం ట్వీట్ చేశారు. తాజా నియామకాలతో సుప్రీంకోర్టుకు మంజూరైన న్యాయమూర్తుల సంఖ్య 34 కాగా, ప్రస్తుతం 30 మంది జడ్జిలు మాత్రమే పనిచేస్తున్నారు. ఇంకా నాలుగుపోస్టులు ఖాళీగా ఉన్నాయి. అయితే వీరిద్దరూ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత సుప్రీంకోర్టులో పనిచేసే న్యాయమూర్తుల సంఖ్య 32కి చేరుకోనుంది. జస్టిస్ ఉజ్జల్ భూయాన్ 2011 అక్టోబర్ 17న గువాహటి హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆ హైకోర్టు నేపథ్యం ఉన్న న్యాయమూర్తుల్లో ఆయన అత్యంత సీనియర్. 2022 జూన్ 28 నుంచి తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందిస్తున్నారు. హైకోర్టు న్యాయమూర్తిగా సుదీర్ఘకాలం సేవలు అందించిన జస్టిస్ భూయాన్ న్యాయరంగానికి సంబంధించిన విభిన్న అంశాలపై విశేష అనుభవం సంపాదించారు. ట్యాక్సేషన్‌లో ప్రత్యేక నైపుణ్యం పొందారు. ఆయన బాంబే హైకోర్టు న్యాయమూర్తిగానూ సేవలందించి ట్యాక్సేషన్‌తో పాటు విభిన్నరంగాలకు సంబంధించిన కేసులను విచారించారు. మంచి గౌరవం, నిబద్ధత, సమగ్రత ఉన్న న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ అని ఇటీవల సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. జస్టిస్ వెంకటనారాయణ భట్ 2013 ఏప్రిల్ 12న ఏపి హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆ హైకోర్టు నేపథ్యం ఉన్నవారిలో ఆయన అత్యంత సీనియర్ న్యాయమూర్తి. 2022 ఆగస్టు నుంచి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు సుప్రీంకోర్టులో ప్రాతినిధ్యం లేదు. 2019లో మార్చిలో జస్టిస్ భట్ కేరళ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2023 జూన్ 1 నుంచి ఆ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందిస్తూ వస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, కేరళ హైకోర్టుల న్యాయమూర్తి, ప్రధాన న్యాయమూర్తిగా ఆయన న్యాయరంగానికి సంబంధించిన వివిధ శాఖల్లో విస్తృత అనుభవంగడించారు. విభిన్న కోణాలను స్పృశిస్తూ రాసినతీర్పులు ఆయన న్యాయ చతురత, సామర్థ్యాన్ని చాటిచెబుతాయి.

# సాగుదారులకే

≫ కల్పిస్తామన్నారు.మో వాటినన్నింటిని అమలు చేస్తామన్నారు. శ్రీకాకుళం జిల్లా భావనపాడు- మూలపేట పోర్టు నిర్మాణం కోసం రూ.3,880 కోట్ల రుణాన్ని పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తీసుకునేందుకు మంత్రివర్గం ఆమోదించింది. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు(ఎస్ఐపీబీ) సమావేశంలో ఆమోదం తెలిపిన ప్రాజెక్టుల ఏర్పాటుకు మంత్రిమండలి అనుమతినిచ్చింది. ఇందులో కడప జిల్లాలో 3314,93 మిలియన్ యూనిట్లు కరెంటు ఉత్పత్తి లక్ష్యంగా జెఎస్‌డబ్ల్యు నియో ఎనర్జీలిమిటెడ్ పరిశ్రమ,కడప జిల్లాలో 3314,93 మిలియన్ యూనిట్లు కరెంటు ఉత్పత్తి లక్ష్యంగా జెఎస్‌డబ్ల్యు నియో ఎనర్జీలిమిటెడ్ పరిశ్రమ,నంద్యాల జిల్లా కోటపాడులో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ 225 మెగా వాట్లసోలార్,150 మెగా వాట్ల విండ్ పవర్ ఉత్పత్తి పరిశ్రమలు , అన్నవరంలో రూ.525కోట్ల పెట్టుబడితో మేఫెయిర్ హోటళ్ళు నిర్మాణం తిరుపతి పేరూరులో రూ.218 కోట్లతో హయత్ ఇంటర్ నేషనల్ హోటళ్ళు,విశాఖ అచ్యుతాపురం సమీపంలో హిందుస్తాన్ కోకోకోలా బెవరేజెస్ ,తిరుపతి వరదాయపాలెం మండలం కువ్వకోలిలో సీసీఎల్ ఫుడ్స్,నెల్లూరు జిల్లా కృష్ణపట్నం సమీపంలో రూ.230కోట్ల ఎడిబుల్ ఆయిల్ ఫ్యాక్టరీ,తిరుపతి జిల్లా శ్రీసిటీలో కోకో బటర్,పౌడర్,మాస్ తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటు మంత్రి మండలి ఆమోదం లభించింది.అన్నమయ్య జిల్లా వేంపల్లి వద్ద జిందాల్ న్యూ ఎనర్జీ పంపెడ్ స్టోరేజీ ఫ్యాక్టరీకి, టిడ్కో కాలనీల్లో 260 ఎకరాలను విక్రయించడంతో పాటు హడ్కో నుంచి రూ.750 కోట్ల రుణాలను తీసుకునే ప్రతిపాదనకు మంత్రి మండలి అనుమతినిచ్చింది.గండికోట రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్వాసితులకు రూ.454 ప్యాకేజీ మంజూరు ఆమోదం తెలిపింది.1966 రెవెన్యూ గ్రామాల్లో ఎస్సీలకు శ్మశాన వాటికల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది.ఈ విషయంలో సీఎం జగన్ మాట్లాడుతూ ఈ విషయంలో మనం ఒక స్పష్టమైన వాగ్దానం చేసామన్నారు.కల్పించగా ఇచ్చిన మాటను నిలుపుకుంటున్నామన్నారు. వివాదస్పదంగాని భూములను రెవెన్యూ అధికారులు పరిశీలించి, ప్రతిపాదన చేసిన తరువాత ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.స్మశాన వాటికలకు సంబంధించి మిగిలిన గ్రామాల్లో భూములు కేటాయించే దిశలో చర్యలు ఉంటాయన్నారు,రాష్ట్ర విభజనకు ముందు ల్యాండ్ పర్చేజ్ స్కీం కింద దళితులకు ఇచ్చిన 16,21 ఎకరాలకు సంబంధించి వారు కట్టాల్సిన రుణాలను మాఫీ చేసింది,వారికి భూములపై పూర్తి హక్కులు కల్పించింది.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చిన 22(ఎ)లో ఉన్న భూములను నిషేధ జాబితా నుంచి తొలగింపుకు ఆమోద ముద్ర తెలిపింది.వైఎస్సార్ సున్నా వడ్డీ ఈ పథకం అమలుకు కేబినేట్ ఆమోదం తెలిపింది. కేంద్రం నుంచి వచ్చిన క్లియరెన్స్‌తో అమరావతి సీఆర్డీఏలో 47వేల ఇళ్లనిర్మాణానికి మంత్రిమండలి సమావేశం ఆమోదం తెలిపింది. విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్ల శాశ్వత అధ్యాపకుల పదవీ విరమణ 65 ఏళ్లకు పెంచేందుకు కేబినేట్ నిర్ణయం తీసుకుంది. జూలైలో చేపట్టబోయే పలు సంక్షేమ పథకాలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.ఈ నెల21వ తేదిన నేతన్న నేస్తం కింద లబ్దిదారులకు నిధుల జమ, ఈ నెల 26వ తేదిన సున్నా వడ్డీ కింద డ్వాక్రా మహిళలకు డబ్బు జమ చేయనున్నారు.జగనన్న సురక్ష అమలుపైనా మంత్రిమండలిలో ప్రస్తావనకు వచ్చినప్పుడు ఈ కార్యక్రమం ద్వారా అద్భుత ఫలితాలు సాధించడం పట్ల సీఎం జగన్ హర్షం వ్యక్తం చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఇప్పటి వరకు 6,424 క్యాంపులు నిర్వహిస్తే 86,16,887 గృహాల సర్వేచేసి ప్రభుత్వం గణనీయమైన ప్రగతిని సాధిస్తోందని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వం గణనీయమైన ప్రగతిని సాధిస్తోందన్నారు. ఫలితంగా 27,87,188మందికి అవసరమైన ధృవీకరణ పత్రాలు అక్కడికక్కడే సచివాలయాల ద్వారా అందిస్తున్నారన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నారు. మనం మంచిచేస్తున్నాం, ప్రజలు మనల్ని వెన్నంటేఉంటారన్నారు. రైతులకు మనం కీలక ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.ప్రతి అంశంలోను మన నిర్ణయాలు ప్రజలకు మంచి చేసేవిగా ఉండాలన్నారు.

# 'చంద్రయాన్'కు కౌంట్‌డౌన్

≫ సంబంధించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

**ఆగస్టు 23న సాఫ్ట్ ల్యాండింగ్**

చంద్రుని దక్షిణ ధ్రువంపై విభిన్న పరిశోధనలు చేసేందుకు ప్రయోగిస్తున్న చంద్రయాన్-3 ఉపగ్రహం ఆగస్టు 23న సాఫ్ట్ ల్యాండింగ్ జరిగే విధంగా శాస్త్రవేత్తలు ప్రణాళిక రూపొందించారు. 39రోజుల ప్రయాణం అనంతరం ఈ చంద్రయాన్-3 చంద్రుని వద్దకు చేరుకుంటుంది. గతంలో సాఫ్ట్ ల్యాండింగ్ జరగకపోవడం వల్లనే చంద్రయాన్-2 ప్రయోగం చివరి క్షణంలో విఫలమైంది. అయితే అప్పట్లో ఆ ఉపగ్రహంతో ప్రయోగించిన ఆర్బిటర్ మాత్రం ఆశించిన స్థాయిలో పనిచేసి చంద్రుని చుట్టూ కొన్ని పరిశోధనలు చేసి శాస్త్రవేత్తలకు అందించింది. అంతకుముందు చంద్రయాన్-1లో ప్రయోగించిన ఆర్బిటర్ మూన్ ఇంపాక్ట్ ప్రోబ్ వల్ల కూడా కొంత పరిశోధన జరిగింది. ఈసారి పరిశోధనలో చంద్రునిపై గతంలో ఏ దేశం కూడా శోధించని రీతిలో విలువైన సమాచారం అందిస్తుందని నమ్ముతు న్నారు. ఇందుకు గాను శుక్రవారం మధ్యాహ్నం జరిగే ప్రయోగం తర్వాత కొన్నిరోజుల పాటు వేచి చూడక తప్పదు. మన శాస్త్రవేత్తలు, ఇతర దేశాల అంతరిక్ష ప్రయోగశాలల నుంచి కూడా ఈ సారి సహకారం సహకారం తీసుకుంటూ ముందుకు పోతున్నారు. గ్రహాలపై పరిశోధనలు కేవలం ఖర్చులతో కూడుకున్నవని కొంతమంది అంటున్నప్పటికీ వాటివల్ల మన పరిజ్ఞానం ఇతర దేశాలకు ఏమాత్రం తీసిపోదని చాటిచెప్పడంకూడా ఒకకారణంగా పలువురు అంటున్నారు. నిజంగానేఅటువంటి పూర్తిస్థాయి పరిశోధన జరిగి మనకీర్తి ప్రపంచ దేశాలకు చాటిచెప్పాలని ప్రజలు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.



బుధవారం మహారాష్ట్ర ఆర్టీసి బస్సు నాసిక్ జిల్లాలో ఒక లోయలోకి పడిపోయిన దృశ్యం

# సిద్ధంకండి: సిఎం

≫ భూములు సాగుదారులకు అందిస్తామన్నారు. పిచ్చిపట్టినట్లు విపక్షాల నాయకులు మాట్లాడుతున్నారు. మనం ఏమీ చేయలేమని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. ఆఖరికి వలంటరీ వ్యవస్థపైన విమర్శలు చేస్తున్నారు.అందుకు తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు.అయినప్పటికి ప్రజలతో ఉంటున్నారంటే, దానికి కారణం చేస్తామన్న పనులు 98శాతం దాకా పూర్తి చేసామన్నారు. చెబితే జగన్ చేస్తాడనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. మనం ఇప్పటికన్నా మంచి ప్రభావితమైన రీతిలో వచ్చే శాసనసభ ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు.చంద్రబాబు ఎత్తులు, జిత్తులు జనం నమ్మరన్నారు.మీరు చేయాల్సిందల్లా మనం చేసిన పనులు ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలతో మనం ఇంట్రాక్ట్ అవుతన్న సందర్భంలో కొంతమంది విపక్షాల అభిమానులు పలు ఎత్తుగడలు వేస్తుంటారన్నారు. వాటిని కుడా సమన్వయంతో తట్టుకోవాలన్నారు. ఎన్నికలకు ఇంకా 9 నెలలు కాలం ఉందనే అలసత్వం లేకుండా ప్రజా సంక్షేమంకోసం కృషి చేయాలన్నారు. వారితో కలిసి పనిచేయాలన్నారు. ప్రజలను మనం ఒన్ చేసుకోవాలి, వాళ్లు మనలను ఒన్ చేసుకోవాలన్నారు. తొమ్మిది నెలలు పాటు కష్టపడండి,మిగిలినదంతా తాను చూసుకుంటానంటూ మంత్రులతో సిఎం జగన్ తెలిపారు.జనంతో కలిసి ఉండటానికి,వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించండి.మనం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా చెప్పగలిగామన్నారు.గడప,గడపకు కార్యక్రమంలో మన ప్రజాప్రతినిధులు,ఇంటింటికి వెళ్లిన సందర్భంలో ప్రజలనుంచి వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి మంచిచొరవ చూపించారన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందన్నారు.ప్రతి పథకాన్ని అవినీతికి తావులేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. ఉద్యోగులు ఏళ్ల తరబడి ఉద్యమిస్తున్న సిపిఎస్ రద్దు కార్యక్రమాన్ని అమలు చేయగలిగామన్నారు.10వేల మంది ఒప్పంద ఉద్యోగులకు క్రమబద్ధీకరించామన్నారు.మనం ఏమీ చేయలేమని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. అయినప్పటికి ప్రజలతో ఉంటున్నారంటే,దానికి కారణం చేస్తామన్న పనులు 98శాతం దాకా పూర్తి చేసామన్నారు. చెబితే జగన్ చేస్తాడనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. మనం ఇప్పటికన్నా మంచి ప్రభావితమైన రీతిలో వచ్చే శాసనసభ ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు.చంద్రబాబు ఎత్తులు,జిత్తులు జనం నమ్మరన్నారు.మీరు చేయాల్సిందల్లా మనం చేసిన,చేసిన పనులు ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలతో మనం ఇంట్రాక్ట్ అవుతన్న సందర్భంలో కొంతమంది విపక్షాల అభిమానులు పలు ఎత్తుగడలు వేస్తుంటారన్నారు.వాటిని కుడా సమన్వయంతో తట్టుకోవాలన్నారు.

# తక్కువ ధరకే టమాటా!

≫ కుంది. ధరల తగ్గింపు చర్యల్లో భాగంగా అధికంగా టమాటాలను పండించిన రాష్ట్రాల నుంచి పంటను సేకరించనున్నారు. దీనికోసం కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ చర్యలు చేపట్టింది. టమాటా పంటను కొనుగోలు చేయాలని నేషనల్ అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ మార్కెట్ ఫెడరేషన్ నాఫెడ్, నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్‌లకు ఆదేశాలు జారీ చేసింది. అయితే దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల్లోని రైతులు టమాటా పంటను పండిస్తారు. మిగతా రాష్ట్రాలతో పోల్చితే మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న అన్నదాతలు ఎక్కువగా టమాటా పంటను వేస్తారు. దేశంలో వినియోగించే టమాటా పంటలో దాదాపు 58 శాతం టమాటాలు ఈ మూడు రాష్ట్రాల నుంచి వస్తాయి. దీంతో మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌ల నుంచి టమాటా పంటను భారీగా సేకరించాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలలో టమాటా ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తర భారతదేశంలోని రాష్ట్రాల్లో టమాటా ధర మరింత ఎక్కువగా ఉంది. ప్రస్తుతం అక్కడ భారీగా వర్షాలు, వరదలు వస్తుండటంతో అక్కడి పరిస్థితులు చాలా దారుణంగా తయారయ్యాయి.

దీంతో దేశ రాజధాని ఢిల్లీ సహా వివిధ రాష్ట్రాల్లో టమాటాలను తక్కువ ధరకు విక్రయించనున్నారు. ముఖ్యంగా ఢిల్లీ ఎన్‌సిఆర్ ప్రాంతంలో భారీగా ధర పలుకుతున్నందున అక్కడి వినియోగదారులకు తక్కువ ధరకు టమాటాను అందించాలని నిర్ణయించారు.

## వారం - వర్జ్యం

**13-7-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తె పునర్వసు

ఏకాదశి రా.07-57; కృత్తిక రా.11-01

వర్జ్యం ఉ. 10-57 ల 12-33

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

# 164 రూపాయలా?

≫ రామ్‌గూడాలోని ఫీల్డ్ ఆపరేషన్ ఏజెన్సీ (ఎఫ్.ఓ.ఎ.) అనే సంస్థ చేతిలో ఎందుకు పెట్టావని పవన్ ప్రశ్నించారు. ఈ ఏజెన్సీపై విచారణ జరపాలని డిమాండ్ చేసారు. జగన్ నా భార్యల గురించి మాట్లాడిన సంస్కారహీనుడు. ఆ కారణంగానే ఏక వచనంతో మాట్లాడుతున్నానన్నారు. రెడ్ క్రాస్ సంస్థకు దేశంలో రాష్ట్రపతి, రాష్ట్రాల్లో గవర్నర్‌లు అధిపతులు, మరి నీ వలంటీర్ వ్యవస్థకు అధిపతి ఎవరు అని సిఎం జగన్‌ను జనసేనాని పవన్ కల్యాణ్ సూటిగా ప్రశ్నించారు. వలంటీర్లు అందరూ చెడ్డవాళ్లని తాను చెప్పడం లేదన్నారు. వలంటీర్ల గురించి నేను విన్నది చెబుతున్నాను, నువ్వు నిర్ధారణ చేసుకో అని సూచించారు. నేరం చేసిన వలంటీర్లకు భయం లేదన్నారు. వలంటీర్లు సేకరించిన డేటా చోరి అయితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.

**మహిళలకు ఇబ్బంది లేని మద్యం పాలసీ :**

జనసేన అధికారంలోకి వస్తే మహిళలకు ఇబ్బంది లేని మద్యం పాలసీ తీసుకువస్తామని ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. మహిళలు వద్దనుకున్న చోట మద్యం ఉండదన్నారు. మగవాళ్లకు కావాలి కాబట్టి స్వచ్ఛమైన మద్యాన్ని పాత ధరలకే ఇస్తానని ప్రకటించారు. దశలవారీ మద్య నిషేధం అని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ మద్యం ద్వారా లక్షా 30 వేల కోట్లు ఆదాయం సంపాదిస్తున్నాడని విమర్శించారు. జగన్ మద్దతుదారులు అయోగ్యుడు..మా వాడు...అని ఒక పుస్తకం రాయాలని, దానికి ముందుమాట తాను రాస్తాను అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి నుంచి ఎస్సీ,ఎస్టీ,బి.సి.,మైనారిటీ సంక్షేమ నిధులన్నీ జగన్ పక్కదారి పట్టించారని ఆరోపించారు.

**నేనెవరితో ఉంటే మీకెందుకు? మంచి చేస్తానో,లేదో ఆలోచించండి :**

నేను బిజెపితో ఉంటానని ముస్లింలు వ్యతిరేకిస్తారు, కాని నేను ఎవరితో ఉంటే మీకెందుకు, మీకు నేను మంచి చేస్తానో, లేదో అని మాత్రమే ఆలోచించండి...అంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ కోరారు. జగన్ మావాడు అని నెత్తిన పెట్టుకున్న దళితులు కూడా ఆలోచించాలన్నారు. తాడేపల్లిగూడెం గురించి ప్రస్తావిస్తూ జువ్వలపాలెం- కుంచనపల్లి బ్రిడ్జి నిర్మించలేకపోయారు, పిచ్చి మొక్కలు మొలుస్తున్న టిడ్కో ఇళ్లను ఇంతవరకు ఇవ్వలేదు..ఇదేం శాడిజం నీకు జగన్ అంటూ విమర్శలు గుప్పించారు. ఎర్రకాల్వ పూడిక తీయలేదు, గండ్లు పూడ్చలేదు, దేశానికి 2700 మంది సైనికులను అందించిన మిలటరీ మాధవరం గ్రామాన్ని అభివృద్ధి చేయలేదు అంటూ విమర్శించారు.

**ముష్కరులతో పెట్టుకుంటున్నా :**

ముష్కరులతో పెట్టుకుంటున్నాను, నన్ను చంపుతానని బెదిరిస్తున్నారు, మీ కోసం అన్ని భరిస్తున్నాను అంటూ పవన్ అన్నారు. జగన్ నువ్వు ఇంతవరకు రాజకీయ నాయకులతో పెట్టుకున్నావు, కాని విప్లవకారుడైన రాజకీయ నాయకుడుతో పెట్టుకుంటున్నావు, విప్లవకారుడు రాజకీయ నాయకుడు అయితే ఎలా ఉంటుందో చూపిస్తాను అని హెచ్చరించారు. జనం బాగుండాలంటే జగన్ పోవాలని నినదించారు. హోలో ఎపి..బైబై వైఎస్సార్సీ...వెల్‌కమ్ జెఎస్‌పి...అంటూ పవన్ కల్యాణ్ తన ప్రసంగాన్ని ముగించారు.

# మదనపల్లెలో రైతు దారుణ హత్య

≫ పరిశీలించి ఘటనపై ఆరా తీశారు. అయితే మృతదేహం పడి ఉన్న తీరును బట్టి చూస్తే పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆస్థి వివాద గొడవలా, లేక వేరే ఇతర కక్షలా అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. కానీ కుటుంబసభ్యులు మాత్రం ఎలాంటి కక్షలు, గొడవలు లేవని చెబుతున్నారు. అనంతరం మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ పేర్కొన్నారు.

**డాగ్‌స్కాడ్‌తో తనిఖీలు :**

రైతు దారుణత్యకు గురికావడంతో నింధితుల గాలింపుకోసం డాగ్‌స్కాడ్‌లు తనిఖీ చేసినట్లు డిఎస్‌పి కేశప్ప తెలిపారు. హతుని భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. నిందితుల ఆచూకి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టామని డిఎస్‌పి తెలిపారు. మృతదేహానికి శవపంచనామ పూర్తి చేసి కుటుంబసభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

**సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్‌పి**

రైతు హత్యగావించబడిన సంఘటనా స్థలాన్ని ఎస్‌పి గంగాధర్‌రావు బుధవారం పరిశీలించారు. హత్యకు ముందు కుటుంబంలో జరిగిన విషయాలపై కుటుంబసభ్యులతో చర్చించారు. కేసు దర్యాప్తు వేగవంతం చేయాలని డిఎస్‌పి, తాలూకా సిఐ సత్యనారాయణలకు ఆదేశించారు.

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాలకు అధిక ధనం ఖర్చు చేస్తారు. ఆరోగ్య సలహాలు పాటించండి.

**వృషభం:** రుణాలు చేస్తారు. ఎదురు చూస్తున్న సమాచారం తెలుస్తుంది.

**మిథునం:** వ్యాపారులకు లాభాలు. విద్యార్థులకు పరీక్షల్లో విజయం.

**కర్కాటకం:** ప్రశాంతత కరువవుతుంది. గొప్పవారిని దర్శించుకుంటారు.

**సింహం:** పనులు పూర్తి చేస్తారు. సామాన్య ధన లాభం.

**కన్య:** వ్యాపారులకు సమస్యలు. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**తుల:** ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది. సంయమనం పాటించండి.

**వృశ్చికం:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. మిత్రుల మధ్య మనస్పర్థలు.

**ధనుస్సు:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. విద్యార్థులకు బాగుంటుంది.

**మకరం:** స్వల్ప ధన లాభం. శుభ వార్తలు వింటారు. కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి.

**కుంభం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. ఉత్సాహంగా గడుస్తుంది.

**మీనం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:12/07/23

DAY - SINGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 782562
2nd Prize Rs.7000/- 70922
3rd Prize Rs.3500/-
03645 08835 11200 23299 25686
45536 68294 72117 93993 99721
4th Prize Rs.200/-
0817 1030 1495 1721 2808 3311 3590
3926 7297 8018
5th Prize Rs.100/-
0109 0825 1470 2092 4332 4899 5691
8054 9314 9776
6th Prize Rs.50/-
0301 1598 3278 4777 5904 7563 9200
0312 1616 3296 4813 5991 7643 9212
0345 1641 3571 4830 6055 7798 9358
0497 1742 3605 4944 6066 7888 9388
0589 1782 3676 4983 6118 7899 9437
0637 1838 3807 5027 6199 7948 9455
0676 1975 3814 5141 6295 8027 9464
0679 2120 3908 5198 6430 8188 9687
0820 2150 3918 5282 6499 8489 9845
0839 2321 4189 5325 6618 8668 9884
0970 2503 4285 5367 7108 8776
1018 2525 4355 5399 7133 8844
1164 2572 4450 5538 7223 8868
1463 3124 4481 5718 7437 8938
1540 3185 4681 5766 7553 8969

DAY - KUIL SERIES Dr No:195
1st Prize Rs.100000/- 236799
2nd Prize Rs.7000/- 43174
3rd Prize Rs.3500/-
11993 20532 33516 42804 44326
59805 67103 68246 74503 84194
4th Prize Rs.200/-
2139 2878 3763 4027 5899 6470 6822
7918 9795 9935
5th Prize Rs.100/-
0375 0979 1099 3810 3991 4340 6646
7037 9026 9076
6th Prize Rs.50/-
0009 1332 2614 4479 6126 7619 8934
0094 1350 2657 4557 6136 7631 8936
0153 1417 2880 4566 6300 7689 8990
0217 1767 3046 4568 6501 7797 9087
0259 1773 3059 4741 6632 7802 9484
0307 1846 3135 4904 6654 7826 9672
0341 1855 3172 5080 6795 7895 9701
0352 1902 3437 5214 6805 8026 9711
0506 1924 3523 5247 6838 8300 9866
0538 2106 3550 5299 6922 8431 9910
0545 2148 3752 5337 6929 8633
0559 2303 4018 5351 7171 8764
0880 2389 4103 5940 7309 8797
1025 2416 4181 6110 7376 8800
1178 2581 4363 6115 7595 8900

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:12/07/23

DAY - ROSA SERIES Dr No:195
1st Prize Rs.100000/- 769435
2nd Prize Rs.7000/- 60016
3rd Prize Rs.3500/-
12059 13658 14887 19254 45721
53499 57870 74316 84934 97369
4th Prize Rs.200/-
0083 0567 2625 4646 5025 5130 5188
6462 6562 7605
5th Prize Rs.100/-
0181 0279 2866 4843 5238 7083 8005
8539 9079 9686
6th Prize Rs.50/-
0038 1092 2342 3678 5029 6600 8714
0110 1126 2550 3699 5109 6660 8798
0147 1252 2600 3727 5114 6782 8895
0550 1347 2732 3844 5441 6799 9041
0594 1364 2782 3892 5532 6929 9138
0613 1529 2788 4257 5726 7099 9193
0675 1546 2791 4265 5728 7377 9380
0726 1650 2883 4377 6287 7510 9776
0748 1707 2940 4427 6307 7511 9843
0823 1709 2948 4709 6343 7570 9979
0840 1719 3045 4715 6370 7904
0855 1838 3143 4845 6447 7932
0901 2033 3173 4891 6486 8097
0951 2108 3446 4945 6503 8593
1085 2287 3669 5000 6536 8597

DAY - DEAR SERIES Dr No:195
1st Prize Rs.100000/- 673337
2nd Prize Rs.7000/- 99526
3rd Prize Rs.3500/-
00834 05685 16920 23992 30435
44150 70790 77225 94019 99216
4th Prize Rs.200/-
0557 1103 2276 2520 4865 5379 5650
6121 7151 7409
5th Prize Rs.100/-
0953 2543 4000 4193 4955 5399 6786
6890 7251 7983
6th Prize Rs.50/-
0098 1380 2397 3943 5171 6532 8432
0110 1471 2434 3960 5212 6664 8938
0165 1488 2447 4017 5291 6901 9097
0221 1518 2642 4048 5332 6919 9141
0363 1521 2706 4117 5518 7028 9192
0409 1609 2792 4158 5641 7208 9209
0663 1696 2862 4276 5979 7476 9445
0714 2049 3014 4303 6086 7588 9467
0847 2072 3067 4357 6130 7700 9542
0997 2113 3096 4440 6187 7729 9651
1098 2197 3138 4574 6241 7730
1126 2255 3159 4585 6243 7881
1132 2269 3485 4773 6271 8060
1265 2274 3809 4814 6474 8208
1287 2345 3887 4939 6511 8420

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:12/07/23

DAY - THANGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 352186
2nd Prize Rs.7000/- 34463
3rd Prize Rs.3500/-
01601 10742 16826 17158 18952
49419 59889 74130 75812 76048
4th Prize Rs.200/-
0146 0202 2700 4086 5166 5721 6737
7457 7959 9830
5th Prize Rs.100/-
0465 1638 3337 4399 5653 6271 7606
7793 8283 9336
6th Prize Rs.50/-
0002 1163 2573 4741 6216 7815 9306
0045 1289 3006 4812 6560 7882 9311
0122 1323 3131 4819 6766 7962 9323
0211 1353 3487 5064 6816 7985 9372
0281 1427 3562 5171 6897 8008 9457
0414 1430 3588 5215 6903 8133 9605
0473 1492 3646 5275 6959 8340 9696
0677 1561 3755 5305 7009 8404 9744
0720 1634 3998 5477 7041 8412 9806
0727 1699 4048 5483 7098 8570 9967
0890 1840 4074 5870 7317 8577
0950 2078 4160 5929 7465 8853
0994 2148 4396 5978 7569 8904
0999 2200 4406 6117 7667 9171
1013 2334 4515 6161 7759 9297

DAY - VAIRAM SERIES Dr No:54
1st Prize Rs.50000/- 829571
2nd Prize Rs.7000/- 38690
3rd Prize Rs.3500/-
14689 22591 27927 41044 46274
51407 66388 68692 72632 94716
4th Prize Rs.200/-
0081 1574 4019 5340 5748 6480 7277
7568 8675 9900
5th Prize Rs.100/-
3226 3247 3944 4235 6804 7716 7759
8292 8898 9849
6th Prize Rs.50/-
0124 2104 2871 4455 5864 7782 8974
0485 2160 2939 4503 6206 7805 9028
0624 2161 3123 4653 6279 7850 9123
0836 2188 3337 4859 6527 8020 9192
0927 2189 3409 4987 6718 8132 9320
0955 2241 3419 5022 6788 8159 9335
1254 2242 3424 5067 6844 8213 9533
1364 2331 3448 5073 6903 8224 9628
1448 2341 3634 5168 6910 8308 9708
1456 2368 3662 5171 6989 8332 9769
1690 2475 3712 5330 7045 8458
1918 2605 3943 5703 7054 8659
1958 2649 4010 5705 7109 8817
2048 2844 4162 5764 7175 8895
2077 2870 4249 5799 7585 8920

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:12/07/23

DAY - NALLANERAM SERIES Dr No:195
1st Prize Rs.50000/- 814275
2nd Prize Rs.7000/- 25989
3rd Prize Rs.3500/-
07214 08928 17699 37038 61244
62594 82280 87289 89473 91571
4th Prize Rs.200/-
0509 0975 2423 3155 3367 6368 7460
8106 8398 8413
5th Prize Rs.100/-
1090 1295 1334 2079 2550 2752 3737
4425 5252 7695
6th Prize Rs.50/-
0057 1414 2711 3894 5381 7183 8746
0097 1480 2713 3937 5389 7256 8766
0144 1576 2849 4083 5393 7298 9090
0145 1582 2850 4212 5412 7477 9262
0179 1588 2880 4231 5494 7489 9316
0182 1609 3045 4242 5608 7495 9549
0286 1617 3201 4245 5623 7614 9624
0625 1728 3301 4256 5669 7620 9665
0696 2015 3332 4328 5690 7642 9859
0770 2146 3333 4546 5918 7772 9939
0837 2312 3518 5069 5921 8282
1068 2448 3593 5102 6218 8348
1162 2471 3802 5140 6730 8524
1346 2540 3818 5146 6887 8573
1387 2664 3836 5159 7052 8600

DAY - MANI SERIES Dr No:54
1st Prize Rs.50000/- 138497
2nd Prize Rs.7000/- 63109
3rd Prize Rs.3500/-
05264 31402 36209 54620 64494
75934 77012 89451 94226 98602
4th Prize Rs.200/-
0438 0458 1689 2087 5382 6957 7759
7831 9729 9807
5th Prize Rs.100/-
0021 1358 3294 3391 3519 6443 6600
7812 8057 9034
6th Prize Rs.50/-
0007 1197 2356 3888 5731 7316 8951
0028 1336 2415 4213 5898 7343 8993
0087 1409 2443 4322 5962 7348 9121
0224 1593 2445 4572 6208 7397 9423
0269 1620 2466 4611 6246 7478 9544
0273 1629 2612 4815 6345 7560 9640
0304 1642 3009 4877 6557 7794 9669
0571 1678 3023 5112 6613 7834 9815
0609 1759 3094 5132 6706 7911 9963
0667 1778 3138 5175 6966 8022 9995
0786 1835 3187 5179 6975 8328
0859 2007 3603 5180 7099 8457
0923 2274 3682 5220 7125 8553
0968 2324 3771 5280 7256 8657
1010 2334 3863 5650 7289 8728

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:12/07/23

DAY - KUMARAN SERIES Dr No:195
1st Prize Rs.50000/- 839914
2nd Prize Rs.7000/- 62231
3rd Prize Rs.3500/-
01319 07420 12925 13459 24026
26465 33072 69680 73682 82236
4th Prize Rs.200/-
0067 2081 2973 3691 5723 6312 6672
6965 8664 9005
5th Prize Rs.100/-
0156 2357 2592 5426 5998 6420 8449
8755 9021 9660
6th Prize Rs.50/-
0088 0940 2584 4202 6125 7921 9309
0148 1019 2935 4259 6286 8006 9354
0184 1152 3007 4595 6306 8197 9404
0229 1237 3130 4607 6410 8248 9409
0232 1498 3332 4629 6506 8274 9562
0233 1602 3383 5002 6687 8312 9715
0389 1692 3533 5346 6787 8477 9720
0429 1711 3743 5359 7020 8684 9796
0434 1804 3757 5668 7183 8858 9872
0435 1860 3768 5727 7334 8882 9988
0439 2141 3771 5829 7376 8999
0534 2228 3816 5957 7526 9034
0566 2458 3871 5985 7582 9222
0678 2469 3930 6008 7774 9277
0879 2568 3997 6079 7902 9290

DAY - VISHNU SERIES Dr No:195
1st Prize Rs.50000/- 435170
2nd Prize Rs.7000/- 52734
3rd Prize Rs.3500/-
03229 20806 26215 45526 52891
55127 62494 91538 92534 93772
4th Prize Rs.200/-
0612 0733 1483 2545 2896 3724 5656
7378 9821 9942
5th Prize Rs.100/-
1591 2967 3311 4481 5697 5736 5893
6481 7428 8071
6th Prize Rs.50/-
0140 1850 3053 4173 5738 7068 9226
0223 1875 3076 4380 6043 7194 9304
0307 1993 3086 4397 6090 7368 9353
0325 2075 3212 4491 6121 7454 9425
0359 2120 3441 4611 6353 7473 9470
0542 2244 3448 4641 6394 7648 9640
0859 2264 3523 4902 6460 7661 9696
0942 2394 3557 5182 6501 7783 9723
1211 2398 3689 5212 6614 8269 9843
1335 2411 3750 5260 6641 8341 9926
1365 2465 3931 5537 6717 8492
1399 2701 3943 5542 6766 8595
1487 2801 3976 5633 6768 8734
1490 2829 4014 5668 6805 8746
1808 3003 4015 5726 6853 9088

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:12/07/23

SWARNALAXMI SERIES Dr No:195
1st Prize Rs.50000/- 929788
2nd Prize Rs.7000/- 42603
3rd Prize Rs.3500/-
18418 29343 31105 42295 53519
64721 75301 75832 86632 97906
4th Prize Rs.200/-
1403 1943 5099 5591 5915 6118 6304
8433 8746 9696
5th Prize Rs.100/-
0386 4885 5380 5430 5547 6309 8422
8697 8779 9862
6th Prize Rs.50/-
0066 1616 2827 4382 5724 6975 8492
0160 1639 2943 4396 5770 7075 8547
0252 1711 3068 4465 6057 7096 8628
0474 1811 3070 4563 6172 7190 8701
0540 1881 3111 4624 6181 7205 8762
0656 2110 3176 4781 6227 7340 9290
0661 2112 3470 4823 6335 7373 9481
0961 2175 3499 4949 6422 7387 9630
1031 2222 3509 4968 6469 7410 9909
1037 2471 3529 5061 6481 7412 9916
1137 2487 3806 5089 6559 7493
1287 2516 3848 5254 6583 7702
1361 2673 4152 5402 6586 8041
1401 2789 4365 5439 6701 8104
1610 2821 4378 5677 6842 8305

DAY - LION SERIES Dr No:54
1st Prize Rs.50000/- 574427
2nd Prize Rs.7000/- 63989
3rd Prize Rs.3500/-
17846 28548 39339 39904 41405
52492 63263 74605 85722 96844
4th Prize Rs.200/-
2151 3524 4341 6439 6714 6841 7875
8327 8338 8783
5th Prize Rs.100/-
0336 0369 2676 2907 3998 5001 5510
7124 7595 7689
6th Prize Rs.50/-
0140 1741 2892 4131 5797 7156 9310
0363 1774 2899 4301 5935 7352 9416
0429 2007 2946 4394 6029 7487 9448
0433 2220 2979 4492 6287 7810 9488
0575 2224 3057 4532 6322 8024 9535
0584 2251 3147 4983 6383 8036 9635
0605 2365 3205 5180 6422 8118 9686
0672 2369 3268 5347 6564 8179 9790
0708 2439 3277 5468 6603 8195 9900
0716 2481 3297 5493 6713 8332 9969
0919 2500 3494 5653 6789 8396
0920 2511 3893 5673 6801 8422
1036 2558 4079 5710 7074 8705
1133 2578 4113 5776 7139 8853
1134 2798 4125 5777 7153 9100

# పార్టీని విజయపథంలో నడపాలి: లోకేష్

**శ్రీకాళహస్తి,జూలై 12 ప్రభాతవార్త:** నెల్లూరుజిల్లాలో విజయపథంలో నడుస్తున్న నారాలోకేష్ పాదయాత్రలో బుధవారం శ్రీకాళహస్తికి చెందిన మాజీ శాసనసభ్యులు ఎస్‌సివి నాయుడు, సత్రవాడ మునిరామయ్య మరి కొందరు యువకులు ఉదయగిరిలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో కలిసారు. ఆయన యాత్రకు సంఘీభావంగా ఎర్రాబాలెం క్రాస్ విడిది వద్ద పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాలోకేష్ వారిని ఆప్యాయంగా పలకరించారు. పార్టీలో భారీ సంఖ్యలో చేరటంపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా నారాలోకేష్ ఉమ్మడి చిత్తూరుజిల్లాలో పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇక్కడ పార్టీ పరిస్థితి ఆశాజనకంగా లేదన్నారు. అందరిని ఒకే తాటిపై తీసుకురావాల్సిన బాధ్యత ఉందన్నారు. కాగా శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లో పార్టీ జెండా ఎగురవేయాలన్నారు. నేడు రాష్ట్రంలో కొనసాగుతున్న సైకో పాలనను అంతమొందించాలంటే మనం పార్టీ విజయమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎంతో కీలకమైందన్నారు. పుణ్యక్షేత్రంలో నేడు అరాచక పాలన సాగుతుందని తన దృష్టికి వచ్చిందన్నారు. ప్రశాంత నియోజకవర్గంలో శాంతి భద్రతలు సన్నగిల్లాయని పోలీసులు అధికార పార్టీ నాయకునికి తొత్తులుగా మారి ప్రతిపక్షాలను వేధిస్తున్నట్లు తనకు సమాచారం ఉందన్నారు. బుధవారం కూడా ఓ పార్టీకి



నారాలోకేష్‌ను కలసిన ఎస్‌సివి నాయుడు, సత్రవాడ మునిరామయ్య

చెందిన కార్యకర్తను ఓ సిఐ పరిత్యాగించి చెంప ఛేళ్లుమనిపించినట్లు తనకు సమాచారం అందిందన్నారు. అలాంటి సంఘటనలపై ప్రజలకు చైతన్య పరచాలని నారాలోకేష్ ఇద్దరు శాసనసభ్యులకు సూచించినట్లు సమాచారం.

నేడు రాష్ట్రం అధ్వాన్నంగా మారటమే కాకుండా అప్పుల పాలైందన్నారు. అప్పులు చేసి తమ జేబులు, బొజ్జలు నింపుకుంటున్న అధికార పార్టీకి బుద్ధిచెప్పాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

**ఆలయంలో అవినీతిపై దృష్టిసారించండి:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం. శ్రీకాళహస్తి అంటేనే శ్రీకాళహస్తీశ్వరాలయం గుర్తుకు వస్తుందని అక్కడ జరిపే రాహుకేతుదోష నివారణ పూజలు గుర్తుకు వస్తాయని అలాంటి ఆలయాన్ని అధికార పార్టీ నాయకులు ఉపాధి కేంద్రంగా, ఆదాయ వనరుగా మార్చుకున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ అంశంపై సమగ్రంగా అధ్యయనం చేయాలని ఏం జరుగుతుందో ప్రజలకు చెప్పాలని నారాలోకేష్ ఎస్‌సివి నాయుడు, సత్రవాడ మునిరామయ్యలకు సూచించినట్లు సమాచారం.

**త్వరలో నియోజకవర్గ సమీక్ష:**

తాను పాదయాత్రలో ఉన్నానని త్వరలోనే శ్రీకాళహస్తి నియోజకవర్గ సమీక్షను జరుపుతామని నారాలోకేష్ వివరించినట్లు సమాచారం. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో శ్రీకాళహస్తి నియోజకవర్గం కీలకమైందని ఇక్కడ నుంచి మన విజయం ప్రారంభం కావాలని బాధ్యతాయుతంగా ఎవరి పరిధిలో వారు పార్టీ గెలుపుకు కంకణ బద్దులుగా పని చేయాలని సూచించినట్లు తెలిసింది. మాజీ శాసనసభ్యులు ఎస్‌సివినాయుడు, సత్రవాడ మునిరామయ్య, మల్లికార్జున్ నాయుడు, నాగభూషణం యాదవ్, సత్రవాడ ప్రవీణ్, ఎస్‌సివి దిలీప్‌లు నారా లోకేష్‌ను కలసిన వారిలో ఉన్నారు.



# మెట్లోత్సవంలో పాల్గొనడం పుణ్యఫలం

## భజనమండళ్ల గోవిందనామస్మరణలతో మార్మోగిన మెట్లమార్గం

**తిరుమల, జులై 12ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకు నడచివచ్చి శ్రీవేంకటేశ్వరస్వామిని వేకువజామున దర్శించుకుంటే ఎంతో పుణ్యఫలం లభిస్తుందని దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు, శ్రీనివాసులు ఉద్ఘాటించారు. పూర్వం పురందరదాసులు, వ్యాసరాజయతీశ్వరులు, అన్నమాచార్యులు, శ్రీకృష్ణదేవరాయలు వంటి ఎందరో మహానుభావులు తిరుమలకొండలను కాలినడకన అధిరోహించి స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాప్తిచేశారని తెలిపారు. త్రైమాసిక మెట్లోత్సవంలో భాగంగా బుధవారం వేకువజామున హిందూ ధర్మప్రచారపరిషత్ కార్యదర్శి శ్రీనివాసులు, దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్ణాటకనుంచి తరలి వచ్చిన వేలాదిమంది భజనకళాకారులు, భజన మండళ్లతో కలసి తిరుపతి అలిపిరి పాదాల మండపం వద్దనుంచి మెట్లపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్కడ భజనకళాకారులనుద్దేశించి వక్తలు మాట్లాడుతూ వేకువజామున మెట్లోత్సవంలో పాల్గొనడం ఎంతో పుణ్యఫలమన్నారు. వివిధ ప్రాంతాలనుండి పెద్దసంఖ్యలో విచ్చేసిన భజనమండళ్ల సభ్యులు సాంప్రదాయ భజనలు చేసుకుంటూ సప్తగిరులను అధిరోహిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ శిక్షణ పొందిన సభ్యులు తమతమ ప్రాంతాలకెళ్లి భక్తజనావళికి సనాతన ధార్మిక అంశాలపై శిక్షణనిస్తారని తెలిపారు. అంతకు ముందు వేకువజామున 3గంటలకు తిరుపతి నగరంలోని టిటిడి మూడోసంత్రం వద్ద నుండి అలిపిరి శ్రీవారి పాదాల మండపం వద్దకు భజన మండళ్ల సభ్యులు చేరుకున్నారు. పాదాలమండపం వద్ద సాంప్రదామంగా మెట్లపూజ నిర్వహించారు.



# అధికారంలోకి రాగానే రైతులకు ఉచిత విద్యుత్

## తెలంగాణ ఆశయాలు సాధించుకునే దిశగా అడుగులు : కాంగ్రెస్‌నేత భట్టి

**తిరుమల,జులై 12ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణా ఆశయసాధనలో కాంగ్రెస్ ప్రభుత్వం తన లక్ష్యాన్ని నెరవేర్చుకుందని, తెలంగాణా ప్రజల ఆశయాలు నెరవేరేలా శ్రీవేంకటేశ్వరస్వామి, తెలంగాణ ప్రజల ఆశీస్సులు కావాలని కోరుతున్నట్లు చెప్పారు. తెలంగాణాలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తామని, ఇదే తమపార్టీపేటెంట్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. తెలంగాణాలో చేపట్టిన పాదయాత్ర వేంకటేశ్వరస్వామి దయతో ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా పూర్తిచేశానని, అందుకే స్వామివారిని దర్శించుకున్నానన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు బలోపేతమై విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణాలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు అన్ని విధాలా బాగుండాలని, ప్రజలకు మంచి జరగాలని తిరుమల వేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. బుధవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చిన తెలంగాణా కాంగ్రెస్ పార్టీ నేత భట్టివిక్రమార్క ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని దేవదేవుని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పవన్ కల్యాణ్ చాలా అసహ్యంగా మాట్లాడుతున్నారు



## పోసాని కృష్ణ మురళి

**విజయవాడ,జులై12,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలోని వలంటీర్లును పవన్ కల్యాణ్ చాలా అసహ్యంగా మాట్లాడారని ఎపి చలనచిత్ర, నాటక, టీవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణమురళీ వ్యాఖ్యానించారు.

ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ఏదీచెబితే పవన్ అది మాట్లాడుతున్నారన్నారు. సిఎం జగన్‌ను విమర్శించమే పని పెట్టుకున్నారన్నారు. ప్రజలు గుండెల్లో సిఎం జగన్ ఉన్నంత కాలం పవన్ కల్యాణ్‌గాని, చంద్రబాబుగాని ఏమీ చేయలేరన్నారు. పవన్‌కు ఎథిక్స్ ఉంటే వలంటీర్లకు క్షమాపణలు చెప్పాలన్నారు. డేటా చౌర్యం చేసింది చంద్రబాబు, లోకేష్‌లే అన్నారు. వలంటీర్లను తిడితే వారి కుటుంబ సభ్యులు బాధపడరా? చంద్రబాబు ఏంచెబితే దానిపై పవన్ స్పందిస్తాడన్నారు. చలనచిత్ర పరిశ్రమలోని ఆడవాళ్లను తిట్టిన వాళ్లపై పవన్ ఎందుకు స్పందించడు, భీమవరంలో టిడిపివల్లే పవన్ కల్యాణ్ ఓడిపోయాడన్నారు. ప్రజలు ఆశ్శీస్సులున్నంత కాలం సిఎంగా జగన్ ఉంటారన్నారు, పవన్ తన ప్రవర్తనతో ఆయన అన్న చిరంజీవి మానసిక క్షోభకు గురవుతున్నారన్నారు.

ఆయన మాటలకు రాష్ట్ర మంతటా ప్రజా వ్యతిరేకత వ్యక్తమవుతున్నా, ఇంకా, ఇంకా అదే రీతిలో పవన్ మాట్లాడుతున్నా రంటే ఆయనను జనం క్షమించరన్నారు. పవన్ కల్యాణ్‌ను అతి దారుణంగా అవమానించిన వ్యక్తు లకు, ఆయన తల్లిపట్ల అనుచిత వ్యాఖ్యానాలు చేసిన వారికి ఆయన ఊడిగం చేస్తున్నారన్నారు. పవన్ ప్రజల్లో కల్లోలం సృష్టించాలని ప్రయత్నించి భంగపడుతున్నారన్నారు. ఆయన ఏమీ చేస్తున్నాడో ఆలోచించుకోవాలన్నారు. పోసాని కృష్ణ మురళి పవన్ కల్యాణ్ తీవ్ర విమర్శలనే చేసారు. ఆయన ప్రవర్తనా వళి తదితరంశాలపై మండిపడ్డారు.

# మంగళగిరి కోర్టులో వాంగ్మూలం ఇవ్వనున్న లోకేష్

## నేడు, రేపు యువగళం పాదయాత్రకు బ్రేక్

**అమరావతి, జులై 12, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం మంగళగిరిలోని మెజిస్ట్రేట్ కోర్టు ముందు వాంగ్మూలం ఇవ్వనున్నారు. దీనితో నెల్లూరు జిల్లాలో జరుగుతున్న యువగళం పాదయాత్రకు గురు, శుక్రవారాల్లో బ్రేక్ పడనుంది. ఆ తరువాత పాదయాత్ర యథాతథంగా కొనసాగుతుంది. తనపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారని గుర్రంపాటి దేవేందర్‌రెడ్డి, పోతుల సునీతలపై క్రిమినల్ కేసులు దాఖలు చేశారు. వైఎస్సార్సీ సోషల్ మీడియా కోఆర్డినేటర్, ఏపీ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుర్రంపాటి దేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోతుల సునీతలు కొన్ని ఆరోపణలు చేస్తూ లోకేష్‌కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు చేశారు. లోకేష్ పిన్ని కంఠమనేని ఉమామహేశ్వరి అనారోగ్య సమస్యలతో ఆత్మహత్య చేసుకున్నారు. అయితే ఆమె మృతికి లోకేష్ కారణమని సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు చేశారు. జూబ్లీహిల్స్‌లోని సుమారు ఆరు ఎకరాల భూమి వివాదమే దానికి కారణమని పేర్కొన్నారు. ఆ తరువాత హెరిటేజ్ కంపెనీలో 5 వందల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టిన ఉమామహేశ్వరిని మోసం చేయడంతో ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు మరో పోస్టింగ్ చేశారు. ఈ మెస్సేజ్ వైరల్ అయ్యాయి. దీనితో లాయర్ ద్వారా నోటీసులు పంపించారు. దీనికి స్పంధించకపోవడంతో కోర్టును ఆశ్రయించారు. మంగళగిరికోర్టులో ఈకేసు విచారణ జరుగుతోంది. ఇందులో భాగంగా లోకేష్ వాంగ్మూలం ఇవ్వడానికి కోర్టు ముందు హాజరు అవుతున్నారు.

# ఎస్‌ఎస్‌ఎల్‌వి రాకెట్ ఇక ప్రైవేటుపరం



## మన చోటా భాయ్‌కి వేలంపాట తప్పదా?

**శ్రీహరికోట (తడ), జూలై 12 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛోటా భాయ్‌గా పేరుపొందిన చిన్న రాకెట్ సాంకేతికతను వేలం ద్వారా ప్రైవేట్‌కు బదిలీచేస్తుందా? ఇటీవల కొందరు ఇస్రో సీనియర్ అధికారులు దీన్ని ధ్రువీకరిస్తున్నారు. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్‌వి)ని ప్రైవేటు పరిశ్రమకు బదిలీ చేసేందుకు నిర్ణయించినట్లు ఇస్రోకు చెందిన ఒక అధికారి ఇటీవల చెప్పడం విశేషం. 500 కిలోల బరువు ఉన్న ఉపగ్రహాలను భూసమీప కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు వాణిజ్యపరంగా కూడా ఈ తరహా చిన్న రాకెట్లు ఉపయోగపడుతున్నాయి. ఇందుకోసమే ఇటువంటి రాకెట్లను ఇస్రో అభివృద్ధి చేసింది. ఇప్పటికి రెండుసార్లు శ్రీహరికోట నుంచి ఎస్ఎస్ఎల్‌వి రాకెట్లు ప్రయోగించింది. ఇందులో తొలి ప్రయోగం విఫలమైంది. 2022ఆగస్టులోజరిగిన ఆ ప్రయోగం రాకెట్‌లోని రెండవ దశ విడిపోయే సమయంలో ఎక్విప్‌మెంట్‌బే డెక్‌పై కొద్దిసేపు ఏర్పడిన కంపనం కారణంగా విఫలమైంది. ఆ లోపం తర్వాత లోతైన విశ్లేషణ చేసి ఇస్రో దిద్దుబాటు చర్యలు చేపట్టింది. దీని ఫలితంగా ఈ సంవత్సరం ఫిబ్రవరిలో జరిగిన ఎస్ఎస్ఎల్‌వి రెండవ ప్రయోగం విజయవంతమైంది. ఈ ప్రయోగంలో ఇఒఎస్07 ఉపగ్రహంతో పాటు అమెరికా సంస్థ అంటారిస్ యొక్క జానస్1 ఉపగ్రహాన్ని, చెన్నైకి చెందిన స్పేస్ స్టార్టప్ స్పేస్ కిడ్స్ యొక్క ఆజాది శాట్2 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోని 450 కిలోమీటర్ల వృత్తాకార భూసమీప కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఎస్ఎస్ఎల్‌వి 10 కిలోల నుంచి 100కిలోల బరువున్న అతి సూక్ష్మ మరియు సూక్ష్మ ఉపగ్రహాలను భూసమీప కక్ష్యలోకి ప్రవేశపెట్టే లక్ష్యంగా అభివృద్ధి చేయబడింది. చిన్న చిన్న ఉపగ్రహాలను అభివృద్ధిపరిచి కక్ష్యలోకిపంపే వ్యాపార సంస్థలు రాకెట్ల కోసం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా ఆన్ డిమాండ్ ప్రాతిపదికన ఎస్ఎస్ఎల్‌వి ప్రయోగ సేవలు అందుబాటులోకి వచ్చాయి. అయితే ఈ ఉపగ్రహ ప్రయోగ వాహనం యొక్క సాంకేతికతను బిడ్డింగ్ ద్వారా ప్రైవేటు రంగానికి బదిలీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

మేము పూర్తిగా ఎస్ఎస్ఎల్ విని ప్రైవేటు రంగానికి బదిలీ చేస్తాం, కేవలం తయారీ మాత్రమే కాదు, పూర్తి సాంకేతికతను బదిలీ చేస్తామని ఒక ఇస్రో అధికారి పేర్కొన్నారు. విజయవంతమైన ప్రయోగాలతో నమ్మదగిన రాకెట్‌గాపేరుపొందిన పిఎస్ఎల్‌వి (పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్) లను నిర్మించడానికి హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ మరియు లార్సెన్ అండ్ టూబ్రోల కన్సార్టియంకు ఇస్రో గత సంవత్సరం కాంట్రాక్టు ఇచ్చి ఉంది. వాణిజ్య ఉపగ్రహ ప్రయోగ సేవల వలన మన దేశీయ అంతరిక్ష పరిశ్రమ 2025నాటికి ఇంకాబాగా అభివృద్ధి చెందు తుందని ఒక వైపు భావిస్తుండగా, ఈ ప్రైవేటుపరం చేయడాన్ని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఇస్రో ఇప్పటికి శాటిలైట్ లాంచ్ వెహికల్-3 (ఎస్ఎల్‌వి3) అడ్వాన్స్‌డ్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎఎస్ఎల్‌వి), పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పిఎస్ఎల్‌వి), జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (జిఎస్ఎల్‌వి)మరియు ఎల్‌విఎం3 (లాంచ్ వెహికల్‌మిషన్3) తర్వాత అభివృద్ధి చేసిన ఉపగ్రహవాహకరాకెట్లలో ఎస్ఎస్ఎల్‌వి6వది. ఇందులో ఎస్ఎల్‌వి3, ఎఎస్ఎల్‌వి ఇప్పుడు వాడుకలో లేవు.

# వలంటీర్ల వ్యవస్థ మంచిదే

## పార్టీలకు అతీతంగా ప్రజల కోసం పని చేయాలి: టిడిపి ఎంపి కేశినేని



**విజయవాడ,జులై 12, ప్రభాతవార్తప్రతినిధి:** వలంటీర్ల వ్యవస్థ మంచిదేనని, పార్టీలకు అతీతంగా ప్రజల కోసం పనిచేయాలని టిడిపికి చెందిన విజయవాడ లోక్‌సభ నియోజకవర్గ సభ్యులు కేశినేని శ్రీనివాస్(నాని) వ్యాఖ్యానించారు. వలంటీర్ వ్యవస్థపై వచ్చిన పవన్ కల్యాణ్ చేసిన విమర్శలను పరోక్షంగా ప్రస్తావిస్తూ ప్రతి వ్యవస్థలో అయిదు గురో, ఆరుగురో తప్పులు చేస్తుంటారన్నారు. దీనికి వ్యవస్థను నిందించడం, మనోభావాలు దెబ్బ తీయడం మంచిది కాదన్నారు. రాజకీయంగానే, మరో దృష్టితోనే మంచికి ఉపకరించే వ్యవస్థలను చూడకూడదన్నారు. ఘటైన మాటలు మాట్లాడటం సరికాదన్నారు. మంచి చేసే ఏ వ్యవస్థనైనా ప్రోత్సహిస్తామని, కొనసాగిస్తామని తమ నాయకుడు చంద్రబాబు చెప్పిన మాటను ఈ సందర్భంగా గుర్తు చేసారు. వలంటీర్లు అధికార పార్టీకే పరిమితమై పనిచేయనంత కాలం వారికి ఇబ్బంది ఉండదన్నారు. తమ ప్రభుత్వ హయంలో మంచి కార్యక్రమాలు జరిగాయన్నారు. తమ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలుండేవన్నారు. ఆ వ్యవస్థను ప్రజల కోసమే పెట్టారన్నారు. ఎన్టీఆర్ పాలనా కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను టిడిపి అమలు చేసిందన్నారు. తరువాత ముఖ్యమంత్రైన చంద్రబాబు రైతులకు మంచి చేయాలని చూసారన్నారు. తమ ప్రభుత్వ హయంలో రైతులకు రాయితీపై ట్రాక్టర్లు అందించారన్నారు. ఇప్పుడా పరిస్దితి ఉందా అన్నారు. అబివృద్ధి అంటే అన్ని వర్గాలకు మంచి జరగాలన్నారు. ప్రజల ఉపయోగపడే వ్యవస్థలపై మంచి కోణంలోనే చూడాలని, వాటి లోటుపాటు సరిచేసుకునే ప్రయత్నాలు జరగాలన్నారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బంది ప్రజలకు కలుగకూడదన్నారు. ప్రభుత్వ పథకాల అమలు విషయంలో రాజకీయాలు ఉండకూడదన్నారు.

# ప్రకృతి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొందాం

## టిటిడి జెఇఒ సదాభార్గవి

**తిరుమల,జులై 12ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం కొండల్లోని తిరుమలగిరులపై ప్రకృతి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన విధి విధానాలతో సిద్ధమవుతున్నట్లు టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. గతంలో భారీ వర్షాల కారణంగా తిరుమలఘాట్‌రోడ్లులో బండరాళ్ళు విరిగిపడి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. విపత్తుల నిర్వహణకు చర్యలు చేపట్టాలని టిటిడి నిర్ణయించినట్లు చెప్పారు. టిటిడిలోని వివిధ విభాగాధిపతులతో బుధవారం డిజాస్టర్ మేనేజ్ మెంట్‌పై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సదాభార్గవి మాట్లాడుతూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ తరహాలో ప్రణాళికలు రూపొందించేందుకుచర్యలు ప్రారంభించామన్నారు. ఇందుకోసం యూనిసెఫ్ సంస్థతో కలిసి మాన్యువల్ రూపకల్పన చేశామన్నారు.

# చిలకలగెడ్డ వద్ద ‘టోల్ ప్లాజా’ ఏర్పాటుకు

# ఐటిడిఎ సన్నాహాలు




టోల్ గేటు వద్ద వాహనాల రుసుము వసూలు ఏర్పాటు చేసిన బోర్డు

## యుద్ధప్రాతిపదికపై జరుగుతున్న టోల్‌గేట్ పనులు

## ముందుగా చిలకలగెడ్డ తర్వాత పాడేరు, లంబసింగి ప్రాంతాల్లో టోల్ గేట్లు ఏర్పాట్లకు చర్యలు

## వచ్చే ఆదాయంతో గిరిజన నిరుద్యోగులకు ఉపాధి, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి

**పాడేరు/అరకులోయ, జూలై 12,ప్రభాతవార్త :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ముఖద్వారం అనంతగిరి మండలం చిలకలగెడ్డ వద్ద పాడేరు ఐటిడిఏ ఆధ్వర్యంలో టోల్ ప్లాజా(గేట్) ఏర్పాటు చేసిందుకు యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి. ముందుగా చిలకగెడ్డ వద్ద టోల్ గేట్‌ను ప్రారంభించి తర్వాత పాడేరు ముఖద్వారం వద్ద , లంబసింగి ముఖద్వారం వద్ద టోల్ ప్లాజా గేట్లను ఏర్పాట్లు చేయడానికి అధికారులు నిర్ణయించినట్టు తెలిసింది. 2021 డిసెంబర్ 12వ తేదీన జరిగిన పాడేరు ఐటిడిఏ పాలకవర్గ సమావేశంలో అదనపు ఎజెండా తీర్మాణం నెం 99 ప్రకారం పాడేరు ఏజెన్సీ ప్రాంత ముఖద్వారమైన చిలకలగెడ్డ వద్ద ఐటిడిఏ టోల్ గేట్ ఏర్పాటు చేసి ఏజెన్సీ పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకుల నుంచి వచ్చే నామమాత్రపు రుసుము వసూలు చేసి టోల్ గేట్‌పై వచ్చిన ఆధాయం నుండి కొంతమంది గిరిజన నిరుద్యోగులకు, ఉపాధి కల్పించుటకు గాను అలాగే ఐటిడిఏ పరిధిలో ఉన్న మరికొన్ని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి కోసం వినియోగించాలని ఐటిడిఏ చైర్మన్, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన పాలక వర్గ సమావేశంలో చర్చించి చేసిన అదనపు ఎజెండా తీర్మాణ ం నెం 99 ప్రకారం చిలకలగెడ్డ వద్ద టోల్‌గేట్‌ను ఏర్పాటు చేయడానికి ఐటిడిఏ టోల్ గేట్ ఏర్పాటు పనులను చేపట్టింది. అల్లూరి జిల్లా ఏజెన్సీ ప్రాంతానికి వచ్చే వాహనాలకు నామమాత్రపు రుసుమును అధికారులు నిర్ణయించి టోల్‌గేట్ ప్రదేశం వద్ద బోర్డును ఏర్పాటు చేశారు.

**టోల్‌గేటు వద్ద ఏఏ వాహనాలకు ఎంత రుసుము వసూలు**

ఏజెన్సీ ముఖద్వారం చిలకలగెడ్డ వద్ద ఏర్పాటు చేయనున్న టోల్ గేట్ వద్ద ఏఏ వాహనానికి టోల్ గేట్ వద్ద రుసుము చెల్లించాల్సిన వాటి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కారుకు రూ/- 40 రూపాయలు, మినీ బస్‌కు రూ/- 60 రూపాయలు, ప్రైవేటు బస్సుకు, భారీ వాహనాలకు ఆల్ ట్రక్స్‌కు, ఆల్ లారీలకు రూ/-100 చొప్పును రుసుము వసూలు చేయడానికి అధికారులు నిర్ణయించారు.

ఈ టోల్ గేట్ వద్ద ద్విచక్రవాహనాలకు, ఆటోలకు, ఎపిఎస్ఆర్టీసి బస్సులకు, వాహనాలకు, ప్రభుత్వ అధికారుల వాహనాలకు, ప్రభుత్వ వాహనాలకు, ప్రజా ప్రతినిధుల వాహనాలకు టోల్ గేట్ వద్ద మినహంపులు ఇచ్చారు. ఈ వాహనాలకు వద్ద టోల్ గేట్ నిర్వాహాకులు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని బోర్డులను అధికారులు ఏర్పాటు చేశారు. చిలకలగెడ్డ టోల్ గేట్ నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే టోల్ గేట్ ప్రారంభించడానికి ఐటిడిఏ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. చిలకలగెడ్డ టోల్ గేట్ ప్రారంభం అనంతరం పాడేరు, లంబసింగి ముఖద్వారాల్లో కూడా టోల్ గేట్లను ఏర్పాటు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోనున్నారు. ఈ పర్యాటక సీజన్‌లోనే టోల్ గేట్‌ను ప్రారంభించి దానిపై వచ్చే ఆదాయాన్ని గిరిజన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలతో పాటు ఈ ప్రాంత పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

# యూనివర్సిటీల్లో బోధనేతర సిబ్బందికీ ఉద్యోగ విరమణ వయస్సు పెంచండి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై12, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీల్లో పనిచేస్తున్న పర్మినెంట్ అధ్యాపకులకు ఉద్యోగ విరమణ వయస్సు 62ఏళ్ళ నుంచి 65ఏళ్ళకు పెంచుతూ ఏపి మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు వై.వెంకటప్పారెడ్డి పేర్కొన్నారు. అధ్యాపకుల మాదిరిగానే బోదనేతర సిబ్బందికి కూడా ఉద్యోగ విరమణ వయస్సును 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పెంచాలని కోరారు. ఈవిషయంపై సిఎం జగన్ సానుకూలంగా స్పందించి యూనివర్సిటీల్లో పనిచేస్తున్న బోదనేతర సిబ్బందికి కూడా అమలుచేయాలని విన్నవించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాల్లో రాష్ట్రం సుభిక్షంగా ఉందని పేర్కొన్నారు.

# రాష్ట్రం మీదుగా తిరిగే పలు రైళ్లు దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే జులై 12 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్లు డివిజన్ పరిధిలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన తిరుపతి రైల్వే స్టేషన్‌లోని 02, 03వ ప్లాట్‌ఫామ్‌లలో యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన అభివృద్ధిపనులకారణంగా వివిధ ప్రాంతాల నుంచి తిరుపతి పట్టణానికి రాకపోకలు సాగించే అనేక రైళ్లను రైల్వేశాఖ ఇప్పటికే రద్దు చేయడంతో పాటు మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసిన విషయం విధితమే. కాగా మరికొన్ని రైళ్లను మెల్పక్క మీదుగా దారి మళ్లించిన నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

ఈ నెల 11, 18, 25 ఆగస్టు 01, 08 తేదీల్లో తిరువనంతపురం నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 12643 స్వర్ణ జయంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుతోపాటు, ఈ నెల 14, 21, 28, ఆగస్టు 04, 11 తేదీల్లో హజరత్ నిజాముద్దీన్ నుంచి తిరువనంతపురం వెళ్లే నెంబర్ 12644 స్వర్ణ జయంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లను, ఈ నెల 15, 22, 29 ఆగస్టు 05 తేదీల్లో ఎర్నాకులం నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 12645 మిలీనియం సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, ఈ నెల 11, 18, 25 ఆగస్టు 01, 08 తేదీల్లో హజరత్ నిజాముద్దీన్ నుంచి ఎర్నాకులంకు బయల్దేరే నెంబర్ 12646 మిలీనియం సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 15, 22, 29 ఆగస్టు 05 తేదీల్లో హటియ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 18637, ఈ నెల 11, 18, 25 ఆగస్టు 01, 08 తేదీల్లో బెంగుళూరు నుంచి హటియకు బయల్దరే నెంబర్ 18638 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 17, 24, 31 ఆగస్టు 07 తేదీల్లో కాచిగూడ నుంచి మధురైకు బయల్దేరే నెంబర్ 07191, ఈ నెల 12, 19, 26, ఆగస్టు 02, 09 తేదీల్లో మధురై నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 07192 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మొల్పక్కంల మీదుగా మళ్లించారు. చిత్తూరు, పాకాల, తిరుపతికి చెందిన ప్రయాణికు లకు కాట్పాడి, రేణిగుంట నుంచి రైళ్లు ఎక్కేందుకు అనుమతించామన్నారు.

**PUBLIC NOTICE**

In pursuance of S.O.2900 (E) dated 24/10/2015 and clause 13 and clause 21 of the Fertiliser (Control) Order, 1985, we hereby intimate our intent to sell the following grades of hundred per cent water soluble fertiliser and micronutrients as per FCO in the state of Andra Pradesh : KSC - I (NPK 14-40-05), KSC - III (NPK 15-05-35), KSC - V (NPK 08-16-42), Timaspray N (NPK 21-7-7), Timaspray K (NPK 8-11-39), Timaspray B (Boron 10.5 %)

Date :13.07.2023 Place: Guntur

**Timac Agro India Pvt.Ltd.,**
Door no:4-16-350,Potti sri ramulu nagar, Revenue ward 15,Guntur, 522002, Andrapradesh
Regd.Office:32, Palani Centre, Venkata Narayana Road, T- Nagar, Chennai, Chennai, Tamil Nadu, 600017
Ph – 044 4201 2105 ,email: contact@in.timacagro.com

వార్త

నాలుకను అదుపులో ఉంచితే ప్రపంచమే నీ వశం అవుతుంది.

- సత్యసాయి బాబా

# ఒత్తిళ్లలో విద్యార్థిలోకం!

మేధస్సును పంచేవారు మనిషి, మనస్సును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతోఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనస్సును పంచేవారే కరవైపోతున్నారు. అందుకే పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందినప్పటి నుండి ఈ దురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇవి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం.మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రుల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన విద్యను అందించడంలో పాలకులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. ఇదేదో ఈ ప్రభుత్వాలు వచ్చిన తర్వాత జరుగుతుందని చెప్పడం లేదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. అలాగని ప్రభుత్వరంగంలోని విద్యకు నిధులేమి తక్కువ ఖర్చుపెట్టడం లేదు. దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. విద్యాబోధన ప్రమాణాలు ఆశించిన మేరకు పెరగడం లేదు. ఇందుకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? గాడితప్పుతున్న విద్యారంగాన్ని ఎలా సక్రమమైన మార్గంలో పెట్టాలనే ఆలోచన అప్పుడప్పుడు పాలకులు ఆలోచిస్తున్నా అవి ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా పాఠశాలల్లో, కళాశాలల్లో చివరకు యూనివర్సిటీల్లో కూడా ఏం జరుగుతున్నది? పాఠాలు ఎలా చెబుతున్నారు? బోధనా సిబ్బందితో ఇతర పనులు ఏమేమీ చేయిస్తున్నారు? అందువల్ల విద్యార్థులకు జరుగుతున్న నష్టం అధ్యయనం చేసి లోసుగులను సరిదిద్దే పర్యవేక్షణా యంత్రాంగం దాదాపు లేదనే చెప్పాలి. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో చేరితే చదువురాదనే అభిప్రాయం బలంగా ఉంది. రెక్కాడితే డొక్కాడని రోజువారీ కూలీలు సైతం ఏమాత్రం అవకాశం ఉన్నా ప్రైవేట్ విద్యవైపే మొగ్గు చూపుతున్నారు. మారుమూల గ్రామాల్లో ఉన్నవారు మరోమార్గం లేని పరిస్థితుల్లో ప్రభుత్వపాఠశాలలకు పంపుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేసినవారిపై చర్యలు తీసుకుంటామని పాలకులు పదేపదే ప్రకటన చేస్తున్నా అవేమీ పట్టించుకోకుండా 'అమ్మా'అని స్పష్టంగా పిలవలేని మూడేళ్లు నిండని పసిపిల్లల కోసం ప్రీ స్కూళ్ల పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేసే కార్పొరేట్ పాఠశాలలు వెలిశాయి. ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో ఎయిర్‌కండిషన్ బస్సులు, గదులు తదితర ఆకర్షణచూపి మధ్య తరగతి కుటుంబాల నుండి ఒకటో తరగతి చదువుకే వేలు, లక్షలు దండుకుంటున్నారు. ప్రాథమిక విద్య పరిస్థితి ఇలావుంటే ఇంటర్మీడియేట్ విద్యకూడా అందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది విద్యార్థుల భవిష్యత్ నిర్ణయంలో ఎంతో కీలకపాత్ర వహిస్తున్నది. పాఠశాల విద్యకు ఉన్నత విద్యకు వారధిగా ఉంటుంది ఇంటర్ విద్య. ఈస్థాయిలోనే విద్యార్థులు తమ గమ్యాన్ని ఎంచుకుంటారు. ఈ దశలోనే పాలకులు కూడా ఒక స్పష్టమైన, నిర్దిష్టమైన పటిష్టమైన విధానం ఉండాలి.కానీ గత రెండున్నర దశాబ్దాలుగా పరిశీలిస్తే అధికారంలో పార్టీలు మారినప్పుడే కాదు ముఖ్యమంత్రులు మారినప్పుడు కూడా విధానాలు మారిపోతున్నాయి. దీంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుంది. ఇంటర్ స్థానంలో పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించలేక ఆనాడు దానిని అధిగమించేందుకు ఎంసెట్ విధానాన్ని ప్రవేశపెట్టారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు రెండువేలకుపైగా పరీక్షాకేంద్రాలు ఉండగా, ఎంసెట్ కేవలం మూడువందలకు పరిమితం చేసి పకడ్బందీగా పర్యవేక్షణ పేరుతో అవకతవకలకు అవకాశం లేకుండా నిర్వహించాలని ఉద్దేశించారు. కానీ అందులో కూడా ఆనాటి పాలకులు ఘోరంగా విఫలమయ్యారు. ఎంసెట్ అనేది ఎంతో కీలకంగా మారిపోయింది. దీనిని సొమ్ము చేసుకునేందుకు కొన్ని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు పోటీపడ్డాయి. ఆ తర్వాత ఇంటర్ మార్కులను కూడా కలిపే విధానానికి శ్రీకారం చుట్టారు. వెయిటేజ్ ఇవ్వడం వల్ల అరకొర వసతులతో ప్రభుత్వ కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు నష్టపోతారని ఎంత మంది ఎన్ని రకాలుగా చెప్పినా పట్టించుకోలేదు. ఇలా ఎంసెట్ విధానంలో ఎన్ని మార్పులు చేశారో లెక్కకు అందదు. ఒక దశలో ఎంసెట్‌ను ఎత్తివేయాలనే ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. అనేక తర్జనభర్జనల అనంతరం ప్రొఫెసర్ దయారత్నం ఆధ్వర్యంలో ప్రభుత్వం కమిటీని నియమించింది. ఈ కమిటీ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విస్తృతంగా పర్యటించి ముఖ్యమైన విద్యాకేంద్రాల్లో సమావేశాలు పెట్టి విస్తృతంగా అభిప్రాయాలు సేకరించింది. ఎక్కువ మంది ఎంసెట్ ఉండాలనే అభిప్రాయాన్ని వెల్లడించారు. మరెన్నో సూచనలు చేసింది. కానీ అవి అమలుకు నోచుకోలేదు. మరొకపక్క పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులకు ఆరాటం, ఆసక్తి అంతకంతకు పెరిగి వారిని చదివించుకోవడం ఒక్కటే తమ జీవిత లక్ష్యంగా మారింది. అందుకోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటే విస్తుపోవాల్సి వస్తుంది. ఆ బలహీనతను సొమ్ము చేసుకోవడంలో కొన్ని ప్రైవేట్ కాలేజీలు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. ఫలితంగా విద్యార్థులపై ఒత్తిడి పెరిగిపోతున్నది.అటు తల్లిదండ్రులకు చెప్పుకోలేక, ఇటుఒత్తిడి భరించలేక అర్థాంతరంగా ప్రాణాలు వదులుతున్న విద్యార్థులెందరో ఉన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన తరుణమిది.

నాలుక నుండి జారిన ఒక దురదృష్టకరమైన మాటను, ఆరు గుర్రాలతోనైనా వెనక్కు రాబట్టలేము.



గోల్డ్‌స్మిత్

మనిషి బుద్ధిని కోల్పోయి, ఉద్రేకానికి లొంగిపోయినప్పుడు తన మానవత్వాన్ని కోల్పోతాడు.



ఇలియట్

# ఉమ్మడి పౌరసత్వం ఎవరికోసం?

**ఒకే దోపిడీ, ఒకే వివక్ష, ఒకే విధ్వంసం, ఒకే ఉన్మాదంతో జనాన్ని ముంచే యత్నాలకు ఇప్పుడు పాలకులకు ఉమ్మడి పౌరస్మృతి ఒక ఆయుధంలా దొరికింది. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా ఆర్థిక అసమానతలు అంతరించకపోగా పెరిగాయి. సామాజిక అసమానతలు అలానే ఉన్నాయి. ఉన్నవాడి బాధలకు, లేనివాడి బాధలకు ఏకరూపత లేదు. స్త్రీ, పురుషుల సమానత్వమూ సాధించబడలేదు. చదువుకునే హక్కును అందరూ ఇంకా పొందలేకపోతున్నారు. పసిపిల్లల ఆహారం, ఆరోగ్యం,అందరికి సమానంగా సాధించబడలేదు. ఉండటానికి కూడు, గుడ్డ, నీడ సమకూర్చలేదు. ఒకే దెబ్బకి రెండు పిట్టలు అన్నట్లుగా ఎన్నికల సమయంలో ఈ పౌరస్మృతి చట్టాన్ని ప్రచారంలోకి తెచ్చారు. ఒకటి మతాల మధ్య ద్వేషాలను పెంచడం, రెండోది ఉమ్మడి పేరుతో సామాన్య బడుగు, బలహీన ప్రజల ప్రత్యేక హక్కులను కాలరాసి కార్పొరేట్లకు మేలు చేయడం. పేదల రాయితీలను రద్దు చేయడం అనేవి దీని మూలంగా జరిగే అనర్థాలు.**

నాదెండ్ల శ్రీనివాస్

యూనిఫామ్ సివిల్ కోడ్ ఆర్టికల్ 44 ప్రకారం ఒకే దేశం, ఒకే చట్టం, ఉమ్మడి పౌరస్మృతి అంటే ఇంతేనా? వినడానికి ఇంత సింపుల్‌గా ఉన్నా అమలు అంత ఈజీ కాదా? యూనిఫామ్ సివిల్ కోడ్‌పై ఎందుకు వ్యతిరేకత వస్తోంది. మత సంస్థలు ఎందుకు ఒప్పుకోవడం లేదు. ఉమ్మడి పౌరస్మృతి వల్ల కలిగే ప్రయోజనాలేంటి?తలెత్తబోయే సమస్యలేంటి? కేంద్రంలోని బిజెపి సర్కార్ యూనిఫామ్ సివిల్ కోడ్‌ని ఎందుకింత సీరియస్‌గా తీసుకుంది? ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా ఖచ్చితంగా అమలు చేసే తీరుతుందా? ఇంతటి వ్యతిరేకత మధ్య అది సాధ్యమయ్యే పనేనా? యూనిఫామ్ సివిల్ కోడ్ అంటే ఏమిటి? ముందు దీని గురించి తెలిస్తేనే ఇది ఎందుకింత సున్నితమైన అంశంగా మారిందో అర్థమవుతుంది. కొన్ని వర్గాల వారు ఎందుకు దీనిని వ్యతిరేకిస్తున్నారో బిజెపి సర్కార్ ఎందుకు దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుందో తెలుస్తుంది. ఉమ్మడి పౌరస్మృతి అంటే మతపరమైన ఆచారాలు, సంప్రదాయాలకు అతీతంగా భారత భూభాగం పరిధిలో ఉన్న పౌరులందరికీ ఒకే చట్టాన్ని వర్తింపచేయడం ఈ దేశంలో పెళ్లిళ్లు, విడాకులు, వారసత్వంగా వచ్చే ఆస్తులు, పిల్లలను దత్తత తీసుకోవడం, జీవనభృతి లాంటి విషయాలకు సంబంధించి చట్టాలు అందరికీ ఒకేలాలేవు. పౌరులు ఆచరించే మతం,విశ్వాసాల ఆధారంగా ఒక్కో వ్యక్తికి చట్టం ఒక్కోలాఉంది. అయితే మతంతో సంబంధం లేకుండా, లింగ బేధాల్లేకుండా భారత పౌరులందరికీ ఒకేచట్టం వర్తింపచేయడమే యూనిఫాం సివిల్ కోడ్. ఈ డిమాండ్ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచే ఉంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-44 కూడా ఇదే చెబుతోంది. దేశ పౌరులకు యూనిఫామ్ సివిల్ కోడ్ తీసుకొచ్చేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలంటూ ఆదేశిక సూత్రాల రూపంలో రాజ్యాంగం సూచిస్తోంది. ఇప్పటివరకు దేశంలో ప్రజా చట్టాలకు భిన్నంగా మతపరమైన చట్టాలున్నాయి. హిందూ వివాహ, వారసత్వ, చట్టాలు, షరియా లాంటి ముస్లిం పర్సనల్ చట్టాలు అమలవుతున్నాయి. అయితే ఉమ్మడి పౌరస్మృతిలో ఎవరికి వాళ్లుగా అమలు చేసుకునే చట్టాలు చెల్లవు. దాంతో చాలా కాలంగా దేశంలో మెజారిటీ అయిన హిందువుల,మైనారిటీ అయిన ముస్లింలు యూనిఫామ్ సివిల్ కోడ్‌ని వ్యతిరేకిస్తూ వచ్చారు. ఇప్పుడు మళ్లీ ఉమ్మడి పౌరస్మృతి అంశంపై చర్చ మొదలవడంతో ముస్లింల షరియా చట్టాలకు కౌంటర్‌గానే యూనిఫామ్ సివిల్ కోడ్ తెస్తున్నారనే అభిప్రాయాలున్నాయి. షరియా చట్టాలు అనాగరికంగా ఉన్నాయనేదే వాళ్ల వాదన. ఇందుకు ఇస్లాం మతంలో భార్యలకు విడాకులిచ్చే ట్రిపుల్ తలాక్‌ని ఉదాహరణంగా చూపిస్తున్నారు. 2019లో ట్రిపుల్ తలాక్‌ని నేరంగా మారుస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది. యూనిఫామ్ సివిల్ కోడ్ వచ్చే దాకా దేశంలో లింగ సమానత్వం సాధ్యం కాదనే వాదనలున్నాయి. కానీ ఉమ్మడి పౌరస్మృతి వల్ల కలిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కొత్త సమస్యలు పుట్టుకొస్తాయని చెబుతున్నారు విశ్లేషకులు.భారత రాజ్యాంగంలోని 25వ అధికరణంలోని కొన్ని అంశాలతో ఉమ్మడి పౌరస్మృతి విభేదిస్తుందనే వాదనలు కూడా ఉన్నాయి. పౌరులు తమకు నచ్చిన మతాన్ని స్వీకరించేందుకు, అనుసరించేందుకు, వ్యాప్తి చేసేందుకు ఆర్టికల్ 25వీలు కల్పిస్తుంది. కానీ యూనిఫామ్ సివిల్ కోడ్ వల్ల మతస్వేచ్ఛ విషయంలో ఎలాంటి మార్పులుండవు. అయితే భిన్నమతాలు, నమ్మకాలున్న భారత్ లాంటి పెద్ద దేశాల్లో సివిల్ కోడ్స్ ద్వారా అందరినీ ఏకం చేయడమనేది ఎంతో కష్టమైన విషయం. హిందువులైనా, ముస్లింలైనా వాళ్లలో వాళ్లకు అనేకభిన్నమైన నమ్మకాలు,విశ్వాసాలు ఉంటాయి. హిందువుల్లోనూ భిన్న ఆచారాలు, సంప్రదాయాలు పాటించేవాళ్లున్నారు. ముస్లింలలోనూ షరియా చట్టాలను పాటించని వాళ్లున్నారు. బోరా ముస్లింలు ఆస్తుల వారసత్వం విషయంలో హిందువుల చట్టాలను అనుసరిస్తుంటారు. ఆస్తుల వారసత్వం విషయంలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చట్టాలున్నాయి. ఇక క్రైస్తవులు మెజారిటీగా




ఉండే నాగాలాండ్, మిజోరం లాంటి రాష్ట్రాలు తమకంటూ ప్రత్యేకమైన సివిల్ చట్టాలను రూపొందించుకున్నాయి. వాటికి ఆధారం వారి సంప్రదాయాలే గాని మతంకాదు. గోవాలో 1867 నాటి కామన్ సివిల్ కోడ్ అమల్లో ఉంది. కానీ క్యాథలిక్స్, ఇతర మతస్తులకు భిన్నమైన నియమాలున్నాయి. భారత్‌లో పౌరస్మృతులు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. అందువల్ల 1970ల నుంచి రాష్ట్రాలు తమకంటూ సొంత సివిల్ కోడ్‌ని రూపొందించుకుంటూ వస్తున్నాయి. హిందువుల్లో కొడుకులతో సమానంగా కూతుళ్లకు వారసత్వ ఆస్తిలో వాటా పొందేలా 2005లో చట్టాలను సవరించారు. కానీ దీనికంటే ముందే ఐదు రాష్ట్రాలు మహిళలకు వారసత్వ ఆస్తిలో వాటా హక్కును కల్పిస్తూ చట్టాలు చేశాయి. అయితే యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు వల్ల కొన్ని ప్రతికూలతలు ఉన్నాయి. ఉమ్మడి పౌరస్మృతి తమ మతంపై, సంస్కృతిపై దాడి అని ముస్లింలు సహా మిగతా మైనారిటీ వర్గాలు భావించే అవకాశం ఉంది. మతం లాంటి వ్యక్తిగత విషయాల్లో ప్రభుత్వ జోక్యమేంటనే నిరసనలు తలెత్తొచ్చు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ద్వారా సంక్రమించే మత స్వేచ్ఛకు అడ్డంకిగా భావించొచ్చు. ప్రజల భావోద్వేగాలకు సంబంధించిన సున్నితమైన అంశం కావడం వల్ల కొందరు దీనిని వ్యతిరేకించొచ్చు. ఇప్పటివరకు ఉమ్మడి పౌరస్మృతి అంశంపై కోర్టులు కూడా స్పష్టమైన ఆదేశాలివ్వలేదు. గడిచిన 40 ఏళ్లలో భిన్న తీర్పుల్లో భాగంగా దేశ సమైక్యత కోసం యూనిఫామ్ సివిల్ కోడ్ తీసుకురావాలని సుప్రీంకోర్టు ప్రభుత్వాలకు సూచిస్తూ వచ్చింది. అయితే తీవ్రమైన పరిణామాలకు దారి తీసే ఉమ్మడి పౌరస్మృతిని తీసుకురావడం కంటే లింగ అసమానతలను తొలగించేందుకు పౌరస్మృతులను సవరణ చేస్తే సరిపోతుంది. కానీ ఆ పరిస్థితులు కనిపించడం లేదు. ఒకే దోపిడీ, ఒకే వివక్ష, ఒకే విధ్వంసం, ఒకే ఉన్మాదంతో జనాన్ని ముంచే యత్నాలకు ఇప్పుడు పాలకులకు ఉమ్మడి పౌరస్మృతి ఒక ఆయుధంలా దొరికింది. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా ఆర్థిక అసమానతలు అంతరించకపోగా పెరిగాయి. సామాజిక అసమానతలు అలానే ఉన్నాయి. ఉన్నవాడి బాధలకు, లేనివాడి బాధలకు ఏకరూపత లేదు. స్త్రీ, పురుషుల సమానత్వమూ సాధించబడలేదు. చదువుకునే హక్కును అందరూ ఇంకా పొందలేకపోతున్నారు. పసిపిల్లల ఆహారం, ఆరోగ్యం,అందరికి సమానంగా సాధించబడలేదు. ఉండటానికి కూడు, గుడ్డ, నీడ సమకూర్చలేదు. ఒకే దెబ్బకి రెండు పిట్టలు అన్నట్లుగా ఎన్నికల సమయంలో ఈ పౌరస్మృతి చట్టాన్ని ప్రచారంలోకి తెచ్చారు. ఒకటి మతాల మధ్య ద్వేషాలనుపెంచడం, రెండోది ఉమ్మడి పేరుతో సామాన్య బడుగు, బలహీన ప్రజల ప్రత్యేక హక్కులను కాలరాసి కార్పొరేట్లకు మేలు చేయడం. పేదల రాయితీలను రద్దు చేయడం అనేవి దీని మూలంగా జరిగే అనర్థాలు. చాలా మంది ప్రజలు ఉమ్మడి పౌరస్మృతి అనగానే మతపరమైన అంశమని, అదీ మన ప్రత్యర్థి మతాన్ని నియంత్రించేదని అనుకుంటున్నారు. కానీ ఇది అన్నిమతాలకూ, అందరు ప్రజలకూ సంబంధించినది. అందుకనే చాలా జాగ్రత్తగా ఆలోచన చేయాలి. ఆనాడు అంబేద్కర్ హిందూకోడ్ బిల్లును తీసుకువచ్చే ప్రయత్నం చేస్తే హిందూ సాంస్కృతిక మహాసౌధం కూలిపోతుందని వ్యతిరేకించిన శ్యాంప్రసాద్ ముఖర్జీ హిందూ సంఘీయుల వారసులు ఇప్పుడెలా ఉమ్మడి విధానాన్ని ముందుకు తెస్తున్నారు? హిందూ సంస్కృతిలో ఏ అంశాన్నీ వేలెత్తి చూపడానికి వీల్లేదని వాదించిన వారే నేడు ఈ వివాదాన్ని ఎత్తుకోవడం వెనుక వారి ఉద్దేశాలు వేరుగా ఉన్నాయి. పర్సనల్ 'లా'లు ఒక్క ముస్లింలకే లేవు అన్ని మతాలకూ ఉన్నాయి. అందరూ సమానంగా వ్యవహరించడానికి మన రాజ్యాంగం అందరికి అన్ని హక్కులనూ కల్పిస్తున్నది కూడా. ముస్లిం షరియత్, పెండిళ్లు, తలాక్‌లకు మాత్రమే సంబంధించిన విషయం కాదు. కానీ ఆ రకమైన వైరుధ్యాన్ని ముందుకు తెచ్చి విద్వేషాలను నింపజూస్తున్నది. అందుకనే ఉమ్మడిస్మృతికి హిందూ రాష్ట్ర భావనకు సంబంధం ఉన్నదని, వేల సంవత్సరాలుగా భిన్న అభిప్రాయాలతో సంస్కృతులతో జీవిస్తున్నాం.మరో వెయ్యియేళ్లు జీవిస్తాం.వందల వేల సంవత్సరాలుగా దేశంలోని దళితులు, ఆదివాసీలు ఆర్థిక దోపిడీకి, లైంగిక దోపిడీకి గురవుతున్నందున వారికోసం ఎన్నో ప్రత్యేక చట్టాలు వచ్చాయి. మరి ఈ ఉమ్మడి స్మృతితో అవన్నీ ఉంటాయా? లేదా ఆదివాసీల కు 1/70 చట్టం ఉంది.రక్షించబడుతుందా? రిజర్వేషన్లు ఉన్నాయి. వాటి సంగతేమిటి? మహిళల వివక్షపై దాడులపై ప్రత్యేక చట్టా లున్నాయి. రేపు కోడ్‌వస్తే! బీఫ్ ఆహార హక్కుగా ఉంటుందా లేదా! ఇలా ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా హడావిడి చేస్తే ఎలా? యూసీసీ లేకుండానే లింగ సమానత్వం సాధించ వచ్చని చెబుతున్నారు. ఏవైనా వివక్షతలుంటే పరిశీలించి ఆ చట్టాలను సవరించాలి. అంతేకానీ వైవిధ్యాలను, విభిన్నతలను వైరుధ్యంగా చేసే ప్రయత్నాలు సరికాదు. ●

# రాజకీయాల్లో వెనుకబడిన తరగతులు!

బుర్ర రవితేజ గౌడ్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తొలి రెండు పర్యాయాలు తెలంగాణ సెంటిమెంట్ ముఖ్యపాత్ర పోషించింది. తదనంతరం తెలంగాణలో రాజకీయాలు అమాంతం మారిపోయాయి. కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్, ఎంఐఎంలతోపాటు కాన్షీరం స్థాపించిన బిఎస్పీ పార్టీ తెలంగాణలో మళ్లీ జవసత్వాలు కూడదీసుకునేందుకు యత్నిస్తుంది. టిడిపి, జనసేన పార్టీల ప్రభావం కూడా తెలంగాణలో లేకపోలేదు. సైద్ధాంతిక సారూప్యత కలిగిన వివిధ సంఘాల బలగం బిజెపి పార్టీకి బలం జాతీయవాదం, హిందుత్వవాదంతో తెలంగాణ ప్రజల్లోకి చొచ్చుకెళ్లాలి అనే బలమైన సంకల్పంతో వారి అధిష్టానం దృష్టి పెట్టినప్పటికీ నాయకుల లేమి పార్టీని వెంటాడుతోంది. దానికితోడు క్షేత్రస్థాయిలో సరైనసంఖ్యలో కార్యకర్తలు లేకపోవడం ప్రతికూల అంశం. ఇందుకు ప్రధానకారణం 2018 ముందు వరకు బిజెపి ఒంటరిగా పోటీ చేయకపోవడమే.కాంగ్రెస్ బలమైన సంప్రదాయ ఓటు బ్యాంకు, కార్యకర్తలు ఉన్నప్పటికీ రాష్ట్రస్థాయి నాయకుల మధ్య సయోధ్యలేకపోవడంతోపాటు, కొత్తగా అవతరించిన వైఎస్ ఆర్టిపి ధర్మసమాజ్ పార్టీ, ప్రజాశాంతి పార్టీలతోపాటు బిఎస్పీకూడా తీవ్రనష్టం కలిగించే ప్రమాదంఉంది. ఇది కాంగ్రెస్ పార్టీ సాంప్రదాయ ఓటు బ్యాంకుకు గండి కొడుతుందనడంలో సందేహం లేదు. వైఎస్ఆర్‌టిపి కాంగ్రెస్‌లో విలీనం అనే ఊహాగానాలు వస్తున్న నేపథ్యంలో ఈ కలయిక ఇరువురికి శ్రేయస్కారమే అని చెప్పవచ్చు. ఆర్‌ఎస్పీ రాకతో బిఎస్పీ జోరందుకున్నది అన్నమాట వాస్తవం.అత్యంత ధన ప్రభావంతో జరిగిన మునుగోడు ఉపఎన్నికల్లో బిఎస్పీ నాలుగువేల పైచిలుకు ఓట్లు సాధించడం సాధారణ విషయం కాదు. ఇక పాత బస్తీలో ఎంత కుస్తీపడ్డా కూడా ఎంఐఎం స్థానాలు చెక్కుచెదరడం కష్టమే. దాదాపు ప్రతి పార్టీకి ఏదో ఒక బలమైన సామాజిక వర్గం సంపూర్ణ మద్దతు తెలుపుతూ కావాల్సినన్ని విరాళాలు ఇస్తూ ప్రతిగా తమ ప్రభుత్వ ఏర్పాటు జరిగినప్పుడు ప్రతిఫలాలు పొందుతారు. కానీ బలహీన సామాజిక వర్గం మద్దతుతో విశారదన్ మహారాజ్ స్థాపించిన ధర్మసమాజ్ పార్టీ ఒక సామాజిక విప్లవానికి ఊపిరి ఊదింది. బలహీన, బలమైన సామాజిక వర్గాల ఓటర్లు అధికశాతం ముందే తమ నిర్ణయం ముందే తీసుకుంటారు. కానీ దాదాపు 50శాతం జనాభా కలిగిన వెనుకబడిన తరగతులకు చెందిన బిసీల ఓట్లే ఏ పార్టీకి పగ్గాల అప్పచెప్పాలో నిర్ణయిస్తాయి. ఇందుకు కారణాలులేకపోలేదు. తెలంగాణలో 144కులాలను బిసీలుగా గుర్తించారు. బిసీల కేంద్రంగా ఏ పార్టీ నిలదొక్కుకోలేకపోవడం ఒక కారణమైతే, బిసి కుల సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు తలొక పార్టీకి వత్తాసు పలకడం మరో కారణం.చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు లేకపోవడం, వారి మధ్య ఐక్యత లేకపోవడంవల్ల రాజ్యాధికారంలో వాటా సంపాదించలేకపోయినా, వారి ఆధిపత్యం మాత్రం ఇప్పటికీ ఏం చేతుల్లోనే ఉంది. ఎన్టీఆర్ హయాంలో బిసిలు టిడిపికి వెన్నుముకగా నిలిచారు. ఆ హయాంలో బిసీలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు,సంక్షేమ పథకాల్లో సింహభాగం బిసిలకు దక్కేది.తెలంగాణ ఉద్యమంలో భాగంగా బిసిలు టిడిపి నుండి టిఆర్ఎవైస్ వైపు తిరిగారు.కానీ గత తొమ్మిదేళ్లలో బిసిలు పొందిన ప్రతిఫలం లేకపోగా స్థానికసంస్థల్లో రిజర్వేషన్లు 33శాతం నుండి 23శాతం తగ్గించారు. అంటే బిసిలకు రాజకీయ అవకాశాలు తగ్గినట్లే అని చెప్పాలి. బిసిలకు సంక్షేమ పథకాలు కూడా అంతంత మాత్రంగానే ఉండడంతో ఈ వర్గంలో బిఆర్ఎస్ అలియాస్ టిఆర్ఎస్‌పై వ్యతిరేకత ఏర్పడింది. అది గమనించిన ఆ పార్టీ ప్రధాన నాయకుడు ఎన్నికల ముందు బిసి బంధుపథకం తెరపైకి తెచ్చారు. అదేవిధంగా మొన్నటి వరకు బిజెపి కూడా బిసిలను ఆకర్షించే విధమైన హామీలు ఇవ్వడంతో పాటు సంస్థాగతంగా పార్టీ పదవులలో బిసిలకు పెద్దపీటవేశారు. కానీ మొన్న రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి బండిసంజయ్ తప్పించడాన్ని బిజెపి పార్టీ బిసిలను అవమానపరిచారు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా బిసి డిక్లరేషన్, బిసిల జనగణ చేస్తామంటూ 50 శాతం సీట్లు బిసిలకు కేటాయిస్తామని ప్రజల్లోకి వెళ్లబోతున్నారు. ఇందుకు కారణం లేకపోలేదు. కొన్ని పార్టీలవల్ల బలహీన సామాజికవర్గాల ప్రజల ఓట్లు చీలడం అనివార్యం.కాబట్టి 66శాతం ఓట్లు కలిగిన బిసి సామాజిక వర్గం కీలకపాత్ర పోషించనుందనడంలో సందేహం లేదు. కాబట్టి ఏ పార్టీ బిసి ప్రజల మన్ననలు పొందుతుందో ఆ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం. రాజకీయ చైతన్యంలేని సామాజిక వర్గాలు ఆర్థిక పురోగతి సాధించడం కష్ట సాధ్యమైన పని అని ప్రజలు గుర్తించాలి. ●

# ప్రజావాక్కు



## రెగ్యులర్ టీచర్లను నియమించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వపాఠశాలల్లో భారీఎత్తున విద్యా సంస్కరణలు చేపడుతున్నప్పటికీ ప్రతీ సంవత్సరం విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. అంతేగాక ప్రాథమిక స్థాయిలో ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య పెరుగుతోంది. దీంతో ఉపాధ్యాయుల మీద ఒత్తిడి పెరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పాఠశాలల్లో పలు సింగిల్, డబుల్ టీచర్ స్కూళ్లు ఉన్నాయి. వీటిలో కేవలం ఒకరు లేదాఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉంటున్నారు.టీచర్లలో ఒకరులేదా ఇద్దరుసెలవు పెడితే ఆ ప్రభావం విద్యార్థులచదువుపై తీవ్రంగాపడుతోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు విద్యాసంస్కరణలకు తోడు మధ్యాహ్నభోజనం, ఇతర కార్యక్ర మాలకారణంగా టీచర్లు ఒత్తిడికి గురవుతున్నారు. మామూలు స్కూలులో అయితే ఒక టీచర్‌సెలవుపెట్టినా మరో టీచర్‌తో నడిస్తారు.కానీసింగిల్, డబుల్ టీచర్‌స్కూళ్లలో మాత్రంఇబ్బందులు తప్పడంలేదు.కావునపూర్తిగారెగ్యులర్ టీచర్లను నియమించాలి. లేకపోతే సియార్పిలను ఎంటిఎస్ టీచర్లుగా పూర్తిగా ఒకేస్కూలులో పూర్తికాలంపనిచేసేలా చూడాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు

## గుత్తేదారునిదే బాధ్యత?

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన లోపాలకు, జాప్యానికి గుత్తేదారుడే బాధ్యుడు!రాష్ట్రానిదే బాధ్యత అని కేంద్రం స్పష్టం చేసిన నేపథ్యంలో రివర్స్ టెండర్ ద్వారా నిర్మాణ బాధ్యతలు తీసుకున్న గుత్తేదారు జరిగిన జాప్యానికి, నాణ్యతా ప్రమాణాలు పాటించనందువలన జరిగిన నష్టానికి పూర్తి బాధ్యత గుత్తేదారునిదే. రాష్ట్రపాలకులు ఈవిషయంలో రాజీ పడకూడదు. పాలకులతప్పుడు నిర్ణయాలకు,గుత్తేదారుల వైఫల్యాలకు ప్రజలపై భారం పడకూడదు. ఇప్పటికే నాలుగు సంవత్సరాలుగా జరుగుతున్న జాప్యానికి నిర్మాణ వ్యయం పెరగడమే కాకుండా ప్రాజెక్టు ఫలితాలు పొందడంలోనూ పరోక్షంగా ఎంతో నష్టం జరుగుతున్నది. పాలకుల అనుభవరాహిత్యం, బాధ్యతారాహిత్యం వెరసి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరుజిల్లా

## మహిళలకు రక్షణ ఏది?

రాష్ట్రంలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు లైంగిక దాడులు,కిడ్నాప్‌లు, యాసిడ్‌దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా దళిత, గిరిజన బలహీన వర్గాలకుచెందిన మహిళలు ఎన్నోఅవమానాలకు గురవుతున్నారు.మరోవైపు పోలీసుసిబ్బందిలేక నేరాలను అదుపు చేయడం, నేరస్తులను పట్టుకొని శిక్షించడం కష్టమైపోతున్నది.

-ఎన్.స్వామి, నల్గొండజిల్లా

## అనాలోచిత విమర్శలు

రాష్ట్రంలో గ్రామ వాలంటీర్లపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన అనాలోచిత విమర్శలు బాధాకరం. నిరుద్యోగం విలయతాండవం చేస్తున్న ఈ రోజుల్లో యువత చాలీచాలని జీతాలతో గంపెడు చాకిరీ చేస్తున్నారు. వీరి పట్ల సానుభూతి చూపించాల్సిందిపోయి,వారు గ్రామంలో ఉన్న అవివాహిత యువత వివరాలను సంఘ విద్రోహశక్తులకు అందచేస్తున్నారని కొన్ని సందర్భాల్లో వారికిడ్నాపింగ్‌కు కూడా సహకరిస్తున్నారని అనాధారిత విమర్శలు చేయడం సహించరానివిషయం. అధికారపార్టీ విధానాలపై ఎన్ని విమర్శలు చేసినాపర్వాలేదు. కాని ఉద్యోగస్తులపై ఈ విధమైన ఆరోపణలు చేయడం బాధాకరం. ఈ రకమైన వ్యాఖ్యలు ఆయన అపరిపక్వతకు చిహ్నం. నిజానికి అత్తెసరు జీతాలతో రోజుకు పన్నెండు గంటలపాటు అవిశ్రాంతంగా గడపగడపకు వెళ్లి సేవలందిస్తున్న గ్రామ వాలంటీర్ల సేవల గురించి ఎంత చెప్పినా తక్కువే.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## వెకిలి వ్యాఖ్యలు సబబుకాదు!

కరవుచంద్రబాబు కవలపిల్లలు అని రాష్ట్రవ్యవసాయశాఖమంత్రి వ్యాఖ్యానించడం వారి అజ్ఞానాన్ని,అహంకారాన్ని తెలియచేస్తున్నది. వాస్తవానికి గత నాలుగు సంవత్సరాలుగా అతివృష్టి, అనావృష్టి, అకాలవర్షాలు,వరదలతో రైతాంగం ఎంతో నష్టపోయారు. అయినా వారికి అందిన సహాయం అరకొర మాత్రమే. ఈ సంవత్సరం రాష్ట్రంలో 26 జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి.ఇందుకు ఎవరిని నిందిస్తారు?కొంతమంది సోషల్ మీడియాలో ఇలాంటితుంటరి వ్యాఖ్యలుచేయడం చూస్తున్నాం. మంత్రులు కూడా చేష్టలుడిగి, బాధ్యతలు మరిచి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారు. రైతులు ప్రకృతి వైపరీత్యాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారు.వారిని ఆదుకునే ఆలోచనలు మాని నోటిదూల వ్యాఖ్యలు చేస్తే తగినమూల్యం చెల్లించుకోవాలి.

-ఉప్పలపాటిరాజా, ఏలూరుజిల్లా

## నకిలీ విత్తనాల భయం

రాష్ట్రంలో వాతావరణం చల్లబడింది.నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. పలుజిల్లాల్లో వర్షం కురుస్తోంది. వేసవిలోనే దుక్కులు దున్ని విత్తనాలు నాటేందుకు రైతన్నలు సిద్ధంగా ఉన్నారు. అదును చూసి నాటేవిత్తనాలు మొలకెత్తడం జరుగుతోంది.ఇప్పుడు అన్నదాతలకు నకిలీపత్తివిత్తనాల భయం మొదలైంది. రాష్ట్రవ్యాప్తంగా అన్నిజిల్లాల్లో పలు గ్రామాల్లో ఏజెంట్లద్వారా నకిలీ పత్తివిత్తనాలు అంటగట్టే ప్రయత్నాలు మొదలయ్యాయనే విమర్శలు వస్తూ ఉన్నాయి.

-కె.సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

# మానవుని తప్పిదమే విపత్తులకు మూలం

డి.జె మోహనరావు

ప్రకృతి నుండి ఆశించాలే తప్ప దానిని శాసించకూడదనేది అక్షర సత్యం. న్యూటన్ శాస్త్రవేత్త చెప్పిన చర్యకి ప్రతిచర్య ఉంటుందనే సూత్రం పర్యావరణానికి కూడా వర్తిస్తుందేమో అన్న సందేహం నిన్నటి ఉత్తర భారత రాష్ట్రాలలో చూస్తున్న భారీ వర్షాల కారణంగా వచ్చిన వరదల విలయాన్ని చూశాకా కలుగకమానదు. విపత్తులు రావడానికి మానవుడు ఆవరణానికి చేస్తున్న ద్రోహమే అని నిర్మొహమాటంగా చెప్పొచ్చు. మొన్నటి నుండి హిమాచల్‌ప్రదేశ్, హరియానా, పంజాబ్, ఢిల్లీ, జమ్మూకాశ్మీర్‌లలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నదులు పొంగిపొర్లుతున్నాయి. వరదలతోపాటుగా అక్కడక్కడ కొండ చరియలు విరిగిపడడం వలన ఉత్తరాది రాష్ట్రాలు అతలాకుతలమవుతున్నాయి. ఈ రాష్ట్రాలలో భారీ వర్షానికి కారణం రుతుపవనాలు, వీటికి తోడైన పశ్చిమ దిశ గాలులని భారతవాతావరణ శాఖ అధికారులు తెలిపారు. పశ్చిమ గాలులనేవి మధ్యధరా సముద్రంలో ఉద్భవించి మధ్య ఆసియా తూర్పు ప్రాంతంవైపు కదిలే అల్పపీడనం. దీని కారణంగా ఉత్తర భారతదేశ వాతావరణంలో మార్పులు వస్తాయి. జులైలో దేశం మొత్తం మీద కంటే 30 శాతం ఎక్కువ వాయువ్యంలో సాధారణం కంటే 52 శాతం ఎక్కువ వర్షపాతం నమోదైంది. హిమాచల్‌ప్రదేశ్‌లో సాధారణ వర్షపాతం 8 మిల్లీమీటర్లు. కానీ మొన్న 103.4 మిల్లీ మీటర్లు వర్షం పడింది. అదే రోజు రాత్రి ఎనిమిదిన్నర వరకు36 గంటల వ్యవధిలో ఢిల్లీలో రికార్డుస్థాయిలో 260 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. జులై నెల మొత్తం 195.8 మిల్లీమీటర్ల వర్షం కురియాల్సి ఉండగా రోజున్నరలోనే 30 శాతం ఎక్కువ నమోదయింది. 40 ఏళ్లలో జులై నెలలో ఒకే రోజు అత్యధిక వర్షం నమోదయిందని వాతావరణ శాఖ తెలిపింది. 1958 తరువాత జులై నెలలో ఇలా జరగడం ఇది మూడోసారి. హిమాచల్‌ప్రదేశ్‌లో ఈసారి సగటు వర్షపాతం కంటే 10 రెట్లు ఎక్కువ కురిసింది. గత యాభై యేళ్లలో తమ రాష్ట్రం ఇంత భారీ వర్షాలు చూడలేదని సాక్షాత్తు హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పడం అక్కడి ఘోర పరిస్థితికి నిలువుటద్దం. ఈ రాష్ట్రంలో చాలా వంతెనలు తెగిపడ్డాయి. కార్లు, జీపులు, లారీలు వరదల్లో కొట్టుకుపోయాయి. హిమాచల్‌ప్రదేశ్‌లో భుంతర్ వ్యాలీ వంతెన బియాస్‌నది



వరద ధాటికి కొట్టుకుపోయింది. ఎన్నో భవనాలు నేలమట్టమయ్యాయి. జలవిద్యుత్ కేంద్రాలు మూతపడ్డ కారణంగా కొన్ని గ్రామాలు చీకట్లో కొట్టుమిట్టాడుతున్నాయి. చాలా గ్రామాల ప్రజలకు తాగునీరు లేదు. ఆహారం లేదు. అత్యవసర రోగులకు వైద్యసదుపాయం లేదు. పదుల సంఖ్యలో ప్రాణాలు పోయాయి. వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. కోట్ల విలువైన ఆస్తినష్టం జరిగింది. జనజీవనం అస్తవ్యస్తం అయింది. ఉత్తరాఖండ్‌లోని జుమ్మగడ్ నదిపై వంతెన కూలిపోవడం వలన చాలా గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. గులార్ వద్ద కొండచరియలు విరిగిపడి గంగానదిలో జీపు పడి అందులో ప్రయాణిస్తున్న వారిలో ముగ్గురు చనిపోయారు. పోంచ్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు ఆర్మీ జవానులు ఆకస్మిక వరదల్లో కొట్టుకుపోయారు. ఎంతో మంది వరదల్లో చిక్కుకున్నారు. జమ్మూశ్రీనగర్ జాతీయరహదారిపై కొండచరియలు విరిగిపడడంతో ఎంతో మంది అమర్నాథ్ యాత్రికులు మార్గమధ్యంలో చిక్కుకున్నారు. ఢిల్లీలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. యమునా, బియాస్ నదులతో చాలా నదులు పొంగిపొర్లుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు వీధుల నుండి నీటిని పారద్రోలేందుకు అనేక ప్రాంతాలలో పంపులను ఉపయోగించారు. నివాసితులు మెకాళ్లలోతు నీటిలో కొట్టుమిట్లాడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో పాఠశాలలకు సెలవు నిచ్చారు. మనదేశ భూభాగంలో సుమారు 30 శాతం వరదలకు గురవుతుంది. దేశంలో వరద ముప్పున్న 50 మిలియన్ హెక్టార్ల భూమిలో 24.9 శాతం ఉత్తరప్రదేశ్, 15 శాతం బీహార్ రాష్ట్రాల్లోనే ఉంది. గంగా, బ్రహ్మపుత్ర, సింధు, ద్వీపకల్ప నదీ పరివాహక ప్రాంతాలలో ఎక్కువ వరదలు వస్తాయి. ఈ వరదల వలన ప్రతియేటా సుమారు 1464 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. 86,288పశువులు మరణిస్తున్నాయి. ఈ వరదలు రావడానికి వాతావరణ మార్పులు, అటవీ నిర్మూలన, పట్టణీకరణలలో భాగంగా లోతట్టు పంటభూములను నివాస స్థలాలుగా మార్చడం, మైనింగ్ మొదలగు మానవ కార్యకలాపాలు ముఖ్యభూమికను పోషిస్తాయి. ఇంకా రోడ్డు, కరకట్టలు, రైల్వే మార్గాలు, కాలువలు మొదలైనవి నదుల స్వేచ్ఛా ప్రవాహాన్ని అడ్డుకోవడం వరదలకు కారణమవుతున్నాయి. వీటిని నివారించడానికి పర్యావరణ కాలుష్యం లేకుండా చూసుకోవాలి. అడవులను కాపాడుకోవాలి. పట్టణాల్లో వర్షం నీరు సాఫీగా పోయేటట్లు ప్రణాళికలు రూపొందించాలి. ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి. పర్యావరణానికి హాని కలిగించరాదు. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పరిశ్రమల్లో స్థానికులకే 75శాతం ఉద్యోగాలు

## : విజయసాయిరెడ్డి

**అమరావతి, జూలై 12, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని రకాల పరిశ్రమల్లో 75శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో సిఎం జగన్ పునరుద్ఘాటించారని రాజ్యసభ సభ్యుడు , వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్‌మీడియా వేదికగా బుధవారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. స్థానిక యువతకు పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో తీసుకున్న ఈ నిర్ణయం ప్రైవేట్ సహా అన్ని రకాల పరిశ్రమల్లో సమర్థంగా అమలు కావాలని సిఎం ఆదేశించారని అన్నారు.. అలాగేకలెక్టర్లు ఈ అంశాన్ని పర్యవేక్షిస్తూ 6 నెలలుగా ఒకసారి నివేదిక ఇవ్వాలని ఆయన ఆదేశించారని అన్నారు. రూ.13,295 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు కానున్న వివిధరకాల పరిశ్రమల్లో 10,181 ఉద్యోగాల కల్పనకు ఎస్ఐపిబీ ఆమోదం తెలిపిందన్నారు. 2వేల గ్రామాల్లో ఆధునిక పద్ధతిలో భూముల రీ సర్వే పూర్తి ఆధునిక పద్ధతిలో భూముల రీసర్వే తొలిదశలో 2వేల గ్రామాల్లో రీసర్వే పూర్తయినట్టు తెలిపారు. దేశంలోనే ప్రపథమంగా ఆ గ్రామాలకు డిజిటల్ రికార్డులు చేసినట్టు తెలిపారు. అక్షాంశ, రేఖాంశాలతో సహా రైతుల భూములకు హద్దులు నిర్ధారించి అక్రమ పద్ధతుల్లో మార్చలేని విధంగా డిజిటల్ రికార్డులు తయారుచేసినట్టు తెలిపారు.

### అందరికీ న్యాయం జరిగేలా చూస్తా:

ప్రతిపక్షంలో ఉన్నపుడు పార్టీ కోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు అధికారంలోకి వచ్చిన



తర్వాత సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పదవులు ఇచ్చి అవకాశాలు కల్పించారని విజయసాయిరెడ్డి అన్నారు. వివిధ నియోజకవర్గాల్లో పదవులు రాని ఒకరిద్దరి నాయకులకు కూడ న్యాయం జరిగేలా పార్టీ చర్యలు తీసుకుంటుందని అన్నారు. తాడేపల్లిలోని కేంద్ర పార్టీ కార్యాలయంలో బుధవారం ఎంపి అయోధ్య రామిరెడ్డి నేతృత్వంలో కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు చెందిన నాయకులతోజరిగిన సమావేశంలో ఈ విషయం స్పష్టం చేశారు. అనంతరం వైకాపా కేంద్ర కార్యాలయంలో బుదవారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, ప్రజలను కలుసుకుని వారి నుంచి వినతులు స్వీకరించారు.

# యూనివర్సిటీ అధ్యాపకుల ఉద్యోగ విరమణ వయస్సు పెంపుపై హర్షం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై12, ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని ప్రభుత్వ యూనివర్సిటీల్లో పనిచేస్తున్న రెగ్యులర్ అధ్యాపకులకు ఉద్యోగ విరమణ వయస్సు 62ఏళ్ళ నుంచి 65ఏళ్ళకు పెంచుతూ ఏపి మంత్రి మండలి నిర్ణయంపై ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉద్యోగ సంఘం వికాస అధ్యక్షుడు టి.అనీల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కావూరి శ్రీనివాసరావులు హర్షం వ్యక్తంచేశారు. అధ్యాపకుల మాదిరిగానే బోదనేతర సిబ్బందికి కూడా ఉద్యోగ విరమణ వయస్సును 60ఏళ్ళ నుంచి 62ఏళ్ళకు పెంచాలని కోరారు. రాష్ట్రంలో అనేక ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ విరమణ వయస్సు పెంపును అమలుచేస్తున్నారని ఇదే విధానం యూనివర్సిటీల్లోని రెగ్యులర్ బోదనేతర సిబ్బందికి కూడా వరి ్తంవచేయాలని విన్నవించారు. ఈవిషయంపై ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించి యూనివర్సిటీల్లో పనిచేస్తున్న బోదనేతర సిబ్బందికి కూడా అమలుచేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాల్లో రాష్ట్రం సుభిక్షంగా ఉందని పేర్కొన్నారు. ఉద్యోగులు, వ్యాపారులు, కార్మికులు, కర్షకులకు ఉత్తమ పాలన అందుతుందని కొనియాడారు.


# వైకాపా సర్కార్ వైఫల్యాలతో రాష్ట్ర భవిష్యత్తు అంధకారం

**గుంటూరు, జూలై 12, ప్రభాతవార్త :**

అన్నీరంగాల్లో వైసీపీ సర్కార్ ఘోరవైఫల్యాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోనికి నెటి ్టవేయబడిందని భారతరాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్

**-పడకేసిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు --అభివృద్ధి ఊసేలేని వైకాపా పాలన**
**-బిఆర్ఎస్ ఏపి అధ్యక్షులు డాక్టర్ తోట ధ్వజం**

విమర్శించారు.బుధవారం తిరుపతి జిల్లాకు చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నేత ఆర్కాట్ కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు.ఈ సందర్భంగా డాక్టర్ తోట మాట్లాడుతూ సీఎం జగన్ తాము అధికారంలోనికి రాగానే 2022నాటిక ి పోలవరం నిర్మాణం పూర్తిచేసి జాతికి అంకిత మిస్తామని ప్రగల్భాలు పలికారని దుయ్యబటా ్టరు.సీఎం జగన్ పలు మార్లు



ఢిల్లీకి ప్రదక్షిణలు చేస్తున్నా ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులు కేంద్రం నుండి సాధించడంలో ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు.మూడు రాజధానుల పేరుతో వైకాపా పాలకులు మోసగిస్తూ ప్రజల్ని గందరగోళానికి గురిచేస్తున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు.ఓ వైపు కేసిఆర్ నేతృత్వంలోని తెలంగాణా రాష్ట్రం అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి సాధిసు ్తంటే ఏపి ప్రభుత్వం ప్రజల నెత్తిన లక్షలాది రూపాయల అప్పులు రుద్దుతుందని ఆరోపించారు.ప్రజల విశ్వాసం కోల్పోయిన వైకాపా సర్కార్‌ను రానున్న కాలంలో ప్రజలు గద్దె దింపేందుకు సిద్దంగా ఉన్నారని స్పష్టం చేశారు.తొలుత తిరుపతికి చెందిన లోక్‌సత్తా పార్టీ జనరల్ సెక్రటరీ కల్లూరి బాలసుబ్రహ్మణ్యం,బెల్లంకొండ సురేష్‌బాబు,తాడేపల్లి గూడెంకు చెందిన కొప్పిశెట్టి దుర్గాప్రసాద్ సహా పలు జిల్లాలకి చెందిన నాయకులు,కార్యకర్తలు,బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.

# యువగళం పాదయాత్ర చరిత్రపుటల్లో నిలిచిపోతుంది

**గుంటూరు క్రైమ్, జూలై 12, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలను వెలికితీస్తూ కులాలు మతాల మధ్య అనుసంధానాన్ని పెంచుతూ రాష్ట్ర భవిష్యత్తుపై ప్రజలకు భరోసా ఇస్తూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముందుకు సాగుతోందని తెదేపా సీనియర్ నాయకులు,మరియు ఆంధ్ర రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ నిమ్మల శేషయ్య అన్నారు.రాష్ట్ర భవిష్యత్తు కోసం నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఈ రోజుతో 2వేల కిలోమీటర్లకు చేరుకున్న సందర్భంగా హర్షం వ్యక్తంచేసి ఆయన మాట్లాడుతూ లోకేష్ యువగళం పాదయాత్ర దిగ్విజయంగా 2000కిలోమీటర్లు పూర్తిచేసుకొని ముందుకు సాగిపోతుందన్నారు.పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారని,ఏపికి 40వేల పరిశ్రమలు తెచ్చి,6లక్షల మందికి ఉద్యోగాలు



కల్పించారని గుర్తుచేశారు.జగన్ కరెంట్ చార్జీలు 9సార్లు,ఆర్టీసీ చార్జీలు 3సార్లు పెంచారన్నారు.నిత్యావసరాలు,పెట్రోల్,గ్యాస్ ధరలు సెంచరీలు దాటుతున్నాయని ఆయన విమర్శించారు.జగన్ ఏలుబడిలో పంట పెట్టుబడులు రెట్టింపు అయ్యాయని,దేశంలో ఏపి..రైతుల ఆత్మహత్యల్లో 2వస్థానం,కౌలు రైతుల ఆత్మహత్యల్లో 3వ స్థానంలో ఉందన్నారు.రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు మారాలంటే 2024లో తెలుగుదేశం పార్టీని అధికారంలోనికి తీసుకొచ్చి చం ద్రబాబుని ముఖ్యమంత్రి ని చేసుకోవాల్సిన అవసరం ఉందని,దాని కోసం అందరూ సైనికుల్లా కృషిచేయాలని డాక్టర్ నిమ్మల శేషయ్య పిలుపునిచ్చారు.

# గుంటూరు వార్త

# పరిటాల చెరువులో వజ్రాల వేట

**కంచికచర్ల, జూలై12, ప్రభాతవార్త:** కంచికచర్లమండలం పరిటాల చెరువు, పరిసరప్రాంతాల్లో తొలకరి వర్షం మొదలైన దగ్గర నుంచి వజ్రాల కోసం అన్వేషణ సాగుతోంది.. కంచికచర్ల పరిసరప్రాంత ప్రజలతోపాటు, గుంటూరు, నెల్లూరు. తూర్పుగోదావరి , మదిర, ఖమ్మం ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చిన వజ్రాల కోసం అన్వేషిస్తూ తమ



అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. గతంలో పరిటాల చెరువు ప్రాంతంలో అత్యంత విలువైన వజ్రాలు లభించాయని ఇక్కడ ప్రజల విశ్వాసం.

# టోల్‌గేట్ వసూలు తప్ప కొండవీడు కోటకు చేసిందేమి లేదు

**..కోట అభివృద్ధిపై ప్రభుత్వానికి..మంత్రికి ప్రత్తిపాటి సెల్ఫీ ఛాలెంజ్**

**యడ్లపాడు, జులై 12, ప్రభాతవార్త :**
కొండవీడు అగడ్తను మింగేసిన మంత్రి రజని 20కోట్లు దోపిడికి పాల్పడ్డారని మాజీ మ ంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. కొండవీడు కోట అభివృద్ధి పనులపై వైకాపా ప్రభుత్వానికి, స్థానిక మంత్రికి ప్రత్తిపాటి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. పుట్టకోట వద్ద మట్టి తవ్వకాలు, కొండవీడు కోట నగరవనం, ఘాట్ రోడ్డు శిలాఫలకాల వద్ద ప్రత్తిపాటి సెల్ఫీ దిగారు. కొండవీడు కోటపై లక్ష్మీనరసింహస్వామి, శివాలయా లను ప్రత్తిపాటి దర్శించుకున్నారు. అనంతరం వెదుళ్ల, ముత్యాలమ్మ చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని అమరావతి ప్రాంతంలో ప్రపంచ పర్యాటక కేంద్రం ఉండాలనే దూర దృష్టితో తెదేపా హయాంలో 90కోట్లతో కొండవీడు కోటను అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. చంద్రబాబు ప్రత్యేక దృష్టితో కొండవీడు కోట ఘాట్ రోడ్డు, నగరవనం అభివృద్ధి చేసినట్లు తెలిపారు. వైకాపా పాలనలో కోటపై చెత్త డబ్బాలు తప్ప మరేమి కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. వైకాపా ప్రభుత్వం 4.3ఏళ్లలో మంత్రి రజని అధికారులతో కలిసి ఐదుసార్లు కోటకు వచ్చి సోషల్ మిడియాలో హడావుడి చేశారే తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. గతంలో ఏర్పాటుచేసిన శిలాఫలకాలను ధ్వంసం చేయడం తప్ప మరేమి చేయలేదన్నారు. లక్ష్మీనరసింహస్వామి అలయం, శివాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశామని, విగ్రహాలను కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. కనీసం విగ్రహాలను కూడా ప్రతిష్ఠించలేకపోయారని అరోపించారు. కోటపై 20కోట్ల అభివృద్ధి పనులకు చంద్రబాబు జీవో కూడా జారీ చేశారని,



కొండవీడు కోట ఘాట్ రోడ్డు వద్ద సెల్ఫీ దిగిన మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

అపనులను కూడా పూర్తిచేయలేకపోయారని విమర్శించారు. తెదేపా హయాంలో వివాదరహిత స్థలంలో విద్యుత్ ఉపకేంద్రం మంజూరు చేసి శంకుస్థాపన కూడా చేశామని, ఉద్దేశపూర్వకంగా కావాలనే అస్థలాన్ని కాదని మరో చోటుకు మార్చి వివాదం చేశారన్నారు. కోటపై విద్యుత్ సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన మూడు ట్రాన్స్ ఫార్మర్లను, దీపాలను కూడా తీసుకెళ్లారని, అమ్ముకోవడానికి అవకాశం ఉన్న ప్రతి దాన్ని తీసుకెళ్లి విక్రయించారని అగ్రహం వ్యక్తచేశారు. కోట అభివృద్ధికి స్థానిక మంత్రి చేసింది ఏమీ లేకపోయినా టోల్ గేట్ పెట్టి పది రూపాయల రుసుము వసూలు చేసుకుంటున్నారని అన్నారు. ప్రపంచ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉన్న కొండవీడు కోటపై పూర్తిగా నిర్లక్ష్యం చేశారని అన్నారు. కోటకు అభివృద్ధి చేయకపోగా కొండవీడు అగర్తను మింగేసి 20కోట్లు దోపిడికి పాల్పడ్డారని అరోపించారు. మేం అభివృద్ధిచేసి శిలాఫలకాలు వేసుకుంటే వాటిని కూడా ధ్వంసం చేశారని, రేపు తెదేపా వచ్చాక వైకాపా వేయించుకున్న శిలాఫలకాలు ఉంటాయా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. గతంలో ఎప్పుడూ శిలాఫలకాలు ధ్వంసం చేయలేదని, ఎప్పుడూ లేని విధంగా దుష్ట సంప్రదాయం తీసుకొచ్చారని వ్యాఖ్యానించారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో తన హయాంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్దంగా ఉన్నానని, మీ పాలనలో చేసిన అభివృద్ధిపై చర్చకు వచ్చే ధైర్యముందా అని ప్రశ్నించారు. కోటపై చెక్‌డ్యాం మంజూరు చేయించానని, అదిపూర్తిఅయి ఉంటే ఈ ప్రాంతమంతా భూగర్భజలాలు పెరిగేవని, పర్యాటకుల కోసం బోటు షికారు ఏర్పాటు చేసి పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలనుకున్నామని తెలిపారు. మండలంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, కనీసం యడ్లపాడు, ఫిరంగిపురం రోడ్డు కూడా వేయలేరా అని ప్రశ్నించారు. రోడ్లు కూడా వేయించలేని వారికి పదవులు ఎందుకని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ, మండల, గ్రామస్థాయినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విఐటీ-ఏపీ, ఐఎస్‌డీసీ(యూకే) మధ్య అవగాహనా ఒప్పందం

**గుంటూరు ,జూలై12, ప్రభాతవార్త:** విఐటీ ఏపీ స్కూల్ ఆఫ్ బిజినెస్(వీఎస్‌బీ), విశ్వవిద్యాలయం, ఐఎస్‌డీసీ మధ్య మంగళవారం అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు. వీఐటీ ఏపీలో డిజిజల్ మార్కెటింగ్ స్పెషలైజేషన్‌ను అభ్యసిస్తున్న బీబీఏ విద్యార్థులకు డిజిటల్ మార్కెటింగ్‌లో ప్రపంచవ్యాప్తంగా గుర్తించి పొందిన ఐఎస్‌డీసీ సర్టిఫికేట్‌ను అందిస్తుంది. బీకామ్(ఫైనాన్స్) విద్యార్థులకు ఏసీసీఏ ఫౌండేషనల్ లెవల్ సర్టిఫికేషన్ కొరకు అన్ని పేపర్స్ మినహాయింపుతో పాటు



ప్రొఫెషనల్ సర్టిఫికేషన్ అవసరమైన 9 పేపర్లలో మినహింపుతో కేవలం 4 పేపర్స్ పూర్తి చేస్తే ఏసీసీఏ ప్రొఫెషన్‌ల్ సర్టిఫికేషన్ పొందే వీలు కలుగుతుంది. వీఐటీ ఏపీ వైస్ ఛాన్సలర్ ఎస్వీ కోటారెడ్డి మాట్లాడుతూ వీఐటీ ఏపీ విశ్వవిద్యాలయంలోని విద్యార్థులకు పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా ప్రొఫెషనల్ సర్టిఫికెట్స్‌ను అందించడంలో వీఎస్‌బీ చేస్తున్న కృషిని అభినందించాలన్నారు. ఐఎస్‌డీసీ సౌత్ జోనల్ హెడ్ రాజేష్ పూనియా మాట్లాడుతూ డిజిటల్ మార్కెటింగ్, ఫిన్‌టెక్ రంగాలలో ఐఎస్‌డీసీ సర్టిఫికేట్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. వీఎస్‌బీ డీన్ శాంతకుమారి మాట్లాడుతూ ప్రస్తుత బిజినెస్ అనలిటిక్స్ సర్టిఫికేషన్ నుంచి డిజిటల్ మార్కెటింగ్, ఫిన్‌టెక్ స్పెషలైజేషన్ వంటి ఇతర డొమైన్‌లకు సర్టిఫికేషన్స్ విస్తరించినందుకు ఐఎస్‌డీసీ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఎస్‌బీ అసోసియేటివ్ డీన్ రాఘవేంద్ర, అఖిల్ అగర్వాల్, అరుణ్‌కుమార్ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర గజదొంగ అరెస్టు

**గుంటూరు క్రైమ్, జూలై 12, ప్రభాతవార్త :** రెండు వేర్వేరు దొంగతనాల కేసుల్లో బంగారు ఆభరణాలను దొంగిలించి పోలీసుల కళ్ళు కప్పి తప్పించుకు తిరుగుతున్న అంతర్ రాష్ట్ర గజదొంగను ఎట్టకేలకు

**-రెండు వేర్వేరు దొంగతనాల కేసుల్లో భారీగా బంగారు ఆభరణాలు స్వాధీనం**
**-విలువ రూ.50,00,000**
**--ఎస్పీ చేతుల మీదుగా రివార్డును అందుకున్న కొత్తపేట సీఐ అన్వర్‌భాష**

గుంటూరు కొత్తపేట పోలీసులు అరెస్టు చేశారు.ఈ మేరకు గుంటూరు ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ ముద్దాయి వివరాలను వెల్లడించారు.వివరాల మేరకు వేటపాలెం గ్రామం,ప్రకాశం జిల్లాకు చెందిన మిక్కిల వంశీకృష్ణ అను ముద్దాయి శ్రీసాయి హర్ష అపార్ట్‌మెంట్ ఎల్‌బి నగర్,హైదరాబాద్‌లో నివాసం ఉంటూ గతంలో 10వ తరగతి చదువుతున్న సమయంలో తన తండ్రి కొట్టినందున ఇంటినుండి అలిగి హైదరాబాద్ వెళ్ళిపోయి అక్కడ చిన్నచిన్న పనులు చేసుకుంటూ జీవించి,చెడు వ్యసనాలకు అలవాటై వాటికోసం దొంగతనం చేయాలని నిర్ణయించుకొని 2008లో మొదటగా హైదరాబాద్ ,సైబరాబాద్ లోని తాళం వేసిన ఇంటిలో దొంగతనం చేసి బంగారం దొంగిలించినట్లు,ఆ కేసులో





సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు.జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత హైదరాబాద్ చుట్టుప్రక్కల ఏరియాల్లో సుమారు 77కిపైగా దొంగతనాలు చేసినట్లు,ఆ తర్వాత అక్కడ పోలీస్ నిఘా ఎక్కువ అవడంతో గుంటూరు,విజయవాడకు వచ్చి ధనికులు నివశించే ఏరియాల్లో రెక్కి చేసుకొని తాళం వేసి దొంగతనానికి అనుకూలంగా ఉన్న ఇళ్ళను ఎంచుకొని దాని మెయిన్ డోర్‌కు ఉన్న తాళం పగులగొట్టి ఇంట్లోకి వెళ్ళి బీరువా తాళం పగలగొట్టి అందులో ఉన్న బంగారు వస్తువులను దొంగిలించుకొని పోయేవాడు.అలా దొంగిలించిన బంగారాన్ని అక్కడక్కడ షాపుల్లో బసా ్టండ్,రైల్వే స్టేషన్ల వద్ద ప్రయాణీకులకు అమ్ముతుంటాడు,పోలీస్ నిఘా ఎక్కువగా ఉన్నందున దొంగతనాలు కొన్నాళ్ళు ఆపి ఒక కారు కొనుక్కొని బాడుగలు తొలుతూ ఈ క్రమంలో విజయవాడకు ప్రయాణీకులను కారులో తీసుకొచ్చి దింపిన తర్వాత ఈనెల గుంటూరు,.కొత్తపేట వడ్డూరివారి వీధిలో ఒక ఇంట్లో దొంగిలించిన బంగారాన్ని స్థానిక లాలాపేటలోని బంగారం దుకాణంలో అమ్మటానికి వెళుతుండగా కొత్తపేట పోలీసులు వాహన తనిఖీల్లో పట్టుకొనడమైంది. ముద్దాయి నేర ఒప్పందం మేరకు 2021 మార్చి నెలలో గుంటూరు,కొత్తపేట గుంటూర వారితోటలో ఒక ఇంట్లో చేసిన దొంగతనం చేసినట్లుగా ఒప్పుకోవడంతో కొత ్తపేట సీఐ అన్వర్ భాషా ముద్దాయి నుంచి రూ.5లక్షల విలువచేసే బంగారు ఆభరణాలను స్వాధీనం పరుచుకొని కేసు నమోదుచేశారు.ఈ కేసులో తన ప్రతిభను కనబరిచిన కొత్తపేట పోలీస్‌స్టేషన్ సీఐ అన్వర్‌భాషాకు,సిబ్బందికి ఎస్పీ అభినందించి,ప్రశంసాపత్రాలను అందజేశారు.

## నీరు పారేదెల....
# పంటలు పండేదెలా!

**పొన్నూరు,జూలై 12,ప్రభాతవార్త:**
తమది రైతు పక్షపాతి ప్రభుత్వం....రైతన్నలకు ప్రభుత్వం అండగా ఉంటుంది....రైతే రాజు...వ్యవసాయాన్ని పండుగలా చేస్తాం....వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం....పదే పదే ఎమ్మెల్యే నుంచి ముఖ్యమంత్రి వరకు, మండలస్థాయి అధికారి నుంచి ఉన్నతాధికారుల వరకు నిత్యం చెప్తున్న మాటలే.

**-వ్యవసాయ సీజన్ వచ్చినా పట్టించుకోని అధికారులు**
**-తూటికాడతో పూడిపోయిన పంట కాలువలు**
**-ఆందోళనలో రైతన్నలు**



వారు చెప్పే మాటలు కాగితాలకే పరిమితమవుతున్నాయి కానీ ఆచరణలో ఎక్కడా అమలు కావడంలేదనే విమర్శలు రైతన్నల నుంచి వినిపిస్తోంది. వ్యవసాయ సీజన్ నాటికి రైతులకు అవసరమైన సాగునీరు, విత్తనాలు, ఎరువులు తదితరాలను అందజేస్తామని చెప్తున్న ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయకపోవడాన్ని రైతన్నలు తప్పుపడుతున్నారు. వేసవి కాలం పూర్తయి వర్షాకాలం వచ్చినా ఎక్కడా సాగునీటి కాలువలకు మరమ్మత్తులు చేసిన దాఖలాలు లేవు. దీంతో కాలువలన్నీ తూడికాడ, గుర్రపు డెక్కాకుతో నిండి, నీరు పారుదలకు అవకాశం లేకుండా పూడిపోయి ఉన్నాయి. నిడుబ్రోలు, వడ్డిముక్కల, జడవల్లి, మాచవరం గ్రామాల పరిధిలో సుమారు 4,600ఎకరాలు వరిసాగు చేస్తుంటారు. ఈ పంటకు సాగునీటి కాలువలపై ఆధాపడి మాత్రమే వ్యవసాయం చేస్తారు. ఈ పంట సాగుకు అలవల చానల్ నుంచి నీటిని విడుదల చేయాల్సి ఉంది. అయితే ఈ కాలువ పూర్తిగా పూడిపోయి నీరు పారుదల కాకుండా పోయింది. సీజన్ ప్రారంభమైనా కాలువలకు మరమ్మత్తులు చేయకపోవడంతో పంటలు సక్రమంగా పండుతాయా..?లేదా..? నష్టాలను చవిచూడాల్సి వస్తుందా..? అనే అనుమానం రైతుల్లో కలుగుతుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు స్పందించి సాగునీరు పారుదలకు ఆటంకం కలుగకుండా కాలువలను శుభ్రం చేసి సాగునీరు అందించాలని రైతన్నలు కోరుతున్నారు.

# కల్వర్టుతో పొంచి ఉన్న ప్రమాదం

**సత్తెనపల్లి, జూలై 12 ప్రభాతవార్త :** పట్టణంలోని వడ్డవల్లి ఆంజనేయస్వామి దేవాలయం తర్వాత వచ్చే గచ్చుబాయి సెంటర్ వద్ద ఉన్న కల్వర్టు ప్రమాదకరంగా మారింది. ఆ రోడ్డులో చువ్వ లు బయటకు రావడంతో కల్వర్టు నుండి వెళ్ళేందుకు ద్విచక్ర వాహన దారులు, పాదాచారు లు భయాందోళ నకు గురవుతు న్నారు. వర్షాకాలం కావడంతో మరింత ఇబ్బందిగా ఆ రహదారి మారింది. బయట పడిన చువ్వలు ఎటువంటి ప్రమాదానికి దారితీస్తాయోనని ప్రజలు భయాం దోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్క రించాలని ప్రజలు కోరారు.



# ఘనంగా ఆజాదికా అమృత మహోత్సవ్



**పొన్నూరు, జూలై 12, ప్రభాతవార్త:** ఆజాదికా అమృత మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్య సమరయోధులను, వారి కుటుంబ సభ్యులను సత్కరించుకోవడం వారికి ఇచ్చే గౌరవమని భారతీయ స్టేట్ బ్యాంక్, పొన్నూరుశాఖ మేనేజర్ మురళీకృష్ణ అన్నారు. పట్టణంలోని పాత పొన్నూరుకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ఎమ్మెల్యే పుట్లా సుబ్బయ్య కుమార్తె పుట్లా దేవల్యమ్మను బుధవారం బ్యాంకు అధికారులు, సిబ్బంది ఆమె స్వగృహంలో సత్కరించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులను, వారి వారసులను సన్మానించాలని ఆజాదికా అమృత మహోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల సేవలు ప్రస్తుత భావితరాలకు ఒక సందేశాన్ని ఇచ్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. తద్వారా దేశభక్తి, సేవా గుణం అలవడతాయన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులతోపాటు పుట్లా జైపాల్, పుట్లా గోపాలరావు, పుట్లా సంపత్, డక్కుమళ్ళ భూషణం, పుట్లా రాజీవ్, పాల్గొన్నారు.

# 14న రోడ్డు విస్తరణపై అవగాహనా సదస్సు

**పొన్నూరు, జూలై 12, ప్రభాతవార్త:** పట్టణంలోని జీబిసి రోడ్డు విస్తరణ కార్యక్రమానికి సంబంధించి వ్యాపారస్తులు, నివాసితులతో ఈ నెల 14వ తేదీ ఉదయం 10గంటలకు అవగాహనా సదస్సు నిర్వహిస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ సిఎంఎ నయీం అహ్మద్ చెప్పారు. అందుకు సంబంధించి పట్టణంలోని 137మందికి సచివాలయాల ప్లానింగ్ కార్యదర్శులు నోటీసులు అందజేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న 30అడుగుల రోడ్డును 60అడుగులుగా విస్తరింపచేసి, ఆధునీకరించేందుకు ప్రణాళికలను రూపొందించినట్లు చెప్పారు. ఇందుకు సంబంధించిన పనులను కూడా త్వరలో ప్రారంభించాల్సి ఉందన్నారు. శుక్రవారం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగే అవగాహనా సదస్సుకు హాజరుకావాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పాల్గొంటారని చెప్పారు.



# 19న జిల్లా స్థాయి చెస్ సెలక్షన్స్

**పొన్నూరు, జూలై 12, ప్రభాతవార్త:** ఈ నెల 19వ తేదీన పట్టణంలోని వివేక ఒలింపియాడ్ క్యాంపస్‌లో జిల్లా స్థాయి సెలక్షన్స్ నిర్వహిస్తున్న టోర్నమెంట్ కన్వీనర్ షేక్ బాజి బాష బుధవారం తెలిపారు. స్థానిక వివేక పాస్టర్ స్కూల్ వద్ద అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ పోటీలకు వివేక ఫాస్టర్ స్కూల్ యాజమాన్యం సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. బ్లిడ్జి, ర్యాపిడ్ కేటగిరిలలో ఈ సెలక్షన్స్ జరుగుతాయన్నారు. రెండు కేటగిరిలలో ఇద్దరు చొప్పున నలుగురిని ఎంపిక చేసి జిల్లాస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఎంపికైనవారు ఈ నెల 22వ తేదీన పశ్చిమగోదావరి జిల్లా, భీమవరంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని చెప్పారు. క్రీడాకారులు 19న ఉదయం 9గంటల లోపు పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. వివేకా ఫాస్టర్ స్కూల్ డైరెక్టర్ ఉప్పల సుకుమార్ మాట్లాడుతూ చదరంగంలో క్రీడాకారులు ఎక్కువ మంది పాల్గొని జిల్లాస్థాయికి ఎంపికయ్యేందుకు శక్తిసామర్థ్యాలను చాటుకోవాలని కోరారు. సమావేశంలో కోచ్ గంగరాజు మురళీకృష్ణ ఉన్నారు.



# నిరుపేద ముస్లింలకు అంజుమన్ కమిటి సేవలు

**పొన్నూరు, జూలై 12, ప్రభాతవార్త:** నిరుపేద ముస్లింలకు సేవలందించడమే లక్ష్యంగా అంజుమన్ కమిటి పనిచేస్తోందని ఆ కమిటి అధ్యక్షుడు షేక్ మహ్మద్(మాము) చెప్పారు. ఒకటో వార్డుకు చెందిన ఒక నిరుపేద కుటుంబానికి ఆ కుటంబానికి చెందిన కుమార్తె వివాహానికి బీరువాను బహూకరించారు. నిరుపేద ముస్లిం కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకొంటామని మాము చెప్పారు. కార్యక్రమంలో కోశాధికారి షేక్ కరీముల్లా, డైరెక్టర్లు షేక్ హుస్సేన్, సయ్యద్ జిలాని, మెమన్ బాష, షేక్ షకీల్, పఠాన్ హబీబుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశ్రీశ్రీ దండి స్వామి విష్ణుసాన్నిధ్యం చేరారు

**తెనాలి, జులై 12, ప్రభాత వార్త :** అష్టలక్ష్మీ పీఠం వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ దండి స్వామిజీ (83)వయోభారంతో బుధవారం తుదిశ్వాస విడిచారు. స్థానిక కొత్తపేటలో అష్టలక్ష్మీ పీఠాన్ని ఏర్పాటు చేసి 1995లో అష్టలక్ష్మీ దేవాలయ నిర్మాణానికి సిద్ధమైన స్వామిజీ 1998లో అష్టలక్ష్మీ ఆలయంలో పూజలను ప్రారంభించారు. కుమార్ పంప్స్ అధినేత కొత్తసుబ్రమణ్యం ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసి ఆలయ అభివృద్ధి కోసం విశేస కృషి చేసిన స్వామిజీ అనేక మంది భక్తులకు ప్రీతిపాత్రుడు. కాగా ఆలయంలో నిర్వహించే విశేష కార్యక్రమాలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల సాదుపుంగవులను, పీఠాధిపతులను ఈ ప్రాంతానికి పిలిపించి వారి ద్వారా ఆధ్యాత్మిక సేవలను విశేషంగా నిర్వహించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇటీవలే ఆలయ శిఖర సందర్భంగా తెనాలిలో వివిధ ప్రాంతాల పీఠాధిపతులకు సాధు పుంగవులను స్వాగతించి వారి ద్వారా ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యత కల్పించారు. దండిస్వామి విష్ణుసాన్నిధ్యం చేరాడన్న వార్త తెలియడంతో అనేక ప్రాంతాల్లోని ఆయన శిష్య బృందం తెనాలి చేరుకుని తమ ప్రగాడ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కాగా గురువారం ఉదయం ప్రత్యేక పూజల అనంతరం స్వామిజీ అంతిమ యాత్ర నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చక స్వామి ఎన్.ఎస్.చక్రవర్తి మీడియాకు తెలిపారు.



# యువగళం సంఘీభావ పాదయాత్రకు అనూహ్య స్పందన

**తెనాలి, జులై 12, ప్రభాత వార్త :**

తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా లోకేష్‌బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర 2వేల కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని పట్టణంలో బుధవారం గాంధీచౌక్ నుండి బిసి కాలనీ వరకు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారథ్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున సంఘీభావ ర్యాలీని కొనసాగించారు.



అనంతరం బిసి కాలనీలో వార్డు కౌన్సిలర్ అడుసుమల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న యువత భవితకు గ్యారెంటీ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎకరువుపెట్టారు. అదే విధంగా స్థానిక ప్రజాప్రతినిధి అనుసరించే పలు అంశాలను ప్రస్తావిస్తూ రానున్న రోజుల్లో నేటి పాలకులు చేసే అవినీతికి లెక్క చెప్పుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఖుద్దూస్, రావిసూర్యకిరణ్‌తేజ, బిసి సంఘ నాయకులు గిరిగణేష్, ఎస్సీ సెల్ నాయకులు కంచర్ల ఏడుకొండలు, మాజీ వైస్ ఛైర్మన్ మాదల కోటేశ్వరరావు, పెండ్యాల వెంకట్రావు, బీమవరపు సాంబిరెడ్డి, సాయిబాబు, గుమ్మడి ప్రసాద్, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# వైకుంఠపురంలో చేతివాటం చూపిన ఉద్యోగిని సస్పెండ్

**తెనాలి, జులై 12, ప్రభాత వార్త :**

స్థానిక శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో బుధవారం హుండీల లెక్కింపు నిర్వహించిన క్రమంలో ఆలయానికి చెందిన ఉద్యోగి తన చేతి వాటం చూపించి దొరికిపోవడంతో ఈవో తిమ్మానాయుడు సదరు ఉద్యోగిని సస్పెండ్ చేశారు. వివరాల్లోకి వెళితే దేవాలయంలో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న నిర్మలారాణి హుండీల లెక్కింపులో పాల్గొని బంగారు నగలు వేరు చేసే క్రమంలో ఒక ఉంగరాన్ని ఆమె వెలుకు తొడుగుతుండగా తోటి సిబ్బంది చూసి ఈ విషయాన్ని ఈవో తిమ్మానాయుడు ఫిర్యాదు చేశారు. సూపర్‌వైజర్ నిర్మలా రాణిపై విచారణ జరిగిన తిమ్మానాయుడు వాస్తవాన్ని గుర్తించి ఉంగరాన్ని దొంగలించినట్లుగా నిర్ధారించి నిర్మాలారాణిని సస్పెండ్ చేశారు. గతంలో కూడా పెదకాకాని దేవాలయంలో ఇటువంటి సంఘటనకు పాల్పడి అక్కడ కూడా సస్పెండ్ అయిన చరిత్ర నిర్మలారాణికి ఉందని ఆ తరువాత వైకుంఠపురం దేవస్థానంలో పోస్టింగ్ వేయడంతో ఇక్కడ కూడా మరోసారి చేతివాటం చూపించి దొరికిపోవడం తద్వారా సస్పెండ్ కావడం జరిగింది.

## పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే

# సంగం డెయిరి లక్ష్యం

**- ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**



**పొన్నూరు, జూలై 12, ప్రభాతవార్త:** పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే లక్ష్యంగా సంగం డెయిరీ పనిచేస్తోందని సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి సంగం డెయిరీలో బుధవారం డివిసి అభయ పథకం కింద లబ్దిదారులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ సంగం డెయిరీ పాలు సరఫరా చేస్తున్న పాల ఉత్పత్తిదారుల సంక్షేమం కోసం సంగం డెయిరీ విశేషంగా కృషి చేస్తోందన్నారు. డివిసి అభయ పథకం పాల ఉత్పిత్తిదారులకు ఒక అభయ హస్తం లాంటిదన్నారు. సంగం డెయిరీ పాలు పోస్తూ మరణిస్తే వారికి ఆర్థిక సహాయం అందించేందుకు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. పాలు పోస్తున్న వ్యక్తులు మరణిస్తే రూ.50వేలు, 5-10సంవత్సరాలు పాలు పోసినట్లయితే అదనంగా మరో రూ.10వేలు, పది సంవత్సరాలు పైబడి పాలు పోస్తున్నట్లయితే అదనంగా మరో రూ.15వేలు అందజేయడం జరుగుతుందన్నారు. మృతుడి దహన సంస్కారాలు, మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేలు అందజేస్తున్నామన్నారు. ఇటీవల కాలంలో మరణించిన మోపర్తి డేవిడ్(గోళ్ళమూడిపాడు), పాలపర్తి వెంకటేశ్వరరావు(గుడివాడ), చిట్టినేని రాధాకృష్ణమూర్తి(మోతడక), కుర్రా సాంబశివరావు(పెదరావూరు), జోగి సాంబయ్య(క్రాప) కుటుంబ సభ్యులకు నరేంద్రకుమార్ చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగం డెయిరీ పాలకమండలి సభ్యులు బొర్రు రామారావు, శాఖమూరి వెంకటేశ్వరరావు, గుత్తికొండ లక్ష్మీజ్ఞానానంద భగవాన్, కంచర్ల శివరామయ్య, డెయిరీ జనరల్ మేనేజర్ కొల్లి వెంకటేశ్వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# జనసేనాని చిత్రపటానికి పాలాభిషేకం

**తెనాలి, జులై 12, ప్రభాత వార్త :** గోదావరి జిల్లాలో వారాహి యాత్ర సందర్భంగా జగన్ ప్రభుత్వంలో పని చేస్తున్న వాలంటీర్లను కించే పరిచే విధంగా జనసేనాని పవన్‌కళ్యాణ్ మాట్లాడారంటూ గత రెండు రోజులుగా వాలంటీర్లు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో తెనాలిలో పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మను మంగళవారం రాత్రి 10గంటల సమయంలో దగ్ధం చేయడాన్ని నిరశిస్తూ బుధవారం జనసైనికులు, వీర మహిళలు తమ ఆందోళనను వినూత్న రీతిలో వ్యక్తం చేశారు. కొత్తపేటలోని పార్టీ కార్యాలయం నుండి మార్కెట్ వంతెన వరకు ర్యాలీగా వెళ్ళిన జనసైనికులు, వీర మహిళలు జగన్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ నినాదాలు చేశారు. అదే విధంగా మార్కెట్ వంతెన వద్ద వైసిపి ప్రభుత్వంలోని పలువురు నాయకుల చిత్రపటాలకు పసుపునీళ్ళు చల్లి జోడుదెబ్బలు కొట్టారు. పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన ప్రదేశంలో పసుపు నీళ్ళతో ప్రక్షాళన చేసి పవన్‌కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చిత్రపటాన్ని జోడుతో కొట్టడాన్ని, కాళ్ళతో తొక్కడాన్ని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయడంతో పోలీసులకు జనసేన నాయకులకు వీర మహిళలకు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మ తగలబెడుతున్నపుడు పోలీసు అన్నలు మీరెక్కడున్నారో చెప్పాలంటూ నినాదాలు చేశారు. తమ నాయకుడు పవన్‌కళ్యాణ్ వాలంటీరు వ్యవస్థను తప్పుపట్టలేదని, వాలంటీరు ముసుగులో ఎంతో మంది ఎన్నో అరాచకాలు విధ్వంసాలు, లైంగీక వేదింపుకుల పాల్పడిన ఉదంతాలను దృష్టిలో ఉంచుకుని ప్రశ్నించారని ఇందుకు తమ వద్ద పూర్తి ఆధారాలున్నాయని, వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తెచ్చే తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ విషయంలో అధికార పక్షం ఆగడాలకు పాల్పడితే ప్రతిగా తాము కూడా అదే పందాలో సమాధానం చెబుతామంటూ హెచ్చరించారు. జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బండారు రవికాంత్, తోటకూర వెంకట రమణరావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మహ్మద్ ఇస్మాయిల్ బేగ్, కొల్లిపర మండల అధ్యక్షులు యర్రు వెంకయ్యానాయుడు, మాజీ కౌన్సిలర్లు షేక్ జాకీర్ హుస్సేన్, హరిదాసు గౌరీశంకర్, వల్లెం మురళి, ఎంపిటిసిలు అమ్మిశెట్టి హరికృష్ణ, తిన్నలూరి విజయలక్ష్మీ, పసుపులేటి వెంకట నరసమ్మ, వీర మహిళలు వెలవెల నాగలక్ష్మీ, కొల్లిపర రజనీ, బొప్పన లక్ష్మీ, ఎస్.వెంకటేశ్వరి, తదితర జనసేన కార్యకర్తలు, వివిధ గ్రామాల నుండి పవన్‌కళ్యాణ్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# జైన్ సాధువు హత్య కేసులో నిందుతులను కఠినంగా శిక్షించాలి

**తెనాలి, జులై 12, ప్రభాత వార్త :** కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో శత్రుదేశాన్ని ప్రేమించే కొందరు ముష్కరులు ఆ దేశ జెండాలను ఎగురవేశారని వారి హింసాయుత దోరణితో పరోపకారిగా ఉండే జైన్ సాదువును అత్యంత కిరాతంగా హత్య చేసి పోలీసులకు దొరికిపోయిన దోషులను కఠినంగా శిక్షించాలంటూ జిల్లా బిజెపి అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ హిందూ ఐక్యవేదిక సభ్యులు జైన్ సంఘీయులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట జైన్ సంఘీయులు, హిందూ ఐక్యవేదిక సభ్యుల ఆధ్వర్యంలో కర్ణాటకలో జైన్ సాదువు కామకుమార్ నందీమహారాజ్ అత్యంత కిరాతకంగా హత్యగావింపబడటాన్ని నిరశిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జైన్ సంఘీయులు మాట్లాడుతూ అహింస పరమధర్మంగా జైన్ ముని కామకుమార్ నందీమహారాజ్ ఆశ్రమాన్ని ఏర్పాటు చేసుకుని పరోపకార సేవలు చేస్తుంటే అదే ప్రాంతంలోనే హస్సన్, ఆలీ అనే ముష్కరులు జైన్ సాదువును అపహరించి అత్యంత కిరాతరంగా హత్యచేయడమే కాక, ఆ దేహాన్ని ముక్కలు ముక్కలుగా నరికి నదిలో పారవేయడం ఆశ్రమాన్ని తగలబెట్టం అత్యంత పాశవిక చర్య అని ఈ విషయంలో దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కూడా జైన్ సాదవులు ఆశ్రమాలు ఉన్నాయని వారికి ప్రభుత్వ పరంగా ఇటువంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా తగు రక్షణ కల్పించాలన్నారు. జిల్లా బిజెపి అద్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే, పక్కదేశంపైప్రేమ చూపించే కొంత మంది ముష్కర్లు పాశవిక దాడులకు తెగబడటం ప్రజలు గమనించాలన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇలాంటి దుర్ఘటనలే హిందూ సమాజం చూడాల్సి ఉంటుందని దీన్ని ప్రతి ఘటించేందుకు అందరిని సమదృష్టిలో చూసే బిజెపి ప్రభుత్వం మోదీ నాయకత్వంలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారి కృష్ణమూర్తికి జైన్ సంఘీయులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అమృతలాల్, కుశల్‌లాల్‌జైన్, ప్రకాష్‌కుమార్, రతన్‌చందు, పింట్టు, అమన్, దినేష్, విక్రమ్, రమేష్, అశోక్, టి.అనంతాచార్యులు, అంబటి మారుతీరామ్, బిజెపి యువమోర్చ జిల్లా అధ్యక్షులు మైలా హరికృష్ణ, పట్టణ పార్టీ అద్యక్షులు మంచాల రత్నరాజు, అన్నవరపు వేణు, డాక్టర్ జార్జి, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో సచివాలయాల ఏర్పాటుతో లక్షలాది మందికి ఉపాధి

**కొల్లిపర, జూలై 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సచివాలయాల ఏర్పాటుతో లక్షలాది మందికి ఉపాధి కల్పించటమే కాక ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు నేరుగా అందజేసిన ఘనత ముఖ్యమంత్రికి జగన్మోహన్‌రెడ్డికి దక్కిందని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని శివలూరులో రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులతో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ప్రజల జీవణ ప్రమాణాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకున్న ప్రభుత్వం నేటి ప్రభుత్వం అన్నారు. తదనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శివలూరు గ్రామంలో నిర్వహించారు. ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని..కుటుంబాల వారీగా పొందిన లబ్ధిని ఇంటింటికీ వెళ్ళి వివరించారు. ఈ సందర్భంలో గ్రామస్తులు కొందరు సిసి రోడ్లు వేయించాలని..డ్రైనేజీ ఏర్పాటు చేయాలని శివకుమార్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం కుల మతాలను చూడకుండా..పార్టీలకు అతీతంగా శివలూరులో రూ.9 కోట్ల 92 లక్షల 39 వేలు సంక్షేమం అందించామన్నారు. ప్రజలు చెప్పిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి, సర్పంచ్‌లు బొంతు వేణుగోపాలరెడ్డి, నాగపుణ్యేశ్వరరావు, ఈఓపిఆర్‌డి పూర్ణశంకరరావు, మండల ఉపాధ్యక్షుడు బొల్లిముంత పోతురాజు, అద్దంకి బోసుబాబు, ఎంపీటీసీ సభ్యులు కారుమంచి పృధ్వికుమార్, మర్రెడ్డి మాధవి, శ్రీలత, వైసీపీ కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి, కొల్లిపర గ్రామపార్టీ అధ్యక్షుడు భీమవరపు శివకోటిరెడ్డి, తూములూరు సొసైటీ అధ్యక్షుడు ఈమని హరికోటిరెడ్డి, తూములూరు ఉప సర్పంచ్ మర్రెడ్డి బ్రహ్మారెడ్డి, నాయకులు అడపా నారాయణరెడ్డి, భీమవరపు సంజీవరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు సుజాత, పచ్చవ రమేష్, పిల్లి గంగాధరరావు, పల్లె మధు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# పొంతన లేని పాలకుల మాటలు ప్రశ్నిస్తే దాడులకు సిద్ధం

**టిడిపి బిసి సెల్ నాయకులు గిరిగణేష్**

**తెనాలి, జులై 12, ప్రభాత వార్త :**

పురపాలక సంఘ పరిధిలో 15వ వార్డులో జరిగిన అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే శివకుమార్ ఓ విధంగా చెబితే ఆ వార్డు కౌన్సిలర్, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ మరో విధంగా చెబుతారని అభివృద్ధి విషయంలో ఎవరి మాట నిజమని పౌరుడిగా తెలుసుకునే వారి పట్ల దాడులకు తెగబడతారని,



ఇదేమి సంస్కృతి ఈ పాలకులది అంటూ టిడిపి బిసి సెల్ నాయకులు గిరిగణేష్ పాలకుల తీరును ఎద్దేవ చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుదవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గిరి గణేష్ మాట్లాడుతూ 15వ వార్డు పౌరుడిగా వార్డులో జరిగిన అభివృద్ధి విషయాలపై మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ గుంటూరు కోటేశ్వరరావును వివరణ కోరగా 15వ వార్డులో తనకు తెలిసి రూ.60లక్షలు అభివృద్ధి పనులు జరిగాయని సంక్షేమం చాలా మందికి అందించామని చెబుతుంటే ఎమ్మెల్యే శివకుమార్ 15వ వార్డులో రూ.3.40లక్షలు అభివృద్ధి, రూ.37కోట్ల13లక్షల61వేల 096లు సంక్షేమంగా ఇచ్చారని చెబుతున్నారని, ఈ విషయంపై మాజీ వైస్ ఛైర్మన్‌ను వివరణ కోరితే వ్యక్తిగత దూషణకు దిగడం పట్ల గిరిగణేష్ ఆవేదన వ్యక్తం చేశారు. పై అంశాలు తన ఫోన్‌లో రికార్డు అయిన తీరును మీడియాకు వినిపించారు. పొంతనలేని అంచనాలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తూ సంక్షేమం అభివృద్ధి పేరుతో ప్రజలను ఉద్దరిస్తున్నామని చెప్పుకోవడం ఇంకెంతో కాలం సాగదని రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మీ లెక్కల చిట్టాను బయటకు తీస్తామని గిరిగణేష్ అన్నారు. ఈ సమావేశంలో వాసిరెడ్డి సులోచన దుర్గ, దివి సత్య, గిరి ఆంజనేయులు, కఠెవరపు గిరి, చందు సాయి, మహేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జిడిసిసి బ్యాంక్ తెనాలి శాఖ మేనేజర్ పిన్నక శేషభాను మృతి

**తెనాలి, జులై 12, ప్రభాత వార్త :**

జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ తెనాలి శాఖ మేనేజర్ పిన్నక శేషభానురావు బుధవారం అనారోగ్య కారణంగా తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. వృత్తిపరంగా బ్యాంకు ఉద్యోగిగా ప్రవృత్తిపరంగా నాటక కళాకారుడుగా, సాహితీ వేత్తగా సుపరిచితుడైన శేషభానురావు మరణం సహచర ఉద్యోగులను పలువురు కళాకారులను కలచివేసింది. కాగా శేషభానురావు భౌతిక కాయానికి జిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ రాతంశెట్టి రామాంజనేయులు పూలదండలు వేసి నివాళి అర్పించారు. అదే విధంగా స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్, రేపల్లె మాజీ ఎమ్మెల్యే, జిడిసిసి బ్యాంక్ మాజీ ఛైర్మన్ ముమ్మనేని వెంకట సుబ్బయ్య, బ్యాంక్ అధికారులు సిఇఓ టి.కృష్ణవేణి, జిడిఎం వివిఎస్ పణి, కె.జయలక్ష్మీ, పి.డి.వి.డి.ప్రసాద్, పలువురు బ్యాంకు సిబ్బంది రాష్ట్ర యూనియన్ నాయకులు శేషభానురావు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. బ్యాంకుకు ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని వ్యక్తం చేశారు.



# మేడికొండూరు లో సర్వసభ్య సమావేశం

**మేడికొండూరు, జూలై 12, ప్రభాతవార్త :**

మేడికొండూరు మండల పరిషత్ కార్యాలయంలోగురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎండివో కుంచం ప్రభాకర్‌రావు తెలియజేశారు. మండల పరిధిలోని ఎంపీటిసీలు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు అవ్వాలని ఆయన కోరారు.

## కృష్ణా - ప్రకాశం జిల్లాల మధ్య క్రికెట్ పోటీలు



నరసరావుపేట, జూలై 12 ప్రభాతవార్త : స్థానిక ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్ నందు బుధవారం బాలుర అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు జరిగాయి. వివరాలను ఏపి క్రికెట్ కౌన్సిల్ అపెక్స్ సభ్యులు కె.వి.పురుషోత్తమరావు, గ్రౌండ్ ఇన్‌చార్జి ఎన్.సీతాపతిరావులు తెలియజేశారు. 19 సంవత్సరాలలోపు ఆంధ్రా సెంట్రల్ జోన్ మూడు రోజుల టెస్ట్ క్రికెట్ పోటీలు నిర్వహించారు. కృష్ణా - ప్రకాశం జిల్లాల మధ్య పోటీలు జరిగాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కృష్ణా జిల్లా జట్టు ఆట ముగిసే సమయానికి ఐదు వికెట్లు కోల్పోయి 233 పరుగులు చేసింది. ఆ జట్టులోని వరుణ్ సాత్విక్ 143 పరుగులు చేశారు. ప్రకాశం జిల్లా జట్టుకు చెందిన బాలాజీ 2 వికెట్లు సాధించారు.

## సుబ్బరాయశ్రేష్ఠికి ఘన నివాళి

**నరసరావుపేట, జూలై 12 ప్రభాతవార్త :** ఎస్ఎస్ఎన్ కళాశాల వ్యవస్థాపకులలో ఒకరైన నాగసరపు సుబ్బరాయశ్రేష్ఠి 66వ వర్ధంతి సందర్భంగా పలువురు ప్రముఖులు బుధవారం ఘనంగా నివాళులర్పించారు. కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయగుప్తా పాల్గొని మాట్లాడారు. పల్నాడు, రాయలసీమ ప్రాంతంలోని విద్యార్థులకు విద్యాదానం చేసి ఎందరో జీవితాలలో సుబ్బరాయగుప్తా వెలుగులు నింపారని తెలిపారు. అదే విధంగా అనేక దేవాలయాలను నిర్మించారని తెలియజేశారు. సేవ కార్యక్రమాలలోనూ ఆయన ఎల్లప్పుడు ముందుండేవారని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్, రూపేష్‌గుప్తా, రామ్‌దేవ్‌గుప్తా, పెనుగొండ వెంకటేశ్వరరావు, బత్తుల మురళి, రామ్మోహనరావు, ప్రిన్సిపాల్ సోము మల్లయ్య, సుధీర్ పాల్గొన్నారు.



## లింగంగుంట్ల సచివాలయంలో జగనన్న సురక్ష

**నరసరావుపేట, జూలై 12 ప్రభాతవార్త :** మండలంలోని లింగంగుంట్ల గ్రామ సచివాలయంలో బుధవారం జగనన్న సురక్ష సభను నిర్వహించారు. తహశీల్దార్ ఆర్.వి.రమణానాయక్, ఈవోపిఆర్‌డి విజయ్‌కుమార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వ్యవసాయశాఖ జేడి మురళి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పల్నాడు జిల్లా వ్యవసాయ రంగంలో ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. రైతులు ప్రభుత్వానికి సహకరించి పనిముట్లను వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందజేశారు. అనంతరం పంచాయితీ కార్యదర్శి కె.వి.శివప్రసాద్‌ను ఘనంగా అధికారులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డిజిటల్ విద్యపై ఉపాధ్యాయులకు శిక్షణ

**మాచర్ల, జూలై 12 ప్రభాతవార్త:** మండలంలోని అలుగురాజుపల్లిలో గల న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఎంఈవో వేముల నాగయ్య ఆధ్వర్యాన దాచేపల్లి, మాచర్ల మండలాల పరిధిలోని ఉపాధ్యాయులకు డిజిటల్ విద్యపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎంఈవో నాగయ్య మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమం రెండు రోజులపాటు ఉంటుందన్నారు. నూతన విద్యా విధానంలోని మార్పులను ఉపాధ్యాయులకు వివరించారు. బైజూస్ కంటెంట్‌పై వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ జగదీశ్వరరెడ్డి, రఫి తదితరులు పాల్గొన్నారు.



## రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి శోభారాణి

**కారంపూడి, జూలై 12 ప్రభాతవార్త:** ప్రాథమిక వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి శోభారాణి అన్నారు. బుధవారం మండలంలోని గాదెవారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు పూర్తి స్థాయిలో అందించాలన్నారు. సిబ్బంది వైద్యశాలలో అందుబాటులో ఉండాలని సూచించారు. పెదకొదమగుండ్ల గ్రామంలోని విలేజ్ హెల్త్ క్లీనిక్‌ను సందర్శించారు. ఆరోగ్య సిబ్బంది పనితీరును పరిశీలించారు. క్లీనిక్ ప్రభుత్వ స్కూల్ బిల్డింగ్ నుంచి అద్దె బిల్డింగ్‌లోకి మార్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఆంజనేయులు నాయక్, విజయ్‌కుమార్, సిబ్బంది కె విజయలక్ష్మి, ఎంఏ రసూల్, కె శ్రీనివాసరెడ్డి, ఇ శ్రీనివాసరావు, దేవి, పావని, శాంతకుమారి, వెంకటరత్నం, రజని తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న సురక్ష ద్వారా ప్రజల సమస్యలకు పరిష్కారం

### ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి

**కారంపూడి, జూలై 12 ప్రభాతవార్త:** జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పేటసన్నిగండ్ల గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామం నుంచి 394 అర్జీలు అందగా, వీటిలో ఆదాయం కోసం 175, కుల ధృవీకరణ పత్రాలకు 166 తదితర సమస్యల పరిష్కారాల కోసం అర్జీలు రావడంతో అధికారులు అర్జీలను పరిశీలించి వాటి పరిష్కారానికి లబ్ధిదారులకు అర్హత పత్రాలను మండల సచివాలయ కన్వీనర్ అల్లు వెంకటేశ్వరరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, డీటీ కీర్తి సుధా స్రవంతి, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం సర్పంచ్ నాగేంద్రం, వైసీపీ నేతలు గాడిపర్తి పూర్ణయ్య, ఉన్నం గిరి, మాచర్ల ఏడుకొండలు, మామిడి శేఖర్, బుల్లబ్బాయి తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్జిదారులకు ధృవపత్రాలు పంపిణీ

**నాదెండ్ల, జులై 12, ప్రభాతవార్త:** మండలంలోని తూబాడు గ్రామంలో బుధవారం జగనన ్న సురక్ష కార్యక్రమాన్ని గ్రామంలోని సచివాలయంలో నిర్వహించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో పలు ధృవపత్రాల కోరకు అర్జిదాఖలు చేసుకున్న అర్జిదారులకు దృవప త్రాలను అందచేశారు. ఈ కార్య క్రమంలో జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, ఎంపిపి తలతోటి రాణి, తహసిల్దార్ ఎవి రమణ, ఎంపిడిఓ షేక్ జాకీర్‌హుసే ్సన్ తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## తెదేపా కార్యాలయంలో బూత్‌లెవల్ ఏజెంట్ల సమావేశం

**చిలకలూరిపేట, జులై12, ప్రభాతవార్త:** కేంద్ర ఎన్నికల కమీషన్ ఆధ్వర్యంలో ఈనెల 21వతేదినుండి ఆగస్టు 30వ తేదీవరకు ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం జరుగుతుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం తన నివాసంలో నిర్వహించిన బూత్‌లెవల్ ఎజెంట్ల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి బూత్‌లెవల్ అధికారి తనకు కేటాయించిన బూత్ పరిధిలో ఇంటింటికి వెళ్లి తన ఓటర్ జాబితాలోని పేర్లు ఉన్నాయా లేదా ఎవరైన అక్కడినుంచి వెళ్లిపోయారా లేక చనిపోయారా, కొత్తగా అర్హులైన వారు ఉన్నారా అనేది నిర్ధారణ చేసే కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ఈ ప్రక్రియలో బూత్‌లెవల్ ఆఫీసర్‌తోపాటు బూత్ లెవల్ ఎజెంట్లు కూడా వెళ ్లవచ్చునని కమీషన్ సూచించినట్లు ప్రత్తిపాటి తెలిపారు. ఎజెంట్లు అప్రమత్తమై వారి బూత్ పరిధిలోని ఓటర్ల లిస్ట్‌లోని ఓటర్లను సరిచూసుకోవాలని ఆయన తెలిపారు. బిఎల్ఓ ఓటర్ లిస్ట్‌లోని మార్పుల సమాచారాన్ని బూత్ లెవల్ ఎజెంట్లకు ఇవ్వాలని కేంద్ర ఎన్నికల కమీషన్ ఆదేశించిందని కావున ఈ అవకాశాన్ని మన పార్టీ బూత్‌లెవల్ ఎజెంట్ మిత్రులు ఓటర్ లిస్ట్‌లో అక్రమాలకు తావులేకుండా ఈ కార్య క్రమంలో పాల్గొనాలని ప్రత్తిపాటి కోరారు. కార్యక్రమంలో టిడిపి బూత్‌లెవల్ ఏజెంట్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50మందికి అన్నదానం

**చిలకలూరిపేట, జులై12, ప్రభాతవార్త:** పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు అన్న క్యాంటిన్లలో బుధవారం పేదలకు, అనాధలకు, వలస కార్మికులకు, యాచకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంచి రుచికరమైన, పరిశుభ్రమైన భోజనాన్ని పంపిణీ చేశారు. బుధవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో రెండు క్యాంటిన్ల ద్వారా 950 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొమ్మినేని హరిబాబు, శొంఠినేని శేఖర్, జవ్వాజి బుచ్చిబాబు, తిరుమలశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని స్వచ్ఛందంగా తమ సేవలను అందించారు.



## చుక్కా రత్తమ్మ చిత్రపటానికి ఘననివాళి

**చిలకలూరిపేట, జులై12, ప్రభాతవార్త:** పట్టణంలోని ఈస్ట్ క్రిస్టియన్‌పేటకు చెందిన చుక్కా డేవిడ్ సతీమణి చుక్కా రత్తమ్మ ఆదరణ కూడికకు శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ హాజరై రత్తమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. రాజశేఖర్‌తోపాటు పార్టీ నాయకులు గేరా లింకన్, ఎవియం సుభాని, సాతులూరి కోటి, అత్తులూరి షరీఫ్, దార్ల ఏలియా, పేర్ల శరత్‌చంద్, నిడమానూరి హనుమంతురావు, రావూరి దాసు, అన్నలదాసు శ్యాంపాల్ పాల్గొని నివాళులు అర్పించారు.



## గుర్రం అనంత రాములమ్మ భౌతికకాయానికి ఘననివాళి

**నాదెండ్ల, జులై12, ప్రభాతవార్త:** మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామానికి చెందిన గుర్రం ఉపేంద్ర మాతృమూర్తి అనంత రాములమ్మ బుధవారం మృతి చెందారు. కాగా విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యుడు, కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ బుధవారం అమీన్‌సాహెబ్ పాలెం గ్రామంలోని గుర్రం ఉపేంద్ర నివాసానికి వెళ్లి అనంత రాములమ్మ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కంజుల వీరారెడ్డి, గంటా మురళి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినికి ఆర్థిక సహాయం

**చిలకలూరిపేట, జులై12, ప్రభాతవార్త:** మండలంలోని కావూరు గ్రామానికి చెందిన పాతూరు రాధాకృష్ణమూర్తి మనవరాలు మల్లిపెద్ది యామని కాలేజీ ఫీజు నిమిత్తం బుధవారం నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ25వేలు ఆర్థిక సహాయాన్ని విద్యార్థినికి ఫౌండేషన సభ్యులు అందించారు. ఈ కార్యక్రమంలో కావూరు సీనియర్ టిడిపి నాయకులు కందుల శ్రీనివాసరావు, మాజీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి దగ్గుమల్లి సాంబశివరావు, కల్లూరి శ్రీరాములు, జిల్లా తెలుగు యువత కార్యదర్శి అబ్దుల్ మజీద్, అందెల శౌరి, పల్నాడు జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరి దార్ల రాజేష్, మండవ శ్రీనివాసరావు తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం

**చిలకలూరిపేట, జులై12, ప్రభాతవార్త:** పట్టణంలో భాష్యం ప్రవీణ్ ఆర్థిక సహాయంతో, నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 2 అన్న క్యాంటిన్లలో బుధవారం పేదలకు, అనాధలకు, వలస కార్మికులకు ఫౌండేషన్ సభ్యులు అన్నదానం నిర్వహించారు. ఎన్‌ఆర్‌టి సెంటర్ రైతు బజారు ఎదురుగా ఉన్న అన్న క్యాంటిన్‌లో, మరియు కళామందిర్ సెంటర్ అన్న క్యాంటిన్లలో బిసి నాయకులు పండు శ్రీను, ఎస్‌కె బాజీవలి, నాదెండ్ల మండల మైనార్టి సెల్ ఉపాధ్యక్షుడు కె వసంత్, చుండి సురేష్, దగ్గుమల్లి కోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ గాలం కోటేశ్వరరావు, కల్లూరి శ్రీరాములు, నాగబైరు శ్రీరామ్మూర్తి, అందెల శౌరి, దార్ల రాజేష్, పుల్లగూర సునీల్, పొన్నం రామాంజనేయులు తదితరులు పాల్గొని తమ అమూల్యమేన సేవలు అందించారు.



## ఆటో బోల్తా - వ్యక్తి మృతి

**నాదెండ్ల, జులై12, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాదెండ్లలో బుధవారం ఆటో బోలా ్త పడిన సంఘటన జరిగింది. ఈ సంఘటనలో గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మృతి చెందారు. ఒకరికి స్వల్ప గాయాలు అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన విప్పర్ల మోహన్‌రావు తల్లి ఇటీవల మరణించారు. ఆలయంలో నిద్ర చేసేందుకు విప్పర్ల మోహన్‌రావు అతని భార్య ప్రమీల చిలకలూరిపేటకు ఆటోలో బయలుదేరారు. ఆటో డ్రైవర్ అజాగ్రత్త కారణంగా ఆటో బోల్తా పడింది. ఈ సంఘటనలో తీవ్ర గాయాలైన మోహన్‌రావును ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా అక్కడ మృతిచెందారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## టమోటాలు మార్కెట్ ధర అదుపులోకి వచ్చేవరకు వినియోగదారులకు అందించాలి

**చిలకలూరిపేట, జులై12, ప్రభాతవార్త:** రైతుబజారులో సబ్సిడిధరకు అందించే టమోటాలు మారె ్కట్ ధర అదుపులోకి వచ్చేంతవరకు వినియోగదారులకు సబి ్సడిపై టమోటాలు విక్రయించాలని వినియోగదారులు కోరుతున్నారు. రోజు రోజుకు టమోటా ధర పెరిగిపోతున్న కారణంగా కిలో రూ10 నుంచి రూ150కి పెరిగిపోవడంతో పట్టణంలోని రైతు బజార్‌లో ఒక కిలో రూ 50 చొప్పున ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిన విషయం విదితమే కాగా సబ్సిడి ధరపై ఇచ్చే టమోటాలు కేవలం రెండు రోజులవరకే ఇచ్చి రైతుబజార్ అధికారులు చేతులెత్తేసారు. టమోటా ధరలు అదుపులోకి వచ్చే వరకు సబ్సిడిపై టమోటాలు అందించాలని వినియోగదారులు కోరుతున్నారు.



## నరసరావుపేటలో ఈ ఏడాది నుండే ప్రభుత్వ కళాశాల డిగ్రీ తరగతులు

**నరసరావుపేట, జూలై 12 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఈ ఏడాది నుండే డిగ్రీ కళాశాల తరగతులను ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పల్నాడు రోడ్డులోని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో డిగ్రీ తరగతులు 180 సీట్లతో ప్రారంభమవుతాయన్నారు. బిఏ, బిఎస్సీ, బికాం తదితర కోర్సులు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల శంకరభారతీపురం పాఠశాల ఆవరణలో కొనసాగుతుందన్నారు. అదే విధంగా రొంపిచర్లలో కేంద్రీయ విద్యాలయం తరగతులు ప్రారంభించే అనుమతుల కొరకు కృషి జరుగుతుందన్నారు. దీంతో పాటు సంతగుడిపాడులో వెటర్నరీ, పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేశామన్నారు. నరసరావుపేటలో పిజి సెంటర్‌కు సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలియజేశారు. జిల్లా కేంద్రంగా ఉన్న పట్టణంలో ఎల్‌కేజీ నుండి పిజీ వరకు పూర్తిగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యాబోధన జరిగేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేస్తున్నామన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే గోపిరెడ్డితో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమంతయ్య, కె.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నాబార్డు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నకరికల్లు, జూలై 12 ప్రభాతవార్త :** మండలంలోని శివాపురం తండా, ఉదయ్‌నగర్ కాలనీలలో బుధవారం నాబార్డు 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గ్రామంలో నాబార్డు ఆర్థిక సహాయంతో అవార్డు సంస్థ మాతోట ట్రైబల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌ను గిరిజన రైతులకు చేస్తున్నట్లు తెలిపారు. 60 మందికి 150 కేజీల వేప పిండి, వాన పాము ఎరువును ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏవో దేవదాసు, హార్టికల్చర్ ఆఫీసర్ నవీన్‌కుమార్, కోఆర్డినేటర్ పాల్గొన్నారు.



## డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**నరసరావుపేట టౌన్, జూలై 12 ప్రభాతవార్త :** ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ అంజిరెడ్డి సూపర్ స్పెషాలిటీ ఆధ్వర్యంలో మెగా గుండె ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ కె.శబరిగిరీష్ ఈ కార్యక్రమంలో పాల్గొని వైద్యసేవలను అందించారు. అదే విధంగా ప్రముఖ చిన్న పిల్లల హృదయ రోగ నిపుణులు డాక్టర్ రాజేష్‌బాబు వైద్య సేవలను అందించారు. 200 మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. 30 మందికి గుండెకు సంబంధించిన క్యాట్‌ల్యాబ్ ప్రొసీజర్స్ అవసరమని గుర్తించారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి వైద్య శిబిరానికి సహకరించిన వైద్యులకు, రోగులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కళావేదిక ఆధ్వర్యంలో లక్ష్మణరావు శతవర్ధంతి వేడుకలు

**రొంపిచర్ల, జూలై 12 ప్రభాతవార్త :** శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో తెలుగు సాహిత్య చారిత్రక పరిశోధన పితామహుడు కె.వి.లక్ష్మణరావు శతవర్ధంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. శ్రీ విద్యావికాసిని స్టడీ సరి ్కల్ నందు నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర సహాయక కార్యదర్శి గూండాల రాకేష్ అధ్యక్షత వహించి మాట్లాడారు. చరిత్ర పరిశోధనలు ఆయన పరిచయం చేశారన్నారు. ఉన్నత ప్రమాణాలతో చరిత్ర, విజ్ఞాన రచనలు తెలుగులో అందించారని తెలిపారు. జాతీయ కవి సమ్మేళనాలను కె.ప్రతాప్ ఆధ్వర్యంలో జరుగుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్.రహీం, కరిముల్లా, కరీష్మ, అమరలింగేశ్వరరావు, సంతాని పాల్గొన్నారు.

## ప్రజాస్వామిక వాదులపై కేసులను ఎత్తివేయాలని పీడీఎం కరపత్రం

**నరసరావుపేట టౌన్, జూలై 12 ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా ప్రజాస్వామిక వాదులపై పెట్టిన ఉపా కేసులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎం ఆధ్వర్యంలో కరపత్రాన్ని స్థానిక బస్టాండ్ సెంటర్‌లో బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు వై.వెంకటేశ్వరరావు, రామకృష్ణ, నల్లపాటి రామారావు, చిన్న తదితరులు మాట్లాడారు. ఉపా చట్టం పేరుతో కేసులు నమోదు చేసి పోలీసులు బెదిరింపులకు దిగుతున్నారని తెలిపారు. బిజెపి ఫాసిస్ట్ విధానాలను అవలంభిస్తుందని, పౌరహక్కులను కాల రాస్తుందన్నారు. ఇటువంటి నిబంధనల వలన ఉద్యమాలు మరింత తీవ్రతరం అవుతాయని తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 15న శనివారం విజయవాడలో ఆందోళన జరుగుతుందని ఈ సందర్భంగా పీడీఎం నాయకులు తెలియజేశారు.

## అధికారులకు టిడిపి వినతిపత్రం

**నరసరావుపేట, జూలై 12 ప్రభాతవార్త :** అధికారులకు ఓటర్ లిస్టులో అవకతవకలు ఉన్నాయని బుధవారం టిడిపి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఆర్డీవో ఎం.శేషిరెడ్డి, తహశీల్దార్ ఆర్.వి.రమణానాయక్, కమిషనర్ రామ్మోహన్‌లను ఈ సందర్భంగా వారు కలిసి వినతిపత్రాలు అందజేశారు. అనంతరం నాయకులు మెట్టు వెంకటేశ్వరరెడ్డి, విశ్వేశ్వరరావు, శేఖర్, నాగిరెడ్డి తదితరులు మాట్లాడారు. డబల్ ఎంట్రీలను, చనిపోయిన వారి ఓట్లను జాబితా నుండి తొలగించాలన్నారు. నకిలీ ఓట్లతో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుందన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలను అరికట్టాలన్నారు. ఒకే డోర్ నెంబర్‌లో పలు ఓట్లు ఉంటున్నాయన్నారు. తప్పులను సరిదిద్దాలని ఈ సందర్భంగా టిడిపి నాయకులు కోరారు.

## అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

**నరసరావుపేట, జూలై 12 ప్రభాతవార్త :** అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. బుధవారం అంగన్‌వాడీలు నిర్వహిస్తున్న ధర్నాకు ఆయన సంఘీభావం తెలియజేసి మాట్లాడారు. కుటుంబ జీవితాన్ని పణంగా పెట్టి బాలింతలకు, చిన్న పిల్లలకు అంగన్‌వాడీలు సేవలందిస్తున్నారని తెలిపారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పది గంటల పాటు విధులు నిర్వహించే వారి సమస్యలను పెద్ద మనస్సుతో ఆలోచించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అధికారులు క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలపై నివేదిక ఇవ్వాలన్నారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారు చేసేందుకు అంగన్‌వాడీలు చేస్తున్న కృషిని అభినందించారు. అంగన్‌వాడీల డిమాండ్ల సాధన కొరకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాధిక, కుమారి తదితరులు పాల్గొన్నారు.



## ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో వివిధ కోర్సులు

నరసరావుపేట, జూలై 12 ప్రభాతవార్త : ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం 2023-2024 విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్ విద్యతో పాటు వివిధ డిప్లమో కోర్సులు అందుబాటులో ఉన్నట్లు కళాశాల కార్యదర్శి షేక్.కరీమ్, డైరెక్టర్ షేక్.మస్తాన్‌షరీఫ్‌లు బుధవారం తెలియజేశారు. కళాశాలలో వారు మాట్లాడుతూ సివిల్, ఇసిఇ, మెకానికల్, కంప్యూటర్ డిప్లమో కోర్సులను అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. ఇంజనీరింగ్ విద్యార్థులతో పాటు డిప్లమో కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు నేరుగా ఉద్యోగ అవకాశాలకు సంబంధించి ప్లేస్‌మెంట్స్ జరుగుతున్నట్లు తెలియజేశారు.

## కృష్ణావేణిలో మహిళా సాధికారతపై సదస్సు

**నరసరావుపేట, జూలై 12 ప్రభాతవార్త :** కృష్ణావేణి డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారతపై సదస్సును బుధవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఏ దేశంలో స్త్రీలు గౌరవింపబడతారో ఆ సమాజం ఉన్నత విలువలతో ముందుకు వెళ్తుందన్నారు. జనాభాలో సగం ఉన్న మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారని తెలిపారు. కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీదేవి మాట్లాడుతూ ఆహార నియమాలు పాటించాలన్నారు. వ్యాయామం చేయాలన్నారు. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు. టి.సురేఖ మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ కోర్సులు, వాటిలో ఉద్యోగ అవకాశాలను వివరించారు.

# పార్టీలో చేరిన వారికి సముచితస్థానం

ఎమ్మెల్యే పీఆర్కే



**మాచర్ల, జూలై 12 ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైసీపీలో చేరుతున్న ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచితస్థానం కల్పిస్తామని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన పలువురు టీడీపీ నేతలు ఆ పార్టీని వీడి వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే పీఆర్కే వీరికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. పార్టీ అభివృద్ధికి శ్రమించిన వారికి తగిన గౌరవం దక్కుతుందన్నారు. ప్రతి సామాజికవర్గానికి రాజకీయంగా సముచిత స్థానం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పార్టీలో చేరిన వారిలో తోట పెద వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ఆంజనేయులు, శ్రీను, మహేష్, మురళి, సుబ్బారావు, బాల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# కోడెల శిలాఫలకం తొలగింపును ఖండించిన టిడిపి నాయకులు



**సత్తెనపల్లి, జూలై 12 ప్రభాతవార్త :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం నూతన భవనం నిర్మాణం సందర్భంగా కోడెల శివప్రసాదరావు విగ్రహాన్ని తొలగించడాన్ని టిడిపి నాయకులు బుధవారం ఖండించారు. నూతన భవన నిర్మాణం సందర్భంగా ఇటువంటి కార్యక్రమం చేయడం సరికాదన్నారు. శిలాఫలకాన్ని గౌరవ ప్రధమైన స్థానంలో ఉంచాలన్నారు. నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని టిడిపి నాయకులు సయ్యద్ పెద్ద కరిముల్లా, దివ్వెల శ్రీనివాసరావు, షేక్.మస్తాన్‌వలి, వెంకటేశ్వరరావు, రాంబో బుడే, ప్రసాద్, నరసింహారావు, వెంకటేష్‌లు పరిశీలించారు.

# గురుకుల పాఠశాలలో మిగిలిన సీట్లు పరిశీలన



**అమరావతి, జూలై 12 ప్రభాతవార్త :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల వివిధ తరగతులకు అడ్మిషన్లు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిఓ పద్మజ, ప్రిన్సిపాల్ ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ 15 బాలికల గురుకుల పాఠశాలకు మిగిలిపోయిన అడ్మిషన్లను బుధవారం పూర్తి చేస్తామన్నారు. 5వ తరగతి ప్రవేశానికి అధిక ప్రాధాన్యత ఇవ్వామని ఆమె తెలిపారు. వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం



**సత్తెనపల్లి, జూలై 12 ప్రభాతవార్త :** గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారంతో కూడిన అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ, పిడ్రిసాయిబాబా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు నెలకు ఒకసారి హెల్త్ చెకప్ చేయించుకునేందుకు హాస్పటల్‌కు వస్తారని ఆటువంటి వారికి అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. హెల్త్ విజిటర్ ప్రేమ్‌కుమారి మాట్లాడుతూ ప్రతి నెల 10వతేదీన వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇస్తామని తెలియజేశారు. గర్భిణీ స్త్రీలకు భోజనం వడ్డించడం సంతోషమని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధర్మ, వెలనాటి వెంకటేశ్వరరావు, గద్దం శంకరరావు, పెద్దింటి నాగేశ్వరరావు, కె.సుబ్బారావు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం

- మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మేకల హనుమంతరావు



**అమరావతి, జూలై 12 ప్రభాతవార్త :** అమరావతి గ్రామ పంచాయితీ కార్యాలయంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎంపీపీల సంఘం కన్వీనర్, అమరావతి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మేకల హనుమంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన టోకెన్లు జనరేట్ చేసుకున్న వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఇళ్ళ స్థలం లేకపోతే జగనన్న సురక్షలో దరఖాస్తు చేసుకున్న వారికి 90 రోజుల్లోగా ఇంటి పట్టా అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాబోయే ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా విజయం సాధిస్తారని, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మళ్ళీ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాధురి, మండల తహశీల్దార్ విజయశ్రీ, పలువురు నాయకులు, గ్రామ పెద్దలు, మండల అధికారులు, గ్రామ అధికారులు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, గృహసారథులు, గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ఉండి సంక్షేమం రాకుంటే అర్జీ పెట్టుకోండి

: నిమ్మ విజయసాగర్‌బాబు



**అమరావతి, జూలై 12 ప్రభాతవార్త :** గ్రామ సచివాలయం నందు బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంప్‌లో ఉప సర్పంచ్ నిమ్మ విజయసాగర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు అర్హులై, అందని వారు ఎవరైనా మిగిలిపోయి ఉంటే వెంటనే వారికి సంక్షేమం అందించడమే జగనన్న సురక్ష పథకం లక్ష్యమన్నారు. సురక్ష పథకంలో 11 రకాల ధృవీకరణ పత్రాలు ఉచితంగా ప్రభుత్వమే ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేశ్వరి, ఎంపీడీవో పి.మాధురి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద విద్యార్థికి లాప్టాప్ పంపిణీ



**పెదకూరపాడు, జూలై 12 ప్రభాతవార్త :** పెదకూరపాడు గ్రామానికి చెందిన షేక్.షైజులు కుమార్తె రేష్మ బిటెక్ విద్యాభ్యాసం కొనసాగించడానికి పడుతున్న ఇబ్బందులు, విద్యాభ్యాసానికి లాప్టాప్ ఆవశ్యకతను గుర్తించిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ సూచన, సహకారంతో లాప్టాప్‌ను అందించారు. ఈ లాప్టాప్‌ను నియోజకవర్గ యువత నాయకులు, లింగంగుంట్ల గ్రామస్తులు మేదరమెట్ల కౌశిక్, పెదకూరపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, మండల టిడిపి అధ్యక్షులు అర్తిమళ్ల రమేష్, నరసరావుపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ కార్యదర్శి గుడిపూడి చిన్నరాజు తదితరులు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఆదేశాల మేరకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో త్రిశక్తిపీఠం ఆలయ శాశ్వత ధర్మకర్త పొట్టి నాగమల్లేశ్వరరావు, బెల్లంకొండ రాంగోపాల్‌రావు, వడ్లమూడి అప్పారావు, మిటకంటి మోహన్, మస్తాన్‌షరీఫ్, అజీముల్లా, మాలాల్ రఫీ, షబ్బీర్, మధూ, జాకీర్, వెల్లలచెరువు సురేష్, జాగర్లమూడి రఘు తదితరులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రకు జన నీరాజనాలు



**క్రోసూరు, జూలై 12 ప్రభాతవార్త :** యువగళం పాదయాత్ర మొదలుపెట్టి 153 రోజులు పూర్తైన సందర్భంగా మండల కేంద్రమైన క్రోసూరు గ్రామంలో వట్టికుంట ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ జరిగింది. 2 వేల కిలో మీటర్ల పాదయాత్ర జరిగిన సందర్భంగా నాయకులు టపాసులు కాల్చడంతో పాటు అన్నదానం చేశారు. పార్టీ సీనియర్ నాయకులు కోంద్రు కాశయ్య, గోగిశెట్టి వెంకట్రావు, బండారు మైసూరు, కంచేటి నరసింహారావు, కొమ్మినేని సతీష్, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# సి.ఐ.ను కలిసిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు



**సత్తెనపల్లి, జూలై 12 ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణ సి.ఐ. శోభన్‌బాబును బుధవారం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆత్మకూరి వెంకట హరేరామ చెంచయ్య మర్యాదపూర ంగా కలిశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న వారికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఫేక్ మెడికల్ సర్టిఫికేట్‌తో సెలవులో వెళ్ళిన జిఎంసీ ఉద్యోగి

-అధికారుల విచారణలో బట్టబయలు

**గుంటూరు నగరపాలక సంస్థ, జూలై 12, ప్రభాతవార్త :**

నగరపాలక సంస్థలో విధులు నిర్వహించే ఉద్యోగులు అంకితభావం,జవాబుదారీ తనంతో విధులు నిర్వహించాలని కేటాయించిన విధుల్లో నిర్లక్ష్య వైఖరి కనబరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని నగర కమీషనర్ కీర్తి చేకూరి బుధవారం స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థలో టైపిస్ట్‌గా విధులు నిర్వహిస్తూ గత నెలలో రెవెన్యూ విభాగంలో ఏ2గా కేటాయించిన బాధ్యతలు స్వీకరించకుండా అధికారుల అనుమతి లేకుండా ఎల్ శ్రీదేవికి ఫేక్ మెడికల్ సర్టిఫికేట్‌తో దీర్ఘకాల సెలవులో వెళా ్ళరన్నారు.కేటాయించిన బాధ్యతలు తీసుకోకపోవడం,ఉన్నతాధికారులకు ఎటువంటి సమాచారం అందించక పోవడం వలన నగరపాలకసంస్థ ఆదాయ వనరులకు భంగం వాటిల్లిందన్నారు.నగరంలో గడువు ముగిసన ఆసీలు రెన్యూవల్ జాప్యం అవ్వడంపై ఇటీవల జరిగిన నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో కూడా చర్చకు వచ్చిందని,ఇందుకు కారణమైన శ్రీదేవి వ్యవహారశైలిపై అదనపు కమీషనర్ విచారణకు ఆదేశించి,సదరు మెడికల్ సర్టిఫికేట్లు తనిఖీ నిమిత్తం మెడికల్ బోర్డుకు పంపామన్నారు.మెడికల్ బోర్డు సదరు రిపోర్టులను పరిశీలించి ఫేక్ అని నివేదిక ఇచ్చిందన్నారు.కారా ్యలయాన్ని తప్పుదోవ పట్టించిన శ్రీదేవిపై ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీస్ రూల్స్-1991 ప్రకారం క్రమశిక్షణా చర్యల్లో భాగంగా చార్జిమెమో జారీ చేశామని,10రోజుల్లో రాతపూర్వకంగా సంజాయిషీ ఇవ్వాల్సి ఉంటుందన్నారు.

# కరెంట్‌షాక్‌తో డ్రైవర్ మృతి

**గుంటూరు క్రైమ్, జూలై 12, ప్రభాతవార్త :**

కరెంట్‌షాక్‌తో డ్రైవర్ మృతిచెందిన సంఘటన పట్టాభిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది.గుంటూరు నగరంలోని అశోక్‌నగర్ 2వలైన్‌లో అడ్డరోడ్డు పక్కకు లారీని తీసేక్రమంలో డోర్‌కి కరెంటు వైర్ తగిలి ప్రమాదవశాత్తు లారీ డ్రైవర్ మృతి చెందాడు.మృతుడు ముప్పాళ్ళ మండలం పెద్దకూరపాడు గ్రామానికి చెందిన మిరియాల శ్రీనివాస్‌గా గుర్తించారు.మృతదేహాన్ని పోలీసులు గుంటూరు ప్రభుత్వ సమగ్రాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

# దుర్మార్గ ఉపా,ఎన్ఐఏ చట్టాలను తక్షణం రద్దుచేయాలి

-విరసం నాయకులు సిఎస్ఆర్ ప్రసాద్

**గుంటూరు కల్చరల్, జూలై 12, ప్రభాతవార్త :**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న ప్రజాస్వామిక వాదులను దేశద్రోహులుగా చిత్రీకరిస్తూ ఉపాలాంటి క్రూరమైన చట్టాలను మోపి సంవత్సరాల తరబడి జైల్లో నిర్బంధించడం దుర్మార్గమని తక్షణం వారిపై పెట్టిన ఉపా కేసులను ఎత్తివేయాలని విప్లవ రచయితల సంఘం సీనియర్ నాయకులు సీఎస్ఆర్ ప్రసాద్ డిమాండ్ చేశారు.ఈనెల 15వ తేది విజయవాడ ధర్నా చౌక్‌లో ఉపా రద్దు పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాధర్నా కార్యక్రమ కరపత్రాలను పోస్టర్లను స్థానిక అంబేడ్కర్ కూడలి వద్ద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ మాట్లాడుతూ దేశ ఖనిజ సంపదను సహజవనరులను ప్రజల భాగస్వామ్యంతో ఏర్పడిన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న పాలకులు తమను తాము దేశభక్తులుగా ప్రకటించుకుంటున్నారని విమర్శించారు.రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి ప్రభుత్వం కుల నిర్మూలన పోరాట సమితి,ప్రగతి శీల కార్మిక సమాఖ్య,పౌరహక్కుల సంఘం,చైతన్య మహిళా సంఘం,ప్రజా కళామండలి,దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం,అమరుల బంధుమిత్రుల సంఘం,విరసం తదితర ప్రజాసంఘాల నాయకులపై రాష్ట్రంలోని వివిధ పోలీస్టేషన్లలో తప్పుడు ఆరోపణలతో అక్రమ కేసులు పెట్టారని ఆగ్రహించారు.తక్షణం కేసులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రగతి శీల కార్మిక సమాఖ్య నగర కార్యదర్శి ఎన్.పోతురాజు,పిడిఎస్‌య రాష్ట్ర అధ్యక్షులు గనిరాజు,భీమ్ సేన సేవాదళ్ ఎన్ నీలాంబరం,భారత్ బచావో బి.కోటేశ్వరరావు,రిపబ్లిక్ అని పార్టీ ఆఫ్ ఇండియా ముత్తయ్య,రామచంద్రయ్య,వీరయ్య,మహేంద్ర,రాజశేఖర్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యుసిసి వద్దంటూ సేకరించిన సంతకాలతో ఛలో ఢిల్లీ

**గుంటూరు కల్చరల్, జూలై 12, ప్రభాతవార్త :**

యుసిసి వద్దంటూ 5000మంది ఎస్సీ,ఎస్టీ.బిసి,మైనార్టీల సంతకాలను ఆలిండియా క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ రాజా సుందరబాబు స్వగృహం నుండి ఆరుగురు సభ్యులు గల ఒక బృందం న్యూఢిల్లీకి బయలుదేరింది.తిప్పాబత్తిని గోవింద్,బూసి రత్నబాబు,తెలగతోటి సందీప్,యోహాను,విజయకుమార్ లు కలరు.ఈ సందర్భంగా గోళ్ళమూడి రాజసుందరబాబు మాట్లాడుతూ రెండుసార్లు యూసిసి వద్దంటూ భారత కమీషన్ కేంద్ర ప్రభుత్వానికి నివేదించినా ఈసీసీ చేయడానికి కేంద్ర పట్టుపడటం వెనుక పెద్దకుట్ర దాగి ఉందని డాక్టర్ గోళ్ళమూడి రాజసుందరబాబు విమర్శించారు.2000సంవత్సరంలో కూడా వాజ్‌పేయి ప్రభుత్వంలో భారత రాజ్యాంగాన్ని మార్పు చేయడానికి బిజేపి ప్రభుత్వం ప్రయత్నించిందని మరలా ఇప్పుడు యుసిసి పేరున రాజ్యాంగాన్ని మార్పు చేయడానికి ప్రయత్నిస్తుందని రాజసుందర్‌బాబు తీవ్రంగా విమర్శించారు.ఎసీ స్,ఎస్టీ,బిసి,మైనార్టీ రిజర్వేషన్లు అనుభవించడం ఇష్టంలేని ఆర్ఎస్ఎస్ వాళ్ళు రిజర్వేషన్ ఎత్తే ఎందుకు కోసమే రాజ్యాంగాన్ని మార్పు చేయడమే ప్రయత్నం చేస్తున్నారని రాజా ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ వైఖరిని దుయ్యబట్టారు.మైనార్టీలను ప్రధానంగా క్రైస్తవ ముస్లీం మతాలను అణిచవేసే దోరణి కలిగిన బిజేపి ప్రభుత్వం యుసిసి ద్వారా సెక్యులరిజానికి బంగం కలిగించి దేశప్రజల మధ్యన ఐక్యతను చెడగొట్టడానికే పన్నాగం పన్నిందని డాక్టర్ గోళ్ళమూడి విమర్శించారు.ఎసీ స్,ఎస్టీ,బిసి,మైనార్టీ లందరూ కూడా ఉమ్మడిగా యుసిసిని ఎదుర్కోవాలని డాక్టర్ గోళ్ళమూడి ప్రజలకు పిలుపు నిచా ్చరు.

# దైవసేవకులు బెంజిమన్ సేవలు నిరంతరం ప్రశంసనీయం



**గుంటూరు కల్చరల్, జూలై 12, ప్రభాతవార్త :** గుంటూరు రూరల్ మండల పరిధిలోని వెంగళాయపాలెం,అంకిరెడ్డిపాలెం చర్చిల్లో పాస్టర్‌గా సేవలందిస్తూ ఈనెల 4వ తేదిన గుండెపోటుతో మరణించిన సీనియర్ పాస్టర్ జంగం బెంజిమన్ అందించిన దేవుని సేవ,నిరంతరం అభినందనీయమైనవని బిషప్ సిహెచ్ ఏలియా అన్నారు.బుధవారం కుగ్లర్ హాస్పటల్ ప్రాంగణంలోని ట్రినిటి చర్చి కమ్యూనిటీ హాల్లో కుటుంబ సభ్యులు బంధువుల ఆధ్వర్యంలో జరిగిన దివంగత దైవ సేవకులు,సీనియర్ పాస్టర్ రెవ.జంగం బెంజిమన్ సంస్మరణ సభలో ఏలియా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఏఈఎల్‌సి ప్యారిష్ పాస్టర్లు,శ్రేయోభిలాషులు,బంధువులు,సంఘస్థులు పెద్దసంఖ్యలో పాల్గొని బెంజిమన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.దేవుని పరంగా బెంజిమన్ అందించిన సేవలను పలవురు కొనియాడారు.కార్యక్రమంలో సమాజ చైతన్య సంఘం అధ్యక్షులు గుంటూరు పరిశుద్ధరాదు,ఎఈఎల్‌సీ పాస్టర్లు జంగం విద్యాసాగర్,డి.సాల్మన్‌రాజు,వెస్ట్ ప్యారీష్ సంఘ కాపరి చేబ్రోలు రవి,స్థానిక సంఘ కాపరి డి.ఆశీర్వాదం,రెవ.చంద్రశేఖర్,రెవ.జిఎన్ఈ చార్లెస్,రెవ.జంగం జయపాల్,అంకిరెడ్డిపాలెం, వెంగళాయపాలెం సంఘ పెద్దలు మోహనరావు,బెంజిమన్ సంఘస్తులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్షలకు విశేష స్పందన



**యడ్లపాడు, జూలై 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి పరీక్షలు, మరియు ఇసిడి, బిపి, షుగర్ పరీక్షలకు విశేష స్పందన రావటం జరిగింది. బోయపాలెం గ్రామంలోని రామాలయం వద్ద నిర్వహించిన క్యాంపులో నెక్స్ట్ జనరేషన్, సెక్ అర్గనైజేషన్ మరియు కోస్టల్ కేర్ హాస్పిటల్ సంయుక్త అధ్వర్యంలో వడ్డేపల్లి బ్రహ్మయ్య 5వ వర్ధంతి పురస్కరించుకొని ఏర్పాటుచేయటం జరిగింది. గ్రామ సర్పంచ్ వడ్డేపల్లి నరసింహారావు తన తండ్రి వడ్డేపల్లి బ్రహ్మయ్య జ్ఞాపకార్ధం నిర్వహించిన కార్యక్రమంలో తొలుత బ్రహ్మయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన వైద్యశిబిరంలో మొత్తం 175మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఇందులో 25మందికి శుక్లాల చికిత్సకు ఎంపిక చేయగా మిగిలిన 150మందికి బిపి, షుగర్, ఇసిజి, కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయటం జరిగింది. శస్త్రచికిత్సలకు ఎంపికైన వారిని త్వరలో వైద్యశాలకు తరలించి చికిత్సలు అందించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోస్టల్ కేర్ వైద్యులు సాయికృష్ణ, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీలక్ష్మి, ఎన్‌జిఎస్ అర్గనైజింగ్ ఫౌండర్ నాగండ్ల శివరామకృష్ణ, సిబ్బంది కృష్ణవాణి, టివి రాజు, వి ప్రేమ్‌కుమార్, జి శ్రీనివాసరావు, బి సాంబశివరావు, పిఎస్ కె సాంబశివరావు పాల్గొన్నారు.

# ప్రత్తి పంటలో అంతర పంటలు వేయడం ద్వారా రైతులకు లాభదాయకం




**యడ్లపాడు, జూలై 12, ప్రభాతవార్త :** ఖరీఫ్ లో ప్రధాన పంట ప్రత్తి పంటలో పలు రకాల పంటలు వేయటం ద్వారా రైతులు లాభాలు పొందవచ్చునని రీజనల్ కో అర్డినేటర్ వెంకట్రావు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కోట గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో పండిస్తున్నటువంటి పలు రకాలైన పంట పొలాలను పరిశీలించారు. గ్రామంలోని గొట్టం వెంకట్రావు ఒక ఎకరంలో ప్రత్తి పంట చుట్టూ ఉన్న కాంపాక్ట్ బ్లాక్ అయిదు ఎకరాల రైతుల పొలంలో పంట వేసే ముందుగా 30రకాల విత్తనాలను భూమిలో చల్లి 45రోజుల తర్వాత భూమిలో కలయ దున్నటం జరిగిందని, అదేవిధంగా ప్రధాన పంటతో పాటు అరు సార్లకు ఒక సాలు కంది మరియు బ్రోడర్ పంటగా జోన్న, మొక్కజోన్న, సజ్జ, బెండ విత్తనాలను బీజామృతంతో విత్తన శుద్ధి చేసి వేయడం జరిగిందిని, ప్రత్తి పంట సాళ్ళ మధ్యలో పెసర, మినుము అకుకూరలు వరుసలోనే ప్రత్తి మొక్కల మధ్య దుంప పంటలు క్యారెట్, బీట్రూట్, ముల్లంగి కూరగాయలు వేయడం వలన భూమికి కావలసిన సూక్ష్మ పోషకాలు అభివృద్ధి చెంది జీవవైవిధ్యం పెరిగి ప్రధాన పంట అరోగ్య ంగా ఉంటుందని తెలిపారు. తదుపరి పల్నాడు జిల్లా వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ కె అమల కుమారి మాట్లాడుతూ ప్రత్తిపంట వేసేముందు ఒక ఎకరానికి 500కేజీల ఘనజీవామృతాన్ని వేసుకోవాలని, పంట వేసిన 25 రోజుల తర్వాత ద్రవ జీవామృతం నేలపై పారించాలని ఎర పంటలుగా అముదం, బంతి, వేయాలన్నారు. రసం పీల్చే పురుగులను అధిగమించేందుకు ఒక ఎకరాకు 30నుంచి40 నీలం పసుపు తెలుపు పల్లెలను అమర్చాలని, అదేవిధంగా గులాభీ రంగు పురుగు, శనగ పచ్చ పురుగు పొగాకు లద్దె పురుగు నివారణకొరకు లింగాకర్షిక బుట్టలను పొలంలో ఏర్పాటు చేయాలని, ప్రత్తి పంట మధ్య భాగంలో పెసర వేయాలని, ప్రతి ఒక్క సిబ్బంది మరియు రైతులు ప్రత్తి పంటలో ఈ విధానాన్ని పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ సౌజన్య, యూనిట్ ఇన్‌చార్జిలు, ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

# అప్పారావు మృతికి జనసేన నాయకుల నివాళి..



**యడ్లపాడు, జూలై 12, ప్రభాతవార్త :** మండల పరిదిలోని ఉన్నవ గ్రామస్థుడు యడం అప్పారావు అకాల మరణ విషయం తెలుసుకున్న జనసేనపార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి తోట రాజ రమేష్ బుధవారం వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వారి కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం జనసేన పార్టీ తరుపున 15వేల రూపాయలు అర్ధిక సహాయం అందించారు. అయనతోపాటు ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, మండల అధ్యక్షుడు జి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి పోలయ్య, గ్రామ ఉపాధ్యక్షుడు శివకోటేశ్వరరావు నియోజక వర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మౌన సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు



**మంగళగిరి, జూలై 12, ప్రభాతవార్త :** మంగళగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ షేక్ సలీం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయవాడ ధర్నాచౌక్‌లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు చేపట్టిన మౌన సత్యాగ్రహ దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు.కార్యక్రమంలో హనుమంతరావు దర్శనపు శామ్యూల్ పఠాన్ సుభాని గోలి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీం యువసేన అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమం



**మంగళగిరి, జూలై 12, ప్రభాతవార్త :** ఈ నెల 23వ తేదిన జరగనున్న అంజుమన్ ట్రస్ట్ ఎన్నికలకు "ముస్లీం యువసేన" 9మంది అభ్యర్థులు నామినేషన్లు ధాఖలు చేశారు.ముస్లీం యువసేన కన్వీనర్ షేక్ ఇస్మాయిల్ నాయకత్వంలో బుధవారం సాయంత్రం 5గంటలకు ముస్లీం యువసేన కార్యాలయం నుండి ర్యాలీగా మెయిన్ బజార్ మిద్దెసెంటర్ తెనాలిరోడ్డు ఇస్లాంపేట,గౌతమబుద్ధరోడ్డు మీదుగా అంజుమన్ కార్యాలయానికి చేరుకొని నామినేషన్లు దాఖలు చేశారు.నామినేషన్ దాఖలుచేసిన అభ్యర్థులు అక్రంభాషా షేక్,అబ్దుల్ రషీద్,అమీర్‌ఖాన్,ఖాజాషేక్,గాలి షహీద్ షేక్,గౌస్ మోహిద్దీన్ సయ్యద్,సలీంభాషా,షేక్ హజరత్ ఆలీలు ఉన్నారు.కార్యక్రమంలో పెద్దలు ముస్లీం యువసేన నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,యువకులు పాల్గొన్నారు.

# నేరమయ రాజకీయాల కట్టడికి ఎన్నికల సంస్కరణలు కీలకం

**గుంటూరు కల్చరల్, జూలై 12, ప్రభాతవార్త :** ఎన్నికల వ్యవస్థకు పట్టిన జాడ్యాలను పారద్రోలాలంటే ఎన్నికల సంస్కరణలు ఒక్కటే మార్గమని నేరమయ రాజకీయాలకు అడ్డుకట్టవేయాలంటే ఎన్నికల సంస్కరణలు కీలకం అత్యవసరమని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చాగోష్ఠిలో పాల్గొన్న విద్యావేత్తలు,విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.చర్చలో ఏపి లాయర్ల ఫోరం కన్వీనర్ ఎ.హరి మాట్లాడుతూ దేశంలో నీతివంతమైన పాలనకు బాటలు వేయాల్సిన ఎన్నికల వ్యవస్థ భ్రష్టుపట్టి పోయిందని,నేరగ్రస్థ రాజకీయాలకు ముగింపు పలకటానికి దేశ అత్యున్నత న్యాయస్థానం చూపుతున్న చొరవ ఎన్నికల సంఘంలో కొరవడిందన్నారు.విద్యావేత్త విశ్లేషకులు ఎస్.రవిబాబు మాట్లాడుతూ 1990లో గోస్వామి కమిటీ నుండి జస్టిస్ జె.ఎస్.వర్మ కమిటీ వరకు ఎన్నికల సంస్కరణలు అత్యవసరమని తేల్చి చెప్పామన్నారు.అధ్యాపకులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ అనేక ప్రజాస్వామ్య దేశాలు రాజ్యాంగం వ్యవస్థలో బలోపేతమే లక్ష్యంగా ఎప్పటికప్పుడు పటిష్ట సంస్కరణలు చేపడుతున్నాయన్నారు.చర్చలో మురళీకృష్ణ,ప్రసాద్‌లు ప్రసంగించారు.

# దేశంలో ఆకలిమంటలు తగ్గుతునాన్నయన్న వార్తలపట్ల అవగాహన సంస్థ హర్షం

**గుంటూరు కల్చరల్, జూలై 12, ప్రభాతవార్త :** భారతదేశంలో ఆకలిమంటలు తగ్గుతున్నాయన్నా వార్తలు ఊరట నిస్తున్నాయని దారిద్ర్య నిర్మూలన కోసం అమలు జరుగుతున్న కార్యక్రమాలు అట్టడుగు వర్గాలకు ఉపయోగపడుతున్నాయని చెప్పుకోవాని అవగాహన సంస్థ హర్షం ప్రకటిస్తుంది.ఐక్యరాజ్యసమితి,అక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ సంయుక్తంగా దారిద్ర్యాన్ని లెక్క తేల్చేందుకు వివిధ ప్రమాణాల బట్టి పరిశీలన జరిపిన దరిమిలా భారత్‌లో దారిద్ర్యం తగ్గుముఖం పట్టిందని తేలిందని అవగాహన ప్రకటిస్తుంది.స్వచ్ఛభారత్ కింద పారిశుధ్యం కార్యాక్రయాలు అమలుచేస్తుండబతో ప్రజల ఆరోగ్యం క్రమంగా మెరుగవుతుందని పథకాల పట్ల సరైన పర్యవేక్షణ ఉంటే పేదరికాన్ని పారద్రోలవచ్చని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.



## రన్‌వేపై దొర్లిన విమానం..

**బెంగళూరు, జూలై 12:** కర్ణాటక రాజధాని బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్) ఎయిర్‌పోర్టు నుంచి బయల్దేరిన ఓ విమానం సాంకేతికలోపంతో క్షణాల్లోనే వెనక్కిమళ్లింది. అయితే ఎమర్జెన్సీ ల్యాండింగ్‌సమయంలో విమానం రన్‌వేపైఅదుపుతప్పి ప్రమాదకరంగా దిగింది. అదృష్టవశాత్తు విమానం సురక్షితంగా ల్యాండ్ అవడంతో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదు. హాల్ ఎయిర్‌పోర్టు నుంచి బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి బయల్దేరిన ప్రీమియర్ 1ఎ విమానం వీటీ-కేబీఎన్‌లో సాంకేతిక సమస్య ఎదురైంది. ఈ విమానం టేకాఫ్ అయిన తర్వాత ముందు వైపునున్న నోస్ ల్యాండింగ్ గేర్ రీట్రాక్ట్ అవలేదు. దీంతో విమానాన్నివెంటనే వెనక్కి మళ్లించారు. హాల్ ఎయిర్ పోర్టులో విమానం దిగుతున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఎమర్జెన్సీ ల్యాండింగ్ సమయంలో రన్‌వేపై నీరు నిలిచింది. ఆ నీటిలోనే విమానం ముందుకెళ్లింది. అప్పటికే నోస్ ల్యాండింగ్ గేర్ సరిగా లేకపోవడంతో ఒక్కసారిగా ముందుకు దొర్లింది. విమానం ముందుభాగం రన్‌వేను తాకి కొంతదూరం అలాగే ముందుకెళ్లింది. వివరకు విమానం సురక్షితంగా ల్యాండ్ అయినట్లు డీజీసీఏ వెల్లడించింది.



## మైక్ విరగ్గొట్టి రిపోర్టర్‌తో దురుసు ప్రవర్తన

**న్యూఢిల్లీ, జూలై 12:** మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుఎఫ్ఐ) మాజీ చీఫ్ బ్రిజ్‌భూషణ్ తన చర్యతో మరోసారి వార్తల్లోకెక్కారు. ప్రశ్న అడిగిన పాపానికి ఒక మహిళా జర్నలిస్టుతో దురుసుగా ప్రవర్తించడమే కాకుండా మైక్‌ను విరగ్గొట్టడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బ్రిజ్‌భూషణ్ చర్యపై అన్ని వైపుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విషయంలోకి వెళితే ప్రముఖ న్యూస్ ఛానెల్‌కు చెందిన రిపోర్టర్, 'రెజ్లర్లకు లైంగిక వేధింపులపై ఢిల్లీ పోలీసులు మీపై ఛార్జిషీట్ దాఖలు చేశారు. నేరం రుజువైతే ఎంపీ పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నారా' అంటూ ప్రశ్నించింది. రిపోర్టర్ ప్రశ్నపై ఆగ్రహం వ్యక్తం చేసిన బ్రిజ్‌భూషణ్, 'నేనెందుకు రాజీనామా చేస్తాను..నా రాజీనామా గురించి ఎందుకడుగుతున్నారు' అంటూ అసహనం వ్యక్తం చేశారు. అనంతరం 'మీపై ఛార్జిషీట్లు ఫైల్ అయ్యాయి, దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉంది' అని అడగ్గా, బ్రిజభూషణ్ రిపోర్టర్‌వైపు ఉరిమి చూస్తూ 'చుప్' అంటూ కారు ఎక్కడానికి ప్రయత్నించాడు. ఈ నేపథ్యంలో రిపోర్టర్ తన ప్రశ్నకు జవాబు చెప్పాలంటూ మైక్‌ను కారు డోరులో పెట్టింది. దీంతో కోపంతో మైక్‌పై నుంచే డోర్‌ను గట్టిగా వేశాడు. దీంతో రిపోర్టర్ చేతికి గాయమవ్వగా, మైక్ విరిగిపోయింది. అక్కడే ఉన్న ఒక వ్యక్తి ఇదంతా విడియో తీసి ట్విట్టర్‌లో షేర్ చేయగా ట్రెండింగ్‌గా మారింది.

## సినీ నటుడు మహేష్ బాబు ప్రచారం చేసిన రియల్ ఎస్టేట్ కంపెనీపై చీటింగ్ కేసు

**హైదరాబాద్, జూలై 12, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కంపెనీల కనికట్టు మోసాలు ఆగడం లేదు. ఉన్నది లేనట్లు, లేనిది వున్నట్లు చూపుతూ అమాయ కులను బురిడి కొట్టిస్తున్న రియల్ ఎస్టేట్ కంపెనీలు వందల కోట్ల రూపాయలను లూటీ చేస్తుండడం తెలిసిందే. ఇటువంటి కంపెనీలకు సెలబ్రిటీలు ప్రచారకర్తలుగా వుండడం హాట్ టాపిక్‌గా మారగా ఈ అంశం పోలీసులకు తలనొప్పిగా మారుతోంది. ఈ క్రమంలోనే నగరంలోని పశ్చిమ మండల పరిధిలో గల మధురానగర్ కేంద్రంగా పనిచేస్తున్న సాయి సూర్య డెవలపర్స్‌పై కొందరు బాధితులు బుధవారం నాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పటాన్‌చెరులో తమకు ప్లాట్లు ఇస్తామని చెప్పి కోట్లాది రూ పాయలు దండుకుని, ప్రస్తుతం కనికట్టు వ్యవహారాలకు పాల్పడుతూ అదిగో...ఇదిగో...అంటూ కాలాయాపన చేయడంతో పాటు డబ్బులు కూడా వెనక్కు తిరిగి ఇవ్వడం లేదని బాధితులు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శివార్లలోని పటాన్‌చెరులో ఈ సంస్థ ప్లాట్ల విక్రయాలు చేస్తోందని బాధితులు చెబుతున్నారు. విష్ణువర్ధన్ అనే బాధితుడితో పాటు ఇంకొందరు ఈ ఫిర్యాదు చేశారు. దీంతో మధురానగర్ పోలీసులు సాయి సూర్య డెవలపర్స్ కంపెనీపై ఐపిసి 406, 420 సెక్షన్ల కింద కేసు లు నమోదు చేశారు. సినీ నటుడు మహేష్ బాబుతో పాటు ఆయన భార్య పిల్లలు కలిసి సాయి సూర్య డెవలపర్స్ గురించి ప్రచారం చేయడం వల్లే తాము కోట్లాది రూపాయలను ఇందులో పెట్టుబడులుగా పెట్టామని బాధితులు వాపోయారు. సాయిసూర్య డెవలపర్స్ సంస్థ అధినేత సతీష్ చంద్రగుప్తాపై చర్యలు తీసుకోవడంతోపాటు తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. దీనిపై మధురానగర్ పోలీసులువివరణ ఇస్తూ బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని తెలిపారు.

## దేశంలో కరోనా తాజా కేసులు-46

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 46 కేసులు నమోదయ్యాయి. మృతినమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితులసంఖ్య 4,49,94,665కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,61,339మంది కోలుకోగా 1413 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారిసంఖ్య 5,31,913కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటిం చింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగాఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనాపాజిటీవ్ కేసులసంఖ్య 81,69,944కి చేరగా, 80,21,317మందివరకు కోలుకున్నారు.1,48,556మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనాపాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,027కి చేరింది. అందులో 68,34,069మంది కోలుకున్నారు. 71,944మంది మరణించారు.

## హర్యానా మంత్రి ఇంటిని ముంచెత్తిన వరద

**చండీగఢ్, జులై12:** ఉత్తరాదిన భారీ వర్షాలు జల విలయం సృష్టించాయి. పలు రాష్ట్రాల్లో వరదలు సంభవించి జనజీవనం అస్తవ్యస్తమయింది. హర్యానాలోనూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు అనేక ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. రాష్ట్రమంత్రి నివాసంలోనూ వరద నీరు చేరింది. అంబాలాలో హర్యానా హోంమంత్రి అనిల్ విజ్ నివాసంలోకి భారీగా వరద నీరు వచ్చింది. అనిల్ ఇంటి ముందు మోకాలిలోతునీరు చేరిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అంబాలలోని అనే ప్రాంతాల్లో పరిస్థితి ఇలాగ ఉంది. ఇలాంటి పరిస్థితుల్లోనూ అనిల్ విజ్ ఇంట్లో నుంచి బయటకు వచ్చి విధి నిర్వహణ చేపట్టారు. బోటులో నగరమంతా తిరిగి పరిస్థితులను పర్యవేక్షించారు. వరద ముప్పు నుంచి ప్రజలను రక్షించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలు, వరద సంబంధిత ఘటనల్లో ఇప్పటికే 10మంది ప్రాణాలు కోల్పోయారు.అప్రమత్తమైన యంత్రాంగం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్‌ను రంగంలోకిదింపింది.అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని ప్రభుత్వంఅడ్వైజరీ జారీచేసింది. మృతుల కుటుంబాలకు నష్ట పరిహారం ప్రకటించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ వెల్లడించారు.



# విపక్ష భేటీకి 24 పార్టీలకు ఆహ్వానం

17,18 తేదీల్లో బెంగళూరులో కీలక సమావేశం

హాజరుకానున్న సోనియాగాంధీ



**న్యూఢిల్లీ, జూలై 12:** ప్రతిపక్ష పార్టీల సమావేశానికి ఆమ్ ఆద్మీ పార్టీతో సహా 24 పార్టీలను సోనియా గాంధీ విందుకు ఆహ్వానించారు. ఈ సమావేశానికి హాజరుకావాలని కాంగ్రెస్ కూడా ఆప్‌కి పిలుపునిచ్చింది. జూలై 18న బెంగ ళూరులో మీటింగ్ ఉంటుందని అందుకు ఒకరోజు ముందువిందు ఏర్పాటు చేశారు. 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీపై కలిసి పోటీ చేసేందుకు ప్రతిపక్ష పార్టీలను కూడగట్టడమే లక్ష్యంగా ఈ సమావేశం జరుగుతోంది. అంతకుముందు బీహార్ ముఖ్యమంత్రి, జెడియు చీఫ్ నితీశ్‌కుమార్ జూన్23న పాట్నాలో ప్రతిపక్ష పార్టీల సమావేశాన్ని పిలిచారు. ఇందులో 15 పార్టీలు పాల్గొన్నాయి. ఈ పార్టీలకు కూడా ఆహ్వానం పంపబడింది. ఈ సమావేశంలో మరో 8పార్టీలు కూడా పాల్గొనబోతున్నాయని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. మరుమలార్చి ద్రవిడ మున్నేట్ర కజగం (ఎండిఎంకె), కొంగు దేశ మక్కల్ కట్చి (కెడిఎంకె), విదుదలై చిరుతైగల్ కట్చి (విసికె), రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ (ఆర్‌ఎస్‌పి),ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్,ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్, కేరళ కాంగ్రెస్ (జోసెఫ్), కేరళ కాంగ్రెస్(మణి) కూడా ఆహ్వానించబడ్డాయి. గత సమావేశం విజయవంతమైందని, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ సమావేశానికి ప్రతిపక్ష పార్టీలను ఆహ్వానిస్తూ గత సమావేశం విజయవంతమైందని అనేక ముఖ్య మైన అంశాలపై చర్చించామని ఖర్గే చెప్పారు. ఇలాంటి చర్యలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని అన్నారు.అయితే, తెలుగు రాష్ట్రాల్లోని అధికార పార్టీలకుకొంతో పాటు టిడిపికి ఆహ్వానం అందిందా లేదా అనేది తెలియాల్సి ఉంది.

# అంతర్రాష్ట్ర గంజాయి ముఠా అరెస్టు


**హైదరాబాద్, జూలై 12, ప్రభాతవార్త:** తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) మరో అంతర్రాష్ట్ర గంజాయి ముఠాను పట్టుకుంది. ఈ సందర్భంగా ముఠా వద్ద నుంచి 90 కిలోల గంజాయితో పాటు ఒక కారు, నాలుగు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. పట్టుబడ్డ వారిలో ముగ్గురు ఏపికి చెందిన వారు కాగా ఒకరు తెలంగాణ వ్యక్తి. ఈ ముఠా ఏపిలోని ఏజెన్సీ నుంచి గంజాయిని తెలంగాణతో పాటు మహారాష్ట్రకు కూడా స్మగ్లింగ్ చేస్తున్నట్లు తేలింది. దీనికి సంబంధించిన వివరాలను టి.నాబ్ ఎస్పీ గుమ్మి చక్రవర్తి బుధవారం నాడు మీడియాకు వెల్లడించారు. ఏపిలోని చింతపల్లి ఏజెన్సీ ప్రాంతానికి చెందిన వంతల రాజారావు (36), వంతల బాబ్జి (26), తూర్పు గోదావరి జిల్లాకు చెందిన అనుపోజు సాయి శివకుమార్ (28)లు బడా గంజాయి స్మగ్లర్లు, తమ ప్రాంతాలలో తమకున్న పొలంలో ఎవరికి అనుమానం రాకుండా అం తర్ పంటగా గంజాయిని సాగుచేయడం వీరి ప్రధాన వృత్తి. అనంతరం గంజాయిని కార్లలో ఎవరికీ తెలియకుండా, పోలీసుల తనిఖీలో పట్టుబడకుండా వుండేందుకు కార్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి వాటిలో గంజాయి వుంచుతారు. దీని తరువాత గంజాయిని ముందుగా ఎంపిక చేసిన కార్లలో తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాతో పాటు మహారాష్ట్రలోని ముంబాయి సహా ఇంకొన్ని ప్రాంతాలకు వీరు రోడ్డు మార్గం గుండా స్మగ్లింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఈ ముఠాకు సంగారెడ్డి జిల్లాకు చెందిన రాథోడ్ వెంకట్ (34) పరిచయం అయ్యాడు. సంగారెడ్డి జిల్లాతో పాటు చుట్టుపక్కన గల ప్రాంతాలలో ఈ ముఠాకు ఇతను డాన్‌గా వుం టున్నాడు. కాగా ఈ ముఠా గురించి టి.నాబ్ అధికారులకు అందిన సమాచారం మేరకు మంగళవారం రాత్రి పటాన్‌చెరు వద్ద నిఘా వుంచారు. ఇదే సమయంలో అనుమానాస్పదంగా వచ్చిన కారును సో దాచేయగా కారులోని పలు రహస్య ప్రాంతాలలో 90 కిలోల గంజాయి లభించింది. దీంతో కారులో వున్న ముఠా సభ్యులు ముగ్గురితో పాటు సంగారెడ్డికి చెందిన రా థోడ్ వెంకట్‌ను కూడా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా గంజాయి తరలించిన కారును, నిందితుల వద్ద వున్న నాలుగు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. కాగా మాదకద్రవ్యాల గురించి సమాచారం తెలిస్తే ప్రజలు పోలీ సులకు సమాచారం అందించాలని టి.నాబ్ ఎస్పి చక్రవర్తి కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా వుం చుతామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పటాన్‌చెరు పోలీసులతో పాటు హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు పలువురు పాల్గొన్నారు.



గంజాయి ముఠా అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న టి.నాబ్ ఎస్పీ గుమ్మి చక్రవర్తి

# ఢిల్లీలో మరో దారుణం..ఫ్లైఓవర్ వద్ద ముక్కలుగా శరీర భాగాలు

**న్యూఢిల్లీ, జులై 12:** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన శ్రద్ధావాకర్ హత్య కేసు మరువక ముందే మరో హత్య కేసు వెలుగులోకి వచ్చింది. యమునా ఖాదర్ ప్రాంతంలోని గీతా కాలనీ ఫ్లైఓవర్ సమీపంలో బుధవారం ఉదయం ఛిద్రమైన శరీర భాగాలను ఢిల్లీ పోలీసులు గుర్తించారు. మృతదేహం ఛిద్రం కాగా, మృతదేహంలో కొన్ని భాగాలు మాత్రమే లభ్యమైనాయని పోలీసులు తెలిపారు. మృతదేహం పురుషుడా లేక మహిళదా అని ప్రాథమికంగా మొదట తెలియ లేదు. చివరికి ఆ శవం ముక్కలు మహిళదేనని తేలింది. ఈ విషయమై తొలుత సమాచారం అందడంతో నార్త్ డిసిపి సాగర్ సింగ్ కల్సి మాట్లాడుతూ, ప్రాథమికంగా ఇది దాదాపు 35 నుంచి 40యేళ్ల మహిళ మృతదేహమని ప్రాథమికంగా తెలిసింది. ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ, క్రైమ్ టీమ్ ఘటనా స్థలంలో పరిశీలించి వివరాలు సేకరించాయి. దీనికి సంబంధించి కొత్వాలి పోలీసు స్టేషన్‌లో హత్య కేసు నమోదు చేయబడింది. మృతదేహం పూర్వాపరాలను గుర్తించడానికి దర్యాప్తు కొనసాగుతోంది. మృతదేహం మగదా లేదా ఆడదా అని ఫోరెన్సిక్స్ అధికారులు ఆరా తీస్తున్నారని, ఆ ప్రాంతంలో ఇతరుల మిస్సింగ్ కేసులు పరిశీలిస్తున్నామని పోలీసు అధికారులు తెలిపారు. సెంట్రల్ రేంజ్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పరమాదిత్య బుధవారం మాట్లాడుతూ మాకు రెండు ప్రాంతాల నుంచి సమాచారం వచ్చింది. ఓ నల్లటి పాలిథిన్ కవర్లు



ఉన్నాయని, ఒక కవర్‌లో శరీరం యొక్క తల ఉందని, మరొకటి శరీర భాగాలను కలిగిఉన్నాయని, ప్రాథమికవిచారణలో పొడవాటి వెంట్రుకలు కనిపించాయని, శరీరంకుళ్లిపోయి ఉండడంతో ఆ వెంట్రుకలు ఎవరివి అని గుర్తించలేకపోయామని అన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికిపంపించామని, హత్యకు గురైనది ఎవరు అని ఇంకా తెలియదని, కవర్లలో ఎన్నిశరీరభాగాలు కనిపించాయో, ఏవైనా శరీర భాగాలు కనిపించకుండా పోయాయో పోలీసులకు కచ్చితంగా తెలియదని ఆయన అన్నారు.

# ప్రపంచ వేదవిజ్ఞాన కేంద్రంగా ఎస్వీయు

### అతీంద్రియ విజ్ఞానం కోసం ప్రత్యేక విభాగం



**తిరుమల,జులై 12ప్రభాతవార్తప్రతినిధి:** వేదాలు,పురాణాలు,ఉపనిషత్తులు ఇతర వైదిక అంశాలకు సంబంధించి ప్రపంచంలో ఎవరికీ ఏ సందేహం కలిగినా, ఆధార సంహితంగా నివృత్తిచేయగలిగే స్థాయికి శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం చేరుకోవాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. వేదవిద్య ,వేదవిజ్ఞానం,ఆధునిక సమాజానికి అత్యవసరమైన నేటి పరిస్థితుల్లో విశ్వవిద్యాలయం ప్రపంచ చిత్రపటంపై ప్రత్యేక స్థానం సాధించుకోవాలని చెప్పారు. శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం 18వ వార్షికోత్సవం బుధవారం విశ్వవిద్యాలయంలో ఘనంగా జరిగింది. ముందుగా సుదర్శన హోమం పూర్ణాహుతి కార్యక్రమంలో ఇఒ ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి పాల్గొన్నారు. అనంతరం ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ వేదవిద్యను విశ్వవ్యాప్తం చేసి ,సమాజం ధర్మబద్దంగా నడవాలనే ఉద్దేశ్యంతో టిటిడి వేదవిశ్వవిద్యాలయం ప్రారంభించిందన్నారు. సమాజంలోని రుగ్మతలను రూపుమాపి మంచివైపు నడిపించే గురుతర బాధ్యతను వేదవిద్యార్థులు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కలియుగంలో వేద అభ్యాసకుల ద్వారా ధర్మాన్ని నిలబెట్టే ఆలోచనతో స్వామివారు వేదవిశ్వవిద్యాలయం ఏర్పాటుచేశారన్నారు. విద్యార్థులు వేదాలను అభ్యసించడమేగాక వేదవిజ్ఞానాన్ని నూతన మార్గంలో ప్రపంచానికి అందించేలా కృషి చేయాలన్నారు. తాళపత్ర గ్రందాలలోని విజ్ఞానాన్ని వెలుగులోకి తెచ్చి ప్రపంచానికి అందించేందుకు కృషి చేయాలని కర్తవ్యబోధ చేశారు. జన్మ,మృత్యు రహస్యాలు మానవ శరీరాన్ని నడిపించే శక్తికి సంబంధించిన విజ్ఞానం పై ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందుకు సంబంధించి నిర్దిష్ట పరిశోధనలు చేసి ప్రపంచం శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం వైపు చూసేలా పనిచేయాలన్నారు. యోగ,క్రియ,ధ్యానంనేటి సమాజానికి ఎంతో అవసరమని ఆయన చెప్పారు. ప్రపంచం సంపాదించడం, కూడబెట్టుకోవడం అనే అంశాలపైనే ప్రయాణం చేస్తోందని చెప్పారు. ఈ పరిస్థితుల్లో మానవులకు ఆరోగ్యం, శాంతి, ఉపశమనం కల్పించే కేంద్రంగా విశ్వవిద్యాలయం తయారుకావాలన్నారు. తాళపత్ర గ్రంధాలను అధ్యయనం చేసి, వాటిని పరిష్కరించి అవసరమైన వాటిని పుస్తకరూపంలో తెచ్చే ప్రక్రియ కొనసాగుతోందని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. ఇది ప్రపంచంలోనే గొప్పతాళపత్ర గ్రంధాలయంగా తయారుకావాలన్నారు. వేదవిశ్వవిద్యాలయం ఆచార్యులు మారిన్ని పరిశోధన ప్రాజెక్టులు వచ్చేలా పనిచేసి, రాబోయే రోజుల్లో యూనివర్సిటీఆర్థిక అవసరాలు మొత్తం కేంద్రప్రభుత్వం అందించేలా కృషిచేయాలని ఆయన చెప్పారు. జెఇఒ సదాభార్గవి మాట్లా డుతూ వేదాలకు ఆధునిక పరిజ్ఞానానికిఉన్న సంబంధాన్ని వివరించే దిశగా వేదవిశ్వవిద్యాలయం మరింతగా కృషి చేయాలన్నారు. విశ్వవిద్యాలయం అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. దేశంలోని అనేక విశ్వవిద్యాలయాల కంటే ముందుగానే జాతీయ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు అధీంద్రియ విజ్ఞానంపై ప్రత్యేక కోర్సు ఏర్పాటుచేయడానికి జరుగుతున్న ప్రయత్నాన్ని అభినందించారు. గత ఆరునెలల కాలంగా యూనివర్సిటీ అభివృద్ధివైపు పరుగులు పెడుతోందని ఆమె చెప్పారు. అనంతరం యూట్యూబ్‌ఛానెల్ ఆవి ష్కరించారు.వేదవిజ్ఞానాన్ని ప్రపంచానికి తెలియజేయడం కోసం శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం ఏర్పాటుచేసిన విజ్ఞానధార యూట్యూ బ్‌ఛానెల్‌ను ఈసందర్భంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తితో కలసి ఆవి ష్కరించారు. విశ్వవిద్యాలయానికి సంబంధించిన సురభి న్యూస్‌లెటర్, వర్సిటీపరిశోధన,ప్రచురణల విభాగం రూపొందించిన హరివంశం రెండ వభాగం,బ్రహ్మసూత్రభాష్యం మొదటి,రెండవభాగం పుస్తకాలను ఆవిష్కరించారు.

# తెలంగాణలో 100 ఎమ్మెల్యే, లోక్‌సభలో 300 ఎంపి సీట్లు

### భారత్ జోడోయాత్ర తర్వాత కాంగ్రెస్‌కు అనుకూల పరిస్థితి

### చిన్నతప్పుకు రాహుల్ గాంధీకి రెండేళ్ల శిక్షా?: మల్లురవి

**హైదరాబాద్, జులై 12 ప్రభాతవార్త :** తెలంగాణలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 100కు పైగా ఎమ్మెల్యే స్థానాలను గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని కాంగ్రెస్ సీనియర్ నేత మల్లురవి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై అనర్హత వేటువేయడాన్ని నిరసిస్తూ సత్యాగ్రహ నిరసన దీక్షను చేపట్టారు. ఈ కార్యక్రమంలో మల్లురవి మాట్లాడుతూ రాహుల్ భారత్ జోడో యాత్ర తర్వాత హిమాచల్ ప్రదేశ్ కర్నాటక రాష్ట్రాలలో కాంగ్రెస్ గెలిచిందని రేపు తెలంగాణ, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘఢ్,రాజస్థాన్‌లో గెలుస్తుందని ఆ తరువాత జరిగే లోక్‌సభ ఎన్నికలలో కూడా 300 సీట్లు సాధిస్తామని ధీమాను వ్యక్తం చేశారు. రాహుల్ జోడోయాత్ర తర్వాత దేశంలో రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని , కాంగ్రెస్‌కు అనుకూలంగా ప్రజలు ఉన్నారన్నారు. కాంగ్రెస్ వస్తేనే, రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశానికి మేలు జరుగుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని ఆయన అన్నారు. ఇది గమనించి రాహుల్‌గాంధీ కి రెండేళ్ళు జైలు శిక్షవేయించారని అన్నారు. ఈ నేపథ్యంలోనే అగ్రనేతకు మద్దతుగా సత్యాగ్రహ మౌనదీక్ష చేస్తున్నట్లు చెప్పారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం సెక్యూరిటీ తీసివేయడంవెనుక బిజెపి కుట్రవుందని ఆయన చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ లోనూ కాంగ్రెస్ గెలిచే పరిస్థితులు ఉన్నాయన్నారు.ఇలాంటిపరిస్థితుల్లో సిఎం కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీ ప్రజల దృష్టిని మరల్చేందుకు బిజెపికి నష్టం జరగకుండా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తెరపైకి తీసుకొచ్చిందని ఆరోపించారు. బిఆర్ఎస్ బిజెపి రెండూ ఒక్కటే అన్నారు. ఆ రెండు పార్టీలు అవగాహనతో ముందుకు సాగుతున్నాయని ఈ విషయం ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.

## ఉక్రెయిన్ స్ట్రామ్ షాడో దాడిలో రష్యా లెఫ్టినెంట్ జనరల్ మృతి!



**కీవ్, జులై 12:** ఉక్రెయిన్ దళాలు రష్యాను గట్టిదెబ్బ కొట్టాయి. ఆ దేశ లెఫ్టినెంట్ జనరల్ స్థాయి అధి కారిని మట్టుబెట్టాయి. ఇందుకోసం యుకే సరఫరా చేసిన 'స్ట్రామ్ షాడో' క్షిపణిని ఉపయోగించాయి. బెర్డియాన్స్క్ నగరంలో రాత్రి వేళ జరిగిన దాడిలో లెఫ్టినెంట్ జనరల్ ఒలేగ్ యూరివిచ్ త్సొకోవ్ మరణిం చారు. ఈ విషయాన్ని మేరియుపోల్ మేయర్ టెలిగ్రామ్ ఛానెల్ కూడా ధ్రువీకరించింది. రష్యా ఆక్రమిత ప్రాంతంలోని దున హోటల్‌లో రష్యా సైనిక నాయ కత్వంలోని కీలక కమాండర్లు ఉంటున్నారు. ఈ దాడిలో హోటల్ మొత్తం పూర్తి గా నేలమట్టమైంది. ఈ భవనానికి అత్యంత సమీ పంలోనే యాంటీ మిసైల్ డిఫెన్స్‌వ్యవస్థ ఉన్నా, ఈ దాడి జరగడం విశేషం. ఈ దాడికి యుకే అందిం చిన స్ట్రామ్ షాడో క్షిపణిని వాడినట్లు సమాచారం. కుప్పకూలిన హోటల్‌వద్ద పెద్దఎత్తున అంబులెన్స్‌లు, భారీ పరికరాలతో కూడిన వాహనాలు వచ్చి శక లాలను తొలగిస్తున్నట్లు కీవ్ పత్రికలు పేర్కొన్నాయి. గతేడాది సెప్టెంబర్‌లో రష్యాకు చెందిన 20వ కంబైన్డ్ ఆర్మీ సర్వీసులోని 144 మోటరైజ్డ్ రైఫిల్ డిజిజన్‌కు కమాండర్‌గా బాధ్యతలు స్వీకరించారు. గతంలో లుహాన్స్క్‌పై ఉక్రెయిన్ శతఘ్ని దాడిలో ఆయన గాయపడ్డారు. ఆ తర్వాత ఆయన్ను లెఫ్టినెంట్ జనరల్‌గాప్రమోట్ చేశారు. రష్యాఅధికారికంగా ఆయన మృతిని ధ్రువీకరించలేదు. రష్యా సైన్యంలో యూరివిచ్‌త్సోకోవ్‌కు ఓప్రత్యేకత ఉంది. రెండు చెచెన్యాపోరాటాల నుంచి రష్యాచేసిన ప్రతి యుద్ధంలోనూ అతడు పాల్గొన్నాడు. రష్యా దళాలు క్రిమియా ఆక్రమణ సమయంలో అతడు కూడా ఉన్నాడు.



## తైవాన్ దిశగా చైనా సాయుధ దండు!

**తైవాన్, జులై 12:** తైవాన్‌ను భయపెట్టేందుకు చైనా ప్రయత్నాలను తీవ్రం చేసింది. తాజాగా భారీసంఖ్యలో యుద్ధనౌకలు, ఫైటర్‌జెట్, ఇతర విమానాలను తైవాన్ దిశగా పంపింది. ఈ విషయాన్ని తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ బుధవారం వెల్లడించింది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం లోపు ఏకంగా పిఎల్ఎకు చెందిన 38విమానాలు, 9 నౌకలు తైవాన్ దిశగా వచ్చాయి. ఇక బుధవారం ఉదయం నుంచి దాదాపు 30 యుద్ధ విమానాలు వచ్చినట్లు వివరించారు. వీటిల్లో జె-10, జె-16రకం ఫైటర్లు ఉన్నాయి. మరోవైపు చైనాకు చెందిన హెచ్-6భారీ బాంబర్లు కూడా తైవాన్ సమీపంలో ఎగిరినట్లు సమాచారం. వీటిల్లో 32 విమానాలు తైవాన్ జలసంధిలోని మిడ్‌లైన్‌ను దాటాయి. ఈ లైన్‌ను ఇరు దేశాల మధ్య అనధికారిక సరిహద్దుగా భావిస్తారు. బుధవారం మధ్యాహ్నం దాటాక మరో 23విమానాలు వచ్చినట్లు తైవాన్ ఆందోళన వ్యక్తంచేసింది. తైవాన్ నిర్వహించనున్న హాన్‌గాంగ్ వార్షిక సైనిక విన్యాసాల ముందు చైనా ఈ చొరబాట్లకు ప్రయత్నించింది. ఏప్రిల్‌లో కూడా తైవాన్ సరిహద్దు ప్రాంతాల్లో చైనా భారీగా యుద్ధ నౌకలను, డజన్ల కొద్దీ ఫైటర్ జెట్లను మోహరించింది.యుద్ధానికి రిహార్సల్స్‌గా దీనిని అభివర్ణించింది. అప్ప ట్లో షిప్పింగ్,ఎయిర్‌లైన్స్ విమానాల రాకపోకలనుఅంతరాయం ఏర్పడింది. అమెరికా హౌస్‌స్పీకర్ మెక్‌కార్థీతో తైవాన్ అధ్యక్షురాలు త్సాయ్ ఇంగ్‌వెన్ సమావేశమైనందుకు ప్రతీకారంగానే చైనా ఈచర్యలకు పాల్పడినట్లు ఆరోపించింది.

## ఫ్రాన్స్ 'నేషనల్ డే' వేడుకలకు ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జులై 12:** రెండు రోజుల పర్యటన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫ్రాన్స్‌కు బయలుదేరేందుకు సిద్ధమయ్యారు. జులై 13, 14 తేదీల్లో మోడీ అక్కడ పర్యటిస్తారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోడీ అక్కడ పర్యటించనున్నారు. ఈ సారి ఫ్రాన్స్ జాతీయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా భారత ప్రధాని హాజరుకానున్నారు. జులై 14న పారిస్‌లో జరిగే ఫ్రాన్స్ నేషనల్ డే పరేడ్‌లో మోడీ పాల్గొంటారు. ఐరోపాలోనే అతిపెద్ద సైనిక కవాతుగా పేరొందిన ఈ పరేడ్‌లో గౌరవ వంద నాన్ని స్వీకరిస్తారు. ఇందులో భారత సైనిక బృందాలు కూడా పాల్గొంటాయి. ప్రధాని గౌరవార్థం ఫ్రాన్స్ అధ్యక్షుడు అధికారిక విందుతోపాటు ప్రైవేట్ విందును కూడా ఇవ్వనున్నారు. ఈ క్రమంలో ఇరువురు నేతలు వివిధ అంశాలపై సుదీర్ఘ చర్చలు జరుపుతారు. ఫ్రాన్స్ పర్యటన సందర్భంగా ఆదేశ ప్రధాన మంత్రితో పాటు సెనెట్, నేషనల్ అసెంబ్లీ అధ్యక్షులతోనూ భేటీ అవుతారు. అనంతరం అక్కడి ప్రవాసి భారతీయులు, భారత్, ఫ్రెంచ్ సంస్థల సిఇఒలు, ఇతర ప్రముఖులతోనూ మోడీ ప్రత్యేకంగా సమావేశం అవుతారు. ఫ్రాన్స్ పర్యటన ముగిసిన తర్వాత ప్రధాని మోడీ, తిరుగుప్రయాణంలో జులై 15న యుఎఇలో పర్యటిస్తారు. యుఎఇ అధ్యక్షుడు, అబుదాబి పాలకుడు షేర్ మహ మ్మద్ బిన్ జయేద్ అల్‌నయాన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారని భారత విదేశీవ్యవ హారాలశాఖ వెల్లడించింది. ఇంధన, విద్య, ఆరోగ్య సంరక్షణ, ఆహార భద్రత, ఫిన్‌టెక్,రక్షణ,సాంస్కృతిక విభాగాల్లో ఇరుదేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పెంపొందిం చడంపై ఇరు వురు నేతలు చర్చలు జరుపుతారని తెలిపింది.

## రాజ్యసభకు అభ్యర్థులను ప్రకటించిన బిజెపి తెలుగు రాష్ట్రాలకు దక్కని చోటు

**న్యూఢిల్లీ, జులై12:** ముగ్గురు రాజ్యసభ అభ్యర్థుల పేర్లను బిజెపి అధిష్టానం బుధవారం ప్రకటించింది. గుజరాత్ నుంచి బాబు బాయి జేసంగ్ బాయ్, కేశ్రీదేవన్స్ జాలా, బెంగాల్ నుంచి అనంత్ మహారాజ్‌కు అవకాశం ఇచ్చింది. అయితే తెలుగు రాష్ట్రాల నుంచి ఎవరికి చోటు దక్కలేదు. కాగా ఇప్పటికే గుజరాత్ నుంచి కేంద్రమంత్రి జైశంకర్ పేరును నామినేట్ చేసిన విషయం తెలిసిందే. జులై 24న 10 రాజ్యసభ స్థానాకలు ఎన్నికలు జరగనున్నాయి. అత్యధికంగా పశ్చిమ బెంగాల్‌లో ఆరు స్థానాలకు, గుజరాత్‌లో మూడు, గోవాలో ఒక స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. ఆయా స్థానాలకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ జులై 6న విడుదలవుతుందని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. జులై 13 వరకు నామినేషన్ల స్వీకరణ, ఉపసంహరణకు జులై 17న చివరి తేదీగా పేర్కొంది. 24న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికల పోలింగ్ జరుగు తుందని, అదే రోజు ఫలితాలను ప్రకటించనున్నట్లు వెల్లడించింది.



## వెంకన్న ఆశీస్సులకోసం తిరుమలలో కేంద్రమంత్రి గడ్కరీ

**తిరుమల,జులై 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లాలో రెండురోజుల పర్యటనకు బుధవారం సాయంత్రం కేంద్ర రవాణాశాఖామంత్రి నితిన్‌గడ్కరీ తిరుమలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి గడ్కరీకి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. శ్రీవేంకటేశ్వరనిలయం విశ్రాంతి భవనం వద్ద ఆయనకు వసతి ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం తోమాలసేవలో మంత్రి తనఅనుచరులతో కలసి వేంకటేశ్వరస్వామిని దర్శించుకోనున్నారు. కేంద్రమంత్రికి స్వాగతం పలికిన వారిలో టిటిడి వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఓఎస్‌డిరామకృష్ణ ఉన్నారు.

# సంక్షేమం సాధిస్తాం..

≫ తెలిపారు. ఇవి మహిళల జీవితాల్లో వారి కుటుంబల్లో పెనుమార్పులు తెస్తాయని అన్నారు.. ఆయా పథకాల అమలు ప్రభావాన్ని, ఫలితాలను వివరించారు. మహిళలకు ఇపుడు ప్రకటించిన పథకాలేకాకుండా ఇంకా ఏం చేయవచ్చు,, అనే విషయంలో కూడ ఆలోచనలు చేస్తున్నామని అన్నారు. దసరా రోజున పూర్తి మేనిఫెస్టో విడుదల చేస్తామని చంద్రబాబు తెలిపారు.

**సవాళ్లను అధిగమించి, సంపద సృష్టిస్తాం.. సంక్షేమం చేసాం**

వైఎస్సార్సీ ప్రభుత్వ విధ్వంసం కారణంగా టిడిపి అధికారం లోకి వచ్చిన తర్వాత అనేక సవాళ్లు ఉంటాయని, అయితే తనకుఉన్న బ్రాండ్‌తో పాలసీ లతో వేగంగా సంపద సృష్టిచేస్తామని అన్నారు.. తద్వారా మెరుగ్గా సంక్షేమ పథకాలను అందిస్తామని అన్నారు. సోలార్ విద్యుత్‌ను సమర్థవంతంగా వినియోగించుకుంటే విద్యుత్ చార్జీలన తగ్గించవచ్చని తాను గతంలో ప్రణాళికలు రచించి,వాటిని అమలు చేశానని అన్నారు. అందుకే గత ఐదేళ్లు పాలనలో తాము విద్యుత్ చార్జీలను పెంచలేదని అన్నారు. ఇపుడు 50వేల కోట్ల రూపాయల మేర విద్యుత్‌చార్జీల భారం పడటానికి కారణం జగన్ ప్రభుత్వ విధానాలు కాదా? అని ప్రశ్నించారు.. సోలార్ ఎనర్జీవిషయంలో అమెరికా వ్యాపారవత్తే ఎలాన్ మస్క్ సూచనలకు అనుగుణంగానే తాను సోలార్ విద్యుత్‌ను ప్రభుత్వ హయాంలో ప్రోత్సహించినట్టు తెలిపారు.

**కక్షపూరిత రాజకీయాలతో రాజధాని లేని రాష్ట్రం:** ఒక విజన్‌తోనాడు హైదరాబాద్‌ను అభివృఇద్ధ చేశామని, ఆ ఫలితాలు మన కళ్ల ముందు ఉన్నాయని అన్నారు. అలాంటి రాజదాని మనకు ఉండాలని ఉండాలని, పెట్టుబడులకు ఉద్యోగాల కల్పనకు కేంద్రం కావాలని తాను అమరావతిని తలపెట్టినట్టు చెప్పారు.అయితే జగన్ తన కక్షపూరిత రాజకీయాలతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని అన్నారు. దీని వల్ల నష్టపోయింది ప్రజలు, రాష్ట్రం కాదా?అని ప్రశ్నించారు.. ప్రజల ఆస్తిని నాశనం చేసే హక్కు జగన్‌కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు.. ఇపుడు రాజధాని కేసు డిసెంబర్‌కు వాయిదా పడిందని, అది ఎపుడు తేలుతుందో తెలీదు అని అన్నారు. ఈ కారణంగా 5 ఏళ్లపాటు రాజధాని లేకుండా చేసిన పాపం జగన్‌దే అని చంద్రబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణలో మార్మూల ప్రాంతంలో కూడ ఎకరం అమ్మితే రూ.50లక్షలు వస్తుందని, కానీ నేడు ఎపిలో 10 ఎకరాలు అమ్మినా ఆ సొమ్ము వచ్చే పరిస్థితి లేదని అన్నారు. ఒక కియా పరిశ్రమ తెలస్తే అక్కడ భూముల రేట్లు పెరిగాయి, సంపద సృష్టి అంటే ఇదే కదా అని అన్నారు. ఒక మూర్ఖుడి నిర్ణయానికి తెలుగు జాతి బలి అవ్వాలా?, దీనిపై జనం మౌనంగా ఉండాలా? అని ప్రశ్నించారు.. తాను ఈ వ్యాఖ్యలు జగన్‌పై ఉక్రోషంతో చేయటం లేదని, జరుగుతున్న నష్టం వల్ల ఆవేదనతో ఉంటున్నానని చంద్రబాబు అన్నారు.

**పోలవరం పాపం.జగన్‌దే:** రాష్ట్రానికి జీవనాడి లాంటి పోలవరం ప్రాజెక్టును జగన్ తన అసమర్ధతతో నాశనం చేశారని చంద్ర బాబు అన్నారు.. పోలవరం పూర్తి అయ్యిఉంటే రాష్ట్రంలో అన్నిప్రాంతాలకు నీరు అందేదని అన్నారు. నదుల అనుసంధానంలో భాగంగా తాను ప్రతిపాదించిన ప్రణాళికను చేపట్టి ఉంటే నీటి కరువు అనేది ఉండేదికాదన్నారు. అన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి, నీటిని నింపిఉంటే, వర్షాభావాన్ని సలభంగా అధిగమించవచ్చని అన్నారు. తెలంగాణ కాళేశ్వరం ప్రాజె క్టును పూర్తిచేసుకుందని,ఎపిమాత్రం పోలవరంను పూర్తిచేయలేకపోయిందని అన్నారు.

**జగన్ తాజా దోపిడీ..అనంతపురం లేపాక్షి హబ్:** జగన్ దోపిడీకి హద్దేలేకుండా పోతోందని, ఇసుక,మద్యం, గనులు దోచుకుంటున్నా జగన్‌కు చాలలేదని అన్నారు. కృష్ణపట్నం, గంగవరం, దస్‌పల్లా భూములు ..ఇలా అన్నింటిలోనూ జగన్ అవినీతికి పాల్పడ్డారని అన్నారు.. ఇది చాలదు అన్నట్టు 8వేల ఎకరాల భూములను మింగేశారని అన్నారు. బెంగళూరు ఎయిర్‌పోర్టుకు దగ్గర్ల 8వేల ఎకరాలు అంటే కనీసం 10 నుంచి 20 వేల కోట్ల రూపాయల ఆస్తి అన్నారు.. ఈస్థాయి అవినీతికి పాల్పడ్డవారిని మీడియా కూడ గట్టిగా ప్రశ్నించాలని చంద్రబాబు అన్నారు.

**పెద్దనోట్లు రద్దుచేయాలి:** ఎన్నికల్లో నోట్ల పంపిణీకి, అక్రమాలకు చెక్ పెట్టాలంటే పెద్దనోట్ల రద్దు జరగాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు ఎందుకు ఈవిషయంలో మౌనంగా ఉంటున్నాయని ప్రశ్నించారు. జగన్ లాంటి వాళ్లను అడ్డుకోవాలంటే ఈ తరహా సంస్కరణలు రావాలి అని అన్నారు.

**నకిలీ ఓటర్లపై పోరాటం:** రాష్ట్రంలో దొంగ ఓట్ల వ్యవహారంపై పోరాటం తీవ్రతరం చేస్తామని అన్నారు. దొంగఓట్లపై కూడ వైఎస్సార్సీ ఎదురుదాడి చేస్తోందని, ఆ పార్టీకి అదిఒక్కటే తెలుసని చంద్రబాబునాయుడుఅన్నారు. ఈవిషయంలో ఢిల్లీలోని కేంద్ర ఎన్నికలసంఘాన్ని కూడ వదిలేది లేదన్నారు. ఓట్ల అక్రమాలను అడ్డుకోకపోతే కేంద్ర ఎన్నికల సంఘం కూడ తన నిబద్ధతను కోల్పోతుందని అన్నారు.

**వాలంటీర్లలో పొలిటికల్ పనులా?:** రాష్ట్రంలో వాలంటీర్ల వ్యవస్థ తప్పుడు పనులకు, రాజకీయ వ్యవహారాలకు పనిచేయటాన్ని చంద్రబాబు తప్పుపట్టారు. వాలంటీర్లు అంటే ప్రభుత్వ సొమ్ముతో జీతం తీసుకుంటున్నారని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలి కానీ, రాజకీయ పార్టీకి ఎలా పనిచేస్తారని ప్రశ్నించారు. ప్రజల వ్యక్తిగత సమాచారం వాలంటీర్లు ఎలా సేకరిస్తారని, దీన్ని సహించేది లేదని అన్నారు. ప్రతి వ్యక్తి వ్యక్తిగత సమాచారాన్ని వాలంటీర్లు సేకరించటం, దాన్ని రాజకీయ పక్షాలతో పంచుకోవటం అత్యంత ప్రమాదకరం అని అన్నారు.. వాలంటీర్ల సేవలను గౌరవిస్తామని, కానీ వాలంటీర్లు వైకాపా కార్యకర్తల్లా పనిచేస్తాం , ప్రజలపై నిఘా పెడతాం అంటే సహించబోమని అన్నారు.

**రాష్ట్రమే నాకు ఫస్ట్:** వచ్చే ఎన్నికల్లో బిజెపితో పొత్తు ఉంటుందా? అని చిట్‌చాట్‌లో మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు.. తాను ఇపుడు పొత్తుల గురించి ఏమీ చెప్పలేనని, తనకు రాష్ట్రం, రాష్ట్ర ప్రయోజనాలే ఫస్ట్ అని చంద్రబాబు అన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిన సమయంలోతాను తిరిగి దాన్ని గాడిన పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. సీనియర్ పొలిటీషియన్‌గా అది తన బాధ్యత అని అన్నారు. ఒక వేళ ఆ పని తాను సమర్థవంతంగా చేయలేకపోతే తర్వాత ఆ బాధ నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుందని చంద్రబాబు అన్నారు.

**పద్మవిభూషణ్‌కు ఇచ్చేగౌరవం ఇదేనా?**

జగన్ తనను ప్రశ్నించినవారిపై దాడులుచేయటమే విధానంగా పెట్టుకున్నారని అన్నారు. పవన్‌కళ్యాణ్ ప్రశ్నిస్తే ఆయనపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేసి దాడి చేస్తున్నారని, తాను అడిగితే కూడ అదే తీరున వ్యవహరించారని అన్నారు. తాను అడిగాననే ప్రజావేదికను కూల్చివేశారని, తాను ఉంటున్నాను అని అద్దె ఇంటిపై అవినీతి ఆరోపణలు చేసి తనకు మరక అంటించే ప్రయత్నం చేశారని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను మీడియా సంస్థగా ప్రశ్నిస్తుంటే అక్కసుతోమార్గదర్శిపై కేసులు పెడతారని అన్నారు.. మార్గదర్శి చందాదారులు నోటీసులు ఇవ్వకుండా ఏంటని అన్నారు. అసలు వారిని ప్రశ్నించే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి లేదని అన్నారు. తన వేధింపులకు సహకరించాలని అధికారులపై జగన్‌ఒత్తిడి తెస్తున్నారని, ఇందులో భాగంగానే సిఐడి చీఫ్ సంజయ్ [illegible] వ్యవహరిస్తున్నారని అన్నారు. అధికారులు భయంతో నిబంధనలకు విరుద్ధంగా జగన్ కోసం పనిచేస్తున్నారని అన్నారు.దాదాపు 2 గంటలపాటు సాగిన ఈ చిట్‌చాట్‌లో మీడియా అనేక ప్రశ్నలకు చంద్రబాబునాయుడు సమాధానాలు ఇచ్చారు. మీడియా కేసులతో, ఒత్తిళ్లతో భయపడితే , రాష్ట్రానికి నష్టం చేసిన వాళ్లు అవుతారని చంద్రబాబు అన్నారు.

## పరిశ్రమల్లో స్థానికులకే 75శాతం ఉద్యోగాలు: విజయసాయిరెడ్డి



**అమరావతి, జులై 12, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని రకాల పరిశ్రమల్లో 75శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో సిఎం జగన్ పునరుద్ఘాటించారని రాజ్యసభ సభ్యుడు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్‌మీడియా వేదికగా బుధవారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. రూ.13,295 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు కానున్న వివిధరకాల పరిశ్రమల్లో 10,181 ఉద్యోగాలు కల్పనకు ఎస్ఐపిబి ఆమోదం తెలిపిందన్నారు. **2వేల గ్రామాల్లో ఆధునిక పద్దతిలో భూముల రీ సర్వే పూర్తి:** ఆధునిక పద్దతిలో భూముల రీసర్వే తొలిదశలో 2వేల గ్రామాల్లో రీసర్వే పూర్తయినట్టు తెలిపారు. దేశంలోనే ప్రప్రథమంగా ఈ గ్రామాలకు డిజిటల్ రికార్డులు చేసినట్లు తెలిపారు. ఆక్రమణ, [illegible] సహా రైతుల భూములకు హద్దులు నిర్దారించి అక్రమ పద్దతుల్లో మార్పులేని విధంగా డిజిటల్ రికార్డులు తయారుచేసినట్లు తెలిపారు. **అందరికి న్యాయం జగనేలా చూస్తా:** ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం జగన్మోహన్‌రెడ్డి పదవులు ఇచ్చి అవకాశాలు కల్పించారని విజయసాయిరెడ్డి అన్నారు. వివిధ నియోజకవర్గాల్లో పదవులు రాని ఒకరిద్దరి నాయకులకు కూడ న్యాయం జగనేలా పార్టీ చర్యలు తీసుకుంటుందని అన్నారు. తాడేపల్లిలోని కేంద్ర పార్టీ కార్యాలయంలో బుధవారం ఎంపి ఆయోధ్య రామిరెడ్డి నేతృత్వంలో కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు చెందిన నాయకులతోజరిగిన సమావేశంలో ఈ విషయం స్పష్టం చేశారు. అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పార్టీ నాయకులు, ప్రజలను కలుసుకుని వారి నుంచి వినతులు స్వీకరించారు.

# జనసేనాని కార్యకర్తపై చేయి చేసుకున్న సిఐ

## శ్రీకాళహస్తిలో ఉద్రిక్తత



పోలీసు స్టేషన్‌లో కార్యకర్త చెంపపై కొడుతున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,జూలై 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలో జనసేనాని అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌పై సాగుతున్న విమర్శలు, [illegible] ఆందోళనలతో జనసేనాని కార్యకర్తలు కూడా ఆందోళన కార్యక్రమాలను చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి వినూత కోట సారథ్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టుటకు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం పొద్దుపొడవక ముందు నుంచి పట్టణంలోని పెండ్లి మండపం సర్కిల్ వద్ద సిఐ అంజూ యాదవ్ సారథ్యంలో పోలీసులు మోహరించారు. జనసేన నాయకులు రావణాసురిడి ఆకారంలో 10తలల జగన్మోహన్‌రెడ్డిని రూపొందించుకున్నారు.

ఈ దిష్టిబొమ్మను దగ్ధం చేయాలని ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వినూత మాట్లాడుతూ మంగళవారం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను రాష్ట్ర వ్యాప్తంగా వాలంటీర్ల ముసుగుదలో వైసిపి కార్యకర్తలు దగ్ధం చేయటానికి నిరసిస్తూ బుధవారం వైసిపి కార్యకర్తలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. అయితే వాటిని పోలీసుల అడ్డుకోవటానికి సిద్ధమయ్యారు. అయితే నిరసన కార్యక్రమాలకు ఇంటి నుంచి బయలు దేరే ముందే నియోజకవర్గ ఇన్‌చార్జి వినూతనను హౌస్ అరెస్టు అంటూ అడ్డుకున్నారు. పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేయటానికి అనుమతించిన పోలీసులు తాము చేపట్టబోయే కార్యక్రమాలపై ఆంక్షలు ఎందుకు అని ప్రశ్నించారు. పోలీసుల చర్యలు ప్రతి పక్ష పార్టీలు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలుపుకునే అవకాశం కూడా లేకుండా చేస్తున్నారన్నారు. పోలీసులు పార్టీ కార్యకర్తల్లా ప్రతిపక్షాలపై కవ్వింపు చర్యలకు పాల్పడుతూ రెచ్చగొడుతూ కేసులు, నాన్ బెయిలబుల్ కేసులు బనాయిస్తున్నారని ప్రజా సమస్యలపై పోరాటలు చేస్తే నాన్‌బెయిల్‌బుల్ కేసులు నమోదుచేస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని వినూత ధ్వజ మెత్తారు. అయితే వినూతనను అరెస్టు చేయటంతో వారు తయారు చేసిన పది తలల రావాణాసురుడు జగన్ బొమ్మను దగ్ధం చేసారు.

**అక్రమ అరెస్టులు:చేయి చేసుకోవటం**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో గతంలో అధికార పార్టీలకు వ్యతిరేకంగా ఎన్నో ఆందోళనలు,ధర్నాలు, జరిగాయి కానీ ఎప్పుడూ పోలీసులు రెచ్చిపోయిన సంఘటనల్లేదు.

కానీ ప్రస్తుతం ముఖ్యంగా జన సేన నాయకులపై పోలీసులు కేసులు బనాయించటం బుధవారం శాంతియుతంగా ఆందోళనచేయటానికి వచ్చిన కార్యకర్తలను పోలీసులు బలవం తంగా పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్ళటం అక్కడ కొట్టేసాయి ప్రసాద్‌ను పైశాచి కత్వంగా చెంపలపై కొట్టడంతో పట్టణంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. దాంతో ప్రతిపక్షాలు పోలీసుల చర్యలపై శివమెత్తారు.



## సంక్షేమపథకాలే మా ప్రభుత్వానికి గొప్పవరం: మంత్రి దాడిశెట్టిరాజా

**తిరుమల,జులై 12ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజల సంతోషంగా ఉన్నారని రాష్ట్రరోడ్లుభవనాలశాఖమంత్రి దాడిశెట్టిరాజా తెలిపారు.రానున్న ఎన్నికల్లోనూ మళ్ళీ వైసిపి అధికారంలోకి వస్తుందని, ముఖ్యమంత్రిగా జగన్‌ను ప్రజలు ఆమోది స్తారని అన్నారు.బుధవారం ఉదయం కలియుగప్రత్యక్షదైవాన్ని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న మంత్రి రాజాకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లుచేశారు.ఉదయం విఐపి బ్రేక్‌దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారినిదర్శించుకున్నారు.టిటిడి అధికారులుస్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

# క్షేత్రస్థాయి ప్రణాళికలతోనే అభివృద్ధి

## ప్రత్యామ్నాయ నమూనాగా కేరళ
## ముఖాముఖిలో సిపిఎం కేంద్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎంఎ బేబి

**అనంతపురం, జులై 12 ప్రభాతవార్త బ్యూరో:** ప్రజల భాగస్వామ్యంతో క్షేత్రస్థాయి నుంచి ప్రణాళికలు రూపొందించడం, వాటి అమలు చేయడంతోనే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని సిపిఎం కేంద్ర పొలిట్‌బ్యూరో సభ్యులు ఎ.బేబి పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలోని డిపిసి సమావేశం హాల్‌లో సిపిఎం ఆధ్వర్యంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కేరళ ప్రభుత్వ నమూనా అన్న అంశంపై ముఖాముః కార్యక్రమం జరిగింది. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఓ.నల్లప్ప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మేధావులు, ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కేరళలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ముందు నుంచి అనుసరిస్తున్న ప్రత్యామ్నాయ విధానాలను గురించి వివరించారు. భారతదేశం పెట్టుబడిదారి దేశంగా ఉందని చెప్పారు. ఆ పరిమితులకు లోబడే ప్రజలకు ఏ మేరకు ప్రత్యామ్నాయం విధానాలు అవలంభించడం ద్వారా ప్రజలకు మేలు చేకూర్చవచ్చునో ఆలోచించి అమలు చేస్తోందని చెప్పారు. అందులో భాగంగానే పున:పంపిణీని ప్రజలకు అందే విధంగా అవసరమైన చర్యలు చేపడుతోందన్నారు. అందుకే దేశంలో ఎక్కడా లేని విధంగా కార్మికుల వేతనాలు ఇక్కడ ఎక్కువగా ఉటున్నాయని గుర్తు చేశారు. అదే విధంగా సామాజిక భద్రత విషయంలోనూ చర్యలు చేపడుతోందన్నారు. కేరళ రాష్ట్రంలో 85 లక్షల కుటుంబాలుంటే 65 లక్షల కుటుంబాలకు సామాజిక పింఛను సౌకర్యం కల్పిస్తోందన్నారు. ఇక అభివృద్ధికి సంబంధించి కూడా క్షేత్రస్థాయి నుంచి అంటే పల్లె స్థాయిలోనే ప్రణాళికను రూపొందించడం జరుగుతోందన్నారు. పంచాయితీ పరిధిలోనే ఆ గ్రామానికి ఏమి కావాలో నిర్ణయించిపైకి పంపిస్తారన్నారు. అందుకు అనుగుణంగానిధుల కేటాయింపులు జరుగుతాయన్నారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చాక ప్రణాళిక సంఘమే లేకుండా చేసిందని పేర్కొన్నారు. ఒక్క కేరళ రాష్ట్రంలో మాత్రం ప్రణాళిక మండళ్లు ఇప్పటికీ ఉన్నాయన్నారు. దానికి ఆర్థిక నిపుణులు వైస్ చైర్మన్‌గా ఉండి రాష్ట్రాభివృద్ధి ప్రణాళికలను అమలు చేయడం జరుగుతోందని వివరించారు. రాష్ట్ర బడ్జెట్‌లో 35 నుంచి 40 శాతం వరకు స్థానిక సంస్థలకే నేరుగా నిధులు కేటాయిస్తామని తెలిపారు. ప్రణాళికలన్నవిపై నుంచి జరగబోవన్నారు. దేశంలో విద్యకు సరైన ప్రాధాన్యత ఉండటం లేదని విమర్శించారు. దేశ రాజధాని ఢిల్లీ ఆనుకునివున్న హర్యానా రాష్ట్రంలో 25వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగానున్నాయని ఒక పత్రిక కథనమిచ్చిందని గుర్తు చేశారు. అదే కేరళలో ఈ కాలంలో కొత్తగా ఏడు లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా చేరారని తెలిపారు. ఆంగ్ల విద్య కోసం ప్రత్యేకంగా ఆరు వేల మంది ఉపాధ్యాయులను భర్తీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వరంగ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన పేపరు మిల్లు, విమానాశ్రయాలను ప్రైవేట్‌కు అప్పగించే ప్రయత్నం కేంద్రం చేస్తే, వాటిని రాష్ట్ర ప్రభుత్వం టేక్ ఓవర్ చేసి అభివృద్ధి బాటలో పయనింపచేస్తోందని గుర్తు చేశారు. కేరళ రాష్ట్రంలో ప్రజల భాగస్వామ్యం కూడా ఎక్కువనే చెప్పారు. ప్రధానంగా యువత కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. కోవిడ్ సమయంలో వారు చేసిన సేవలు అమోఘమన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి జరగాలంటే క్షేత్రస్థాయి నుంచి ప్రణాళికలు, విద్య, ఆరోగ్య తదితర అంశాలపై ప్రభుత్వాలు ప్రధానంగా దృష్టి సారించాల్సి ఉందన్నారు. భూ పంపిణీని చేపట్టాల్సి ఉందన్నారు. కేరళలో ముందు నుంచి వస్తున్న వామపక్ష ప్రభుత్వాలు వీటి అమలుకు అన్ని రకాల చర్యలు తీసుకుటూ ముందుకు పోతుండటంతోనే మానవాభివృద్ధి సూచికల్లోనూ కేరళ రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాలరంగయ్య, సావిత్రి, నగర కార్యదర్శి వి.రామిరెడ్డితో మానవ హక్కుల వేదిక నాయకులు చంద్రశేఖర్, ఎస్.ఎం.బాషా తదితరులు పురప్రముఖులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



ముఖాముఖిలో సీపిఎం కేంద్ర పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి

## మాజీ శాసన సభ్యుడు అల్లూరి మృతికి మంత్రి చెల్లుబోయిన విచారం

**విజయవాడ,జూలై12,ప్రభాతవార్తప్రతినిధి:** రాజోలు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు అల్లూరి కృష్ణంరాజు మృతి పట్ల రాష్ట్ర సమాచార,పౌరసంబంధాలశాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణగోపాల్(వేణు) తీవ్ర విచారణ వ్యక్తం చేసారు.ఆయన మరణవార్త విని భావోద్వేగానికి గురయ్యారు.కృష్ణంరాజు తనకు రాజకీయ జీవన ప్రధాత అన్నారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి తనను పరిచయం చేసింది,సన్నిహితుడును చేసిందన్నారు.నేటి రాత్రి ఆయన మీడియాతో మాట్లాడుతూ తల్లితండ్రులు తనకు జన్మనిస్తే,అల్లూరి తనకు రాజకీయ జీవితాన్ని అందించారన్నారు.సీఎం జగన్‌కు ఆయన అంటే ఎనలేని గౌరవ మన్నారు.అల్లూరి మరణంతో సీఎం జగన్ చలించిపోయారన్నారు. ప్రభుత్వ అధికార లాంఛనాలతో అల్లూరి అంత్యక్రియలు నిర్వహించాలని సీఎం జగన్ ఆదేశించారన్నారు.అల్లూరి మరణంతో పెద్ద దిక్కును కొల్పాయన్నారు.

## దుర్గమ్మకు ఆలయ సెక్యూరిటీ పవిత్ర సారె

**ఇంద్రకీలాద్రి, జులై 12, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ కనకదుర్గమ్మకు ఆలయ సెక్యూరిటీ ఏగిల్ సిబ్బంది ఆలయ ఈవో దర్బముళ్ల భ్రమరాంబను సన్మానించి పవిత్రసారె సమర్పణకు స్వాగతించగా ఆలయ ఈవో దర్బముళ్ల భ్రమరాంబ పవిత్ర సారె సమర్పణ కార్యక్రమంలో పాల్గొని బుధవారం బ్రాహ్మణవీధి, జమ్మిదొడ్డి కార్యాలయమునకు వచ్చి వేదపండితుల మంత్రోచారణల నడుమ జమ్మిదొడ్డిలోని దేవతా మూర్తులకు పూజలు నిర్వహించి, అనంతరం మంగళవాయిధ్యముల నడుమ ఊరేగింపుగా కనక దుర్గానగర్, మహామండపం మీదుగా మేళతాళాలు, కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాల నడుమ అంగరంగ వైభవముగా అమ్మవారి ఆలయమునకు చేరుకొని అమ్మవారికి పవిత్ర సారె సమర్పించి, పూజలునిర్వహించిన అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఈవో దర్బముళ్ల భ్రమరాంబ ప్రసాదము, శేషవస్త్రము, చిత్రపటము అందచేశారు. ఆలయ ఏగిల్ సెక్యూరిటీ విభాగ సిబ్బంది, సీతారాంపురం నుండి సుభాషిణి బృందం 200 మంది, నరసారావుపేట నుండి దుర్గామల్లేశ్వరి బృందం 50 మంది, విజయవాడ నుండి పి.వసంతరావు బృందం 60మంది మరియు ఇతర బృందములు మొత్తం 700 మంది పైగా భక్తులు అమ్మవారి పవిత్ర సారె సమర్పించుటకు రాగా ఆలయాధికారులు వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించి 6వ అంతస్థులో సారె సమర్పణ, పూజలు అనంతరం అమ్మవారి దర్శనం ఏర్పాటుచేసి, అనంతరం అందరికి వేదాశీర్వచనం అందచేయడమైనది.



ఆశీర్వచన మండపంలో న్యాయమూర్తి కుటుంబమునకు అమ్మవారి చిత్రపటం అందిస్తున్న వేదార్చకులు

**స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ ఎవి రవీంద్రబాబు కుటుంబ సభ్యులతో సహా రాగా ఆలయాధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించి, స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేద పండితుల ఆశీర్వచనం అందచేయగా, ప్రసాదము, శేషవస్త్రము, అమ్మవారి చిత్రపటము అందచేశారు.

**నిత్యాన్నదాన పథకమునకు విరాళం :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన పథకమునకు తిరుమూరుకు చెందిన సిహెచ్ రాధాకృష్ణమూర్తి కుటుంబ సభ్యులతో కలసి రూ.2,00,116/-లు అన్నదాన విరాళమును ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ట్రస్టు బోర్డు సభ్యులు బచ్చు మాదవీకృష్ణ, దేవిశెట్టి బాలకృష్ణలకు, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలికి చెందిన బొడ్డపాటి రజనీ నాగలక్ష్మి కుటుంబ సభ్యులతో కలసి రూ.1,01,116/-లు అన్నదాన విరాళాన్ని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబకు అందించగా దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించి, దర్శనానంతరం ప్రసాదము, శేషవస్త్రము, అమ్మవారి చిత్రపటము అందచేశారు.



ఊరేగింపుగా పవిత్ర సారె సమర్పణకు వస్తున్న సెక్యూరిటీ సిబ్బందితో ఆలయ ఇఒ

# రాష్ట్రంలో సైకో ప్రభుత్వానికి ముగింపు పలకాలి: లోకేష్



బహిరంగసభలో మాట్లాడుతున్న నారా లోకేష్

**కొండాపురం(నెల్లూరు), జులై 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న సైకో జగన్ ప్రభుత్వానికి 2024 జరగనున్న ఎన్నికలలో ముగింపు పలకాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం కొండాపురం మండలం రామానుజాపురం నుండి కొమ్మి అగ్రహారం, పార్లపల్లి, కొండాపురం వరకు సుమారు 18 కిలోమీటర్లు నారా లోకేష్ యువగళం పాదయాత్ర కొనసాగింది. ఈ పాదయాత్రకు అడుగడుగునా ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు నీరాజనం పలికారు. పూలవర్షం కురిపిస్తూ లోకేష్‌కు స్వాగతం పలికారు. భారీ గజమాలలతో నారా లోకేష్‌ని సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. నారా లోకేష్ దారి పొడవునా ప్రజల్ని పలకరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భోజనం అనంతరం కొండాపురంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. అశేష జనవాహినుద్దేశించి నారా లోకేష్ మాట్లాడారు. ఒక్కసారి అవకాశం ఇవ్వాలని గద్దెనెక్కిన జగన్‌రెడ్డి రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్‌రెడ్డి పాదయాత్ర చేసిన సమయంలో అమ్మఒడి, సంపూర్ణ మద్యపాన నిషేధం, ఆరోగ్యశ్రీ, జగనన్న పక్కా గృహాలు, చాలా సంక్షేమ పథకాలు చెప్పారన్నారు. అధికారం చేపట్టిన తర్వాత జగన్‌రెడ్డి ఇంటిలో ఒక పిల్లాడికే అమ్మఒడి వేస్తున్నారన్నారు. వీటిని ఇవ్వడానికి కూడా చాలా కారణాలు చెప్పి చాలా మంది విద్యార్థులకు ఈ పథకం రాకుండా చేశారన్నారు. అంగన్‌వాడీ టీచర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కలెక్టరేట్ వద్ద ధర్నాలు చేస్తుంటే వారిని పోలీసుల చేత చితకబాదిస్తున్నాడన్నారు. నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేదన్నారు. అమ్మకు అన్నం పెట్టని వాడు అంగన్‌వాడీ టీచర్లకు బంగారు గాజులు చేయిస్తానని వరాలు జల్లు కురిపిస్తున్నాడని ఎద్దేవ చేశారు. ప్రత్యేక విమానంలో ఢిల్లీకి ప్రధానమంత్రి మోడీని కలిసేందుకు నెలకు మూడు సార్లు వెళ్తాడన్నారు. ప్రతిసారి బాబాయ్ హత్యకేసులో చార్జ్‌షీట్‌లో భారతిరెడ్డి పేరు లేకుండా చేసుకునేందుకు, అవినాష్‌రెడ్డిని కాపాడుకునేందుకు ఇలా సొంత ప్రయోజనాల కోసమే ఢిల్లీకి వెళ్తున్నాడని విమర్శించారు. సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి స్వయంగా మద్యం తయారు చేసి అమ్ముకుంటున్నాడన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలన్నారు. వచ్చేది మన ప్రభుత్వమేనని ప్రతి సమస్య పరిష్కరించేందుకు మన నాయకుడు చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. చెల్లిని, తల్లిని బజారులో వదిలేసిన ఘనత ఈ జగన్‌రెడ్డికే దక్కిందన్నారు. జగన్‌రెడ్డి పాలనలో దళితులకు చాలా అన్యాయం జరుగుతుందన్నారు. ప్రజలు అన్యాయాలు చూస్తున్నారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ఇంటిలో చదివే ప్రతి పిల్లాడికి అమ్మకు వందనం పథకం ద్వారా 15 వేల రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే సంవత్సరానికి ఉచితంగా మూడు సిలిండర్లు అందిస్తామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి అందజేస్తామన్నారు. అనంతరం ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు తనని మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. మూడు సంవత్సరాలలో మూడు సార్లు జగన్మోహన్‌రెడ్డి వద్దకు వెళితే నీకు సర్వేలు సక్రమంగా లేవని నీకు ఈసారి సీటు ఇవ్వనని చెప్పారన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చనిపోయిన సమయంలో ఆ కుటుంబానికి వుండి జగన్మోహన్‌రెడ్డితో నడిస్తే చివరకు మమ్మల్ని ఈ విధంగా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు తన హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈ సభలో ఎమ్మెల్యేలు అనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు చెంచలబాబు యాదవ్, కంభం విజయరామిరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడిపి జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ అస్తిత్వానికి విఘాతం

**కార్యాలయాన్ని ఆక్రమించినా అడ్డుకోలేని యంత్రాంగం**

**జగ్గయ్యపేట, జూలై 12, ప్రభాతవార్త :** ఎవరేమనుకుంటే మాకేంటి మా మద్దతు దారులు చట్టవ్యతిరేకంగా వ్యవహరించినా, ప్రభుత్వ స్థలాలను దర్జాగా కబ్జాచేసినా వ్యతిరేకించం పైగా వారికి సహకరిస్తాం అన్నట్లుగా ప్రభుత్వ పాలకులు వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు, ఆరోపణలు వచ్చాయి. అయినా వేటిని ఖాతరు చేయం అనే రీతిలో మున్సిపల్ పాలకులు వ్యవహరిస్తున్న తీరుపై సిటిజనులు, నెటిజనులు విమర్శనాస్త్రాలు సంధిస్తున్నా స్పందన లేకపోయింది. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ జరుగున్న ఆక్రమణల పర్వం అధికార వైఎస్ఆర్‌సిపికి మైలేజ్ ఇస్తాయని భావించటం ఆత్మహత్యాసదృశ్య మేనని విద్యావంతులు ముక్కుమీద వేలువేసుకుంటున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఆక్రమించు అనుభవించు అనే నానుడి కొనసాగు తోంది. గతేడాది మున్సిపల్ కార్యాలయం ఎదుటగల ఐడిఎస్ఎంటి మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ దిగువ భాగంలో భవనానికి మార్జిన్‌గా వదిలిన ఖాళీ స్థలాన్ని ఆక్రమించి ఒక దుకాణాన్ని పక్కాగా సిమెంట్ కాంక్రీట్ నిర్మాణం చేసిన సందర్భంలో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు వ్యతిరేకించి కౌన్సిల్‌లో డీసెంట్ సమర్పించినా ఆక్రమణను అధికారపార్టీ అడ్డుకోకుండా సమర్థిస్తూ నిర్మాణాన్ని పూర్తిచేయించి వ్యాపారం కొనసాగేందుకు సదరు షాపును ప్రారంభించిన విషయం తెలిసిందే. అంతే కాకుండా ఈఆక్రమణకు కౌన్సిల్ సమావేశంలో మద్దతునిచ్చి తమ స్వామి భక్తిని సైతం ప్రదర్శించారు. తదనంతరం పాత మున్సిపల్ కార్యాలయ భవనాన్ని అద్భుతమైన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేస్తున్న అధికారపార్టీ నేతలు కార్యాలయ గోడను కూల్చి కార్యాలయ ప్రాంగణాన్ని ఆక్రమిస్తూ ఒక బడ్డీకొట్టు ఏర్పాటు చేసిన సంఘటనపై ప్రజావ్యతిరేకత, ప్రతిపక్షాల ఆరోపణల నేపథ్యంలో బడ్డీని తొలగించి దాన్ని మున్సిపల్ హెడ్‌వాటర్ వర్క్స్ యూనిట్‌కు తరలించారు. పోలీసులకు కూడా నాడు మున్సిపల్ యంత్రాంగం ఫిర్యాదుచేసింది. అయితే ప్రస్తుతం తిరిగి అదే బడ్డీకొట్టును తిరిగి యధావిధంగా ఆక్రమిత మున్సిపల్ కార్యాలయ భవనంలో మళ్ళీ ఏర్పాటుచేశారు. మున్సిపాల్టీ ఆధీనంలోవున్న బడ్డీని తిరిగి ఎవరు బయటకు తీసుకువచ్చారు, మళ్ళీ నిర్భయంగా ఆక్రమిత కార్యాలయ స్థలంలో ఎలా ఏర్పాటు చేశారనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది. మున్సిపల్ యంత్రాంగం దీనిపై విచారణ జరుపుతున్నట్లు చెపుతోంది. ఇదే పని ప్రతిపక్ష పార్టీలకు చెందిన అనుయాయులు ఎవరైనా చేస్తే చప్పుడు కాకుండా ఇప్పటిలా ఊరుకుంటారా అనే ప్రశ్నలకు అధికారపార్టీ నుండి ఎలాంటి స్పందన లేకుండా పోయింది. విశేషం ఏమిటంటే ఈదఫా ప్రతిపక్ష తెలుగుదేశంపార్టీ వారు కూడా ఈఆక్రమణపై పెదవి విప్పలేదు. వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని జగ్గయ్యపేటకు విచ్చేసి సభలో పాల్గొని ప్రసంగించిన విషయం తెలిసిందే. ఇదే సభకు కూతవేటు దూరంలో ఈఆక్రమణ జరుగటం గమనార్హం. ఈనేపథ్యంలో మున్సిపల్ పాలకపక్ష అస్థిత్వం ప్రశ్నార్థకంగా మారిపోయింది. అధికారులు మాత్రం చేదునిజాన్ని మింగలేని, కక్కలేని పరిస్థితిలో మల్లగుల్లాలు పడుతున్నారు మరి !



మున్సిపల్ పాత కార్యాలయంలోకి చొచ్చుకుపోయి మరీ రెండో విడత ఆక్రమించి బడ్డీకొట్టు

# ఎపికి విపత్తునిధులు రూ.493.60 కోట్లు

## తెలంగాణకు రూ.188.80 కోట్లు విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై12:** దేశ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వానలు,వరదల కారణంగా కొన్ని రాష్ట్రాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉత్తరాదిలో భారీ వర్షాల వల్ల జనజీవనం అస్తవ్యస్తమైంది. ఈ నేపథ్యంలో కేంద్రం ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. కేంద్రం బుధవారం విపత్తు నిధులను విడుదల చేస్తున్నట్లు తెలిపింది. కాగా, భారీ వర్షాలు,వరదల నేపథ్యంలో నిధుల విడుదల మార్గదర్శకాలను కేంద్రం సడలించింది. గతేడాది యుటిలైజేషన్ సర్టిఫికేట్ల కోసం ఎదురుచూడకుండా నేరుగా నిధులను విడుదల చేసింది. ఇక,ఏపీకి రూ.493.60 కోట్లు,తెలంగాణకు రూ.188.80 కోట్లు,మహారాష్ట్రకు అత్యధికంగా రూ.1,420.80 కోట్లు విడుదల చేసింది. అరుచాల్‌ప్రదేశ్‌కు రూ.110.40 కోట్లు, అస్సాంకు రూ.340.40 కోట్లు, బిహార్‌కు రూ.624.40 కోట్లు, చత్తీస్‌గఢ్‌కు రూ.181.60 కోట్లు, గోవాకు రూ.4.80 కోట్లు, గుజరాత్‌కు రూ.584 కోట్లు, హర్యానాకు రూ. 216.80 కోట్లు, హిమాచల్‌ప్రదేశ్‌కు రూ.180.40 కోట్లు, కర్ణాటకకు రూ.348.80 కోట్లు, కేరళకు రూ.138.80 కోట్లు, మణిపూర్‌కు రూ.18.20 కోట్లు, మేఘాలయకు రూ.27.20 కోట్లు, మిజోరంకు రూ.20.80 కోట్లు, ఒడిశాకు రూ.707.60 కోట్లు, పంజాబ్‌కు రూ.218.40 కోట్లు, తమిళనాడుకు రూ. 450 కోట్లు, త్రిపురకు రూ. 30.40 కోట్లు, ఉత్తరప్రదేశ్‌కు రూ.812 కోట్లు, ఉత్తరాఖండ్‌కు రూ.413.20 కోట్లు నిధులను కేంద్రం విడుదల చేసింది.

# కెసిఆర్ విధానాల వల్లే ఒయుకు ఈ దుస్థితి

## మాజీ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళి

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ విధానాలవల్లే ఉస్మానియా యూనివర్సిటీ నిర్వాహణ అస్థవ్యస్తంగా తయారైందని మాజీ ఐఏఎస్ అధికారి అకునూరి మురళి అన్నారు. ఈ మేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సేవ్ ఉస్మానియా పేరుతో పొలిటికల్ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి అకునూరిమురళితోపాటుఓయూ జేఏసీ నాయకురాలు బాలలక్ష్మీ, టిజెఎఫ్ నాయకులు కుమార్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా అకునూరి మురళి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ,బిసిలను చదువుకు దూరంగా ఉంచాలనేకుట్రలో భాగంగానే యూనివర్సిటీల్లో మౌళిక సదుపాయాలు కల్పించడం లేదన్నారు.

# లచ్చపేటలో మైనర్ ప్రేమజంట ఆత్మహత్య

**దుబ్బాక, జులై 12, ప్రభాతవార్త:** మైనర్ ప్రేమజంట ఆత్మహత్య చేసుకున్న సంఘటన దుబ్బాక పరిధిలో లచ్చపేట వార్డులో బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం.. దుబ్బాకలోని లచ్చపేట వార్డు కౌన్సిలర్ కురపాటి బంగారయ్య మనవడైన కురపాటి భగీరథ(17) దుబ్బాకకు చెందిన తోట్ల నేహ(16) దుబ్బాకలో ప్రైవేట్ పాఠశాలలో ఇంటర్‌మీడియట్ చదువుకుంటున్నారు. భగీరథ తల్లిదండ్రులు కొంతకాలంగా దుబ్బాకలో అద్దెకు ఉంటున్నట్లు తెలిపారు. భగీరథ, నేహల మధ్య కొంతకాలంగా ప్రేమ వ్యవహారం నడుస్తున్నది. తమ ప్రేమను పెద్దలు ఎక్కడ అంగీకరించరో ఆనే అపోహతో భగీరథ ఇంటిలో ఎవరులేని సమయంలో భగీరథ, నేహలు బుధవారం తెల్లవారుజామున ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. భగీరథ మంగళవారం అర్థరాత్రి నుండి కనబడకపోవడంతో తల్లిదండ్రులు తమ కొడుకు కోసం వెతకసాగారు. చివరగా లచ్చపేటలో తమ ఇంటికి వచ్చి చూడగా దూలానికి ఉరివేసుకుని ఉన్న దృశ్యాన్ని చూసి కుప్పకూలిపోయారు. విషయాన్ని గమనించిన స్థానికులు దుబ్బాక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలను సేకరించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను శవపరీక్ష నిమ్మితం దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



ఘట్‌కేసర్‌లో బుధవారం జరిగిన అఖిలపక్ష సమావేశంలో మాట్లాడుతున్న టిజెఎస్ అధ్యక్షుడు కోదండరామ్

# రైలు వంతెన నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

## పనులు తక్షణమే ప్రారంభించాలి: కోదండరామ్

**ఘట్‌కేసర్, జులై 12, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో రైల్వేగేటుపై నిర్మిస్తున్న ఆర్‌ఓబీలో ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి వెంటనే పెండింగ్ పనులు చేపట్టాలని తెలంగాణ జనసమితి పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మున్సిపల్ పటేల్‌నగర్‌లోని శ్రీవాసవీఆర్యవైశ్యకళ్యాణ మండపంలో బుధవారం జరిగిన అఃలపక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైల్వేవంతెన పనులు చేపట్టి 13 ఏళ్లు దాటినా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయకపోవడాన్ని నిరసిస్తూ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో అఃలపక్ష సమావేశం నిర్వహించారు. బిజెపి, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, బిఎస్‌పీ నాయకులు హాజరై ఆర్‌ఓబీపై మంత్రి మల్లారెడ్డి నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు. కోదండరామ్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ఫ్లైఓవర్లు వేగంగా పూర్తి చేస్తున్న ప్రభుత్వం ఇక్కడ మాత్రం 13 ఏళ్లుగా అసంపూర్తిగా పెట్టడంతో రైల్వే గేటు కారణంగా వివిధ వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని వెంటనే అవసరమైన నిధులు మంజూరు చేసి వంతెన పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈసమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ కాంగ్రెస్ జడ్పీఫ్లోర్‌లీడర్ హరివర్ధన్‌రెడ్డి, బిజెపి రూరల్ జిల్లా అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాలమల్లేశ్, సీపీఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కొమటి రవి, టిడిపి మల్కాజ్‌గిరి పార్లమెంట్ అధ్యక్షులు అశోక్‌కుమార్‌గౌడ్, ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, టిడిపి మేడ్చల్ ఇంచార్జ్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# తాత ఆశీస్సులు.. నాన్న స్ఫూర్తితోనే ప్రభుత్వ పాఠశాల దత్తత

- మొదటిసారి గౌలిదొడ్డి స్కూల్‌కు వచ్చినప్పుడు కన్నీళ్లు వచ్చాయి: కెసిఆర్ మనవడు హిమాన్షు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జులై 12, ప్రభాతవార్త:** తన తాత తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులు, తండ్రి తెలంగాణ ఐటిశాఖ మంత్రి కెటిఆర్ స్ఫూర్తితోనే ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమస్యలను దూరం చేసేందుకు నడుం బిగించి పాఠశాల మరమ్మతుకు పూనుకున్నానని ముఖ్యమంత్రి కెసిఆర్ మనుమడు కె.హిమాన్షురావు అన్నారు. ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో చదువుతున్న హిమాన్షు తన స్కూల్ కమ్యూనిటీ యాక్షన్ సర్వీస్(సిఎఎస్) అధ్యక్షుడిగా గౌలిదొడ్డి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మరికొంతమంది విద్యార్థులతో కలిసి దత్తత తీసుకొని మరమ్మతు చేయించాడు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు నిర్వహించి 90లక్షల రూపాయల నిధులను సమకూర్చడంతో పాటు సదరు నిధులతో పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, పాఠశాలలో అదునాతన బెంచీలు, బ్లాక్‌బోర్డులు, లైబ్రరీ గది, డైనింగ్ గది, ఉపాధ్యాయుల గది, భోజనశాల, పాఠశాల చుట్టు ప్రహరీగోడ, వాటర్ ప్యూరిఫయర్‌లను ఏర్పాటు చేశారు. పూర్తి అభివృద్ధి చేసి అధునాతనంగా తీర్చిదిద్దిన గౌలిదొడ్డి ప్రభుత్వ పాథమిక పాఠశాలను బుధవారం తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పబ్లిక్ మీటింగ్‌లో హిమాన్షురావు మొదటిసారి ప్రసంగించి ఆకట్టుకున్నాడు. చదువుకున్న వ్యక్తి గత రెండు సంవత్సరాలుగా ఈ పాఠశాలతో ప్రత్యేక అనుబంధం ఉందని, ఇప్పటికి 30సార్లు ఈ పాఠశాలకు వచ్చినట్లు తెలిపాడు. మొదటిసారి 2022లో సిఎఎస్ అధ్యక్షుడిగా ఈ పాఠశాలకు వచ్చినప్పుడు పాఠశాల పరిస్థితి చూసి కళ్లవెంట నీళ్లు వచ్చాయన్నాడు. సరైన మౌలిక సదుపాయాలు లేకుండా, పందుల సంచారంతో విద్యార్థుల అవస్థలు చూసి చలించిపోయానని అన్నారు. కేవలం మొక్కలు నాటడం, ప్రహరీగోడ కట్టడంతోనే సరిపెట్టకుండా కెసిఆర్ పేరునిలబెట్టే విధంగా ప్రభుత్వ పాఠశాలకు ఏదైనా చేయాలని భావించానని, వెంటనే తమ స్కూల్ కోఆర్డినేటర్‌కు విషయం చెప్పి వారి అనుమతితో నిధుల సమీకరణ చేపట్టామన్నారు. సిఎఎస్ అధ్యక్షుడిగా రెండు కార్యక్రమాల ద్వారా 40లక్షల నిధులు సమీకరించి, డిఈసి ఇన్ఫ్రా అందించిన మరిన్ని నిధులతో మొత్తం 90లక్షల నిధులను జమ చేసినట్లు తెలిపాడు. ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకునేందుకు తన తాత కెసిఆర్ మొదటి స్ఫూర్తి అని, చదువుకున్న సమాజం సమాజంలో ఉన్న సమస్యలను ఏవిధంగా పరిష్కరిస్తుందో తన చిన్నతనం నుంచి కెసిఆర్ చెప్పేవాడని అన్నారు. ప్రభుత్వ పాఠశాల మరమ్మతు గురించి తన తండ్రితో చెప్పినప్పుడు తాను చదువులో వెనుకబడినా, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 100మందికి ఉపయోగపడితే ముందుకు వెళ్లమని సూచించాడన్నారు.

### ప్రభుత్వ విద్యావిధానం రూపురేఖలు మార్చిన ఘనత కెసిఆర్‌దే: మంత్రి సబితా ఇంద్రారెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా విధానాన్ని సమూలంగా ప్రక్షాలన చేసి కార్పొరేట్ విద్యార్థులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను తయారు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. కెసిఆర్ ఆదర్శాలు, ముందుచూపును కెటిఆర్ పుణికిపుచ్చుకుంటే, కెటిఆర్ సామాజిక స్పృహకు నిదర్శనంగా హిమాన్షు నిలుస్తున్నాడన్నారు. పుట్టిన రోజు నాడు ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకొని, విద్యార్థుల అభివృద్ధి కోసం పాటుపడడం అభినందనీయమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను సైతం అంతర్జాతీయ స్థాయిలో నిలదొక్కుకునే విధంగా తయారు చేయడం కోసం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను ప్రవేశపెట్టామని, దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో 1వెయ్యి కొత్త గురుకుల పాఠశాలలను ప్రారంభించామన్నారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను రెండింతలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సాయిబాబా, ఓక్రిడ్జ్ స్కూల్ ప్రిన్సిపాల్ దిపికా, సిఎఎస్ కోఆర్డినేటర్ శాలినీలతో పాటు విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.


నూతన తరగతి గదులను ప్రారంభిస్తున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే గాంధీ, సిఎం కెసిఆర్ మనవడు హిమాన్షురావు తదితరులు

# నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నట్లు నిరూపిస్తే రాజీనామా

## కాంగ్రెస్ ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సవాల్

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతులకు పేరుకే 24 గంటల విద్యుత్ ఇస్తున్నారని భువనగిరి కాంగెస్ ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. గంట కూడా విద్యుత్ సక్రమంగా ఇవ్వడంలేదని విమర్శించారు. నాణ్యతమైన విద్యుత్ ఇస్తున్నట్లు నిరూపిస్తే తన ఎంపి పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. 'సిద్దిపేట సిరిసిల్ల గజ్వేల్ ఎక్కడి సబ్‌స్టేషన్ వద్దకైనా వెళ్దామని నిరంతరాయంగా విద్యుత్ ఇస్తున్నట్లు నిరూపించాలన్నారు. పదిగంటలు కరెంటు ఇస్తే కెసిఆర్, కెటిఆర్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేస్తాను. సబ్‌స్టేషన్ లాక్ బుక్కుల్లో 24గంటలు కరెంటు ఇస్తున్నట్లు చూపితే జీవితాంతం బిఆర్ఎస్‌కు సేవచేస్తాను. ఒక్కొక్క ఎమ్మెల్యే వెయ్యికోట్లు తిన్నది అరగక ధర్నాలు చేస్తున్నారు. నా సవాల్‌కు ఎవడొస్తారో రండి కనీసం ఆరుగంటల కరెంటు ఇస్తున్నారో చూపించండి' అని ఎంపి కోమటిరెడ్డి సాహసంతో సవాల్ చేశారు. మిగులు బడ్జెట్‌తో ఏర్పాటైన రారష్ట్రంలో ఉద్యోగులకు సక్రమంగా వేతనాలు ఇచ్చేపరిస్థితి లేదని ఆరోపించారు. మూడు గంటలు కావాలా లేక మూడు పంటలు కావాలా అని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కొమటిరెడ్డి మండిపడ్డారు. కావాలని సత్యాగ్రహ దీక్షభగ్నం చేయడానికి బిఆర్ఎస్ చేస్తున్న కుట్ర అని ఆరోపించారు. కాంగ్రెస్ బలపడుతోందనే భయంతోనే లేని విషయాన్ని ఉన్నట్లుగా బిఆర్ఎస్ సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి వామపక్ష విద్యార్థి సంఘాల యత్నం




**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** వామపక్ష విద్యార్థి సంఘాలు బుధవారం మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి యత్నించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ,ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు విద్యార్థి సంఘాలు పాల్గొన్నాయి. విద్యార్థులు ర్యాలీగా మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి రావడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో వారు రోడ్డుపైనే బైటాయించారు. వెంటనే పోలీసులు వారిని ఈడ్చుకెళ్ళి వాహనాల్లో ఎక్కించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ బడ్జెట్ లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారున. ప్రైవేట్ విద్యాసంస్థలల్లో ఫీజుల్లో జరుగుతున్న దోపిడీని అరికట్టాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రాణం పోసుకుంటున్న మొలకలు

## చిగురిస్తున్న పంట చేలు

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** తెలంగాణలో అడపాదడపా పడుతున్న వానలతో వివిధ పంటలు ప్రాణం పోసుకుంటున్నాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో రెండు మూడు రోజులుగా ఒక మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పత్తి, వరి నారుమళ్లు, కరివెద విధానంలో వేసిన వరి పైర్లు, మిర్చి తదితర పంట చేలు ప్రాణం పోసుకుంటున్నాయి. ఇదే సమయంలో రైతులు వ్యవసాయ పనులను వేగవంతం చేశారు.

కాగా రుతుపవనాల జాప్యం, రాష్ట్రంలోకి ప్రవేశించినా వర్షాలు లేక మండే ఎండలతో వివిధ పంటలు దెబ్బతిన్నాయి. వర్షాలపై ఆధారపడిన భూముల్లో పెట్టిన విత్తనాలు ఎండిపోగా, అంతంత మాత్రంగా వచ్చిన మొలకలు కూడా ఎండిపోయి. దీంతో 15 నుండి 25 వేల రూపాయల వరకూ నష్టాలు చవిచూడాల్సిన దుస్థితి ఏర్పడింది. రాష్ట్రంలోకి రుతుపవనాలు మూడు వారాలు ఆలస్యం కావడంతో ఆందోళనపడ్డ రైతు రెండు రోజుల పాటు తొలకరి వర్షాలు కురియగానే సంబరంగా సాగు పనులు చేపట్టారు. కానీ ఆ సంబురం ఎక్కవ రోజులు నిలవ లేదు. అలాగే అడపాదడపా కురిసిన వర్షాలకు విత్తనాలు పెట్టి ఆశగా వానాల కోసం ఎదురు చూస్తున్నారు. అయితే రోజులు గడుస్తున్నా వర్షాలు లేక, వేసవిని తలపిస్తున్న ఎండలతో విత్తనాలు పెట్టిన రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. జూన్ నెల పోయి, జూలై వచ్చినా వర్షాలు పడకపోవడం ఇప్పటికే పంటలు రెండు సార్లు వేసి ఎండిపోయి దెబ్బతినడంతో రైతులు నష్టపోయారు. రుతుపవనాలు రాక జాప్యం అయినా వర్షాలు వస్తాయనే ఆశతో పాటు, అదను దాటిపోతోందనే భయంతో రాష్ట్రంలోని పలువురు రైతులు ఒకసారి విత్తనాలు వేసినా వానలు రాక అవి మొలకెత్త లేదు. రెండో సారి విత్తనాలు విత్తినప్పుడు వర్షాలు ఒక మోస్తరుగా కురిసి నిలిచిపోయాయి. మళ్లీ ఎండల తీవ్రత పెరగడంతో రెండోసారి విత్తిన విత్తనాలు మొలకలు వచ్చే అవకాశం లేకపోగా, వచ్చిన మొలకలు ఎండిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో గత నాలుగు రోజులుగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండటంతో ఎండిపోతున్న మొక్కలు మళ్లీ జీవం పోసుకుంటున్నాయి.

# గొర్రెల పంపిణీకి రూ.6,100 కోట్లు

## పశు సంవర్థక శాఖ ప్రతిపాదన

**హైదరాబాద్, జులై 12, ప్రభాతవార్త:** నిధుల కొరతతో గొర్రెల పంపిణీకి అవాంతరాలు ఎదురవుతున్నాయి. రెండో విడత గొర్రెల పంపిణీకి దాదాపు 6,100 కోట్ల రూపాయల మేర నిధులు అవసరం అవుతాయని పశు సంవర్థక శాఖ ప్రతిపాదించింది. రెండో విడతలో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3.50 లక్షల యూనిట్లకు గాను లబ్దిదారుల నుండి వారి వాటాగా 1,521.25 కోట్ల రూపాయలను సేకరిస్తున్నారు. లబ్దిదారుల వాటా పోను మరో 4,570 కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని అంచనా. అయితే ఈ నిధుల సేకరణ పెద్ద సమస్యగా తయారైంది. రెండో విడత గొర్రెల పంపిణీకిగాను అవసరమైన నిధులను రుణంగా ఇచ్చేందుకు ఎన్సీడీసీ ముందుకు వచ్చింది. దీంతో పశు సంవర్థక శాఖ రెండో విడత గొర్రెల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించింది. అయితే తదుపరి మారిన మార్గదర్శకాలతో ఎన్సీడీసీ గొర్రెల పంపిణీకి రుణం ఇచ్చేందుకు తిరస్కరించినట్లు తెలియవచ్చింది. ఈ నేపథ్యంలో ఈ నిధులను సమకూర్చడం పశుసంవర్థక శాఖకు పెద్ద సవాలుగా మారింది.

# సివిల్స్ ప్రిలిమ్స్ కోచింగ్..

## 16న ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 12:** తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సివిల్స్ ప్రిలిమ్స్,మెయిన్స్‌కు కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 16వ తేదీన ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్‌ను నిర్వహించనున్నారు. ఈ మేరకు స్టడీ సర్కిల్ డైరెక్టర్ అలోక్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. మొత్తంగా ఉచిత కోచింగ్ 150 మందిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. గతంలో సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు నేరుగా అడ్మిషన్ అందిస్తామని వివరించారు.

# ఐదు కోట్ల చోరీ ఘటనలో వాచ్‌మన్ కుటుంబం పరార్

## ముంబై బస్టాండ్‌లో నిందితులను పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్ (బేగంపేట), జులై 12, ప్రభాతవార్త :** ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కల్సి రిసార్ట్‌కి వెళ్లి ఒక రోజు తరువాత తిరిగి ఇంటికి వచ్చి చూసే సరికి ఇంటికి ఉన్న తాళం పగులగొట్టి ఇంట్లోని అల్మారాలోని బంగారు,వెండి వస్తువులతోపాటు నగదు చోరీకి గురైన సంఘటన రాంగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో జరిగింది.ఈ సంఘటన జరిగిన 24 గంటల వ్యవధిలోనే రాంగోపాల్‌పేట పోలీసులు ఛేదించారు. ముఠాలోని సభ్యులు ముంబై నుంచి నేపాల్ వెళ్లేందుకు ముంబై బస్టాండ్ లో వాచ్‌మెన్ కమల్ అతని కుటుంబ సభ్యులు బస్సు కోసం వేచి చూస్తుండగా పోలీసులు గుర్తించారు.వెంటనే పోలీసులను చూసిన కమల్ పారిపోగా మిగతా వారిని పట్టుకుని సొత్తు రికవరీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం.వివరాలిలా ఉన్నాయి.సికింద్రాబాద్ పీజీ రోడ్డు జవహర్ నగర్ కాలనీ, పీజీ టవర్స్ ఫ్లాట్ నెంబర్ 101,102 ఓం టవర్స్‌లో స్టీల్ వ్యాపారి రాహుల్ గోయల్ తన సోదరులతో కలిసి 20 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాడు. రాణిగంజ్‌లో ఐరన్ వ్యాపారం చేస్తున్నాడు.ఈ నెల 9వ తేదీన ఉదయం గం 11లకు ఇంటికి తాళం వేసి తన కుటుంబ సభ్యులతో కల్సి రాత్రి బస చేసేందుకు గ్రీన్ ఫీల్డ్ రిసార్ట్‌కు వెళ్లాడు.10వ తేదీన వచ్చి చూస్తే ఇంటి మెయిన్ డోర్ తాళం పగుల గొట్టి ఇంట్లోని సామాన్లన్నీ చిందరవందరగా పడవేసి ఉన్నాయి.ఆందోళనకు గురై ఇంట్లోకి వెళ్లి అల్మారా చూడగా వాటి తాళాలు పగుల గొట్టి కనిపించాయి. అల్మారాలో ఉండాల్సిన బంగారు,వెండి,వజ్రాల వస్తువులు, నగదు,వజ్రాల ఆభరణాలు 49లక్షల నగదు చోరీకి గురయ్యాయి. ఇందులో 4 కేజీల బంగారం,10 కేజీల వెండి ,వజ్రాభరణాలు చోరీకి గురైనట్లు, వాటి విలువ సుమారు 4 నుంచి 5 కోట్ల రూపాయలు ఉంటుందని బాధితుడు రాహుల్ గోయల్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.బాధితుని ఫిర్యాదు మేరకు రాంగోపాల్‌పేట పోలీసులు కేసు నమోదు చేసారు.దర్యాప్తు ప్రారంభించారు.,నేపాల్ కు చెందిన కమల్ అనే వ్యక్తి తన భార్యతో కల్సి వాచ్‌మెన్ గా పనిచేస్తున్నాడు. గోయల్ కుటుంబం మొత్తం రిసార్ట్‌కు వెళ్లడంతో వాచ్‌మెన్ దంపతులు వారికి తెల్సిన నేపాల్ దేశానికి చెందిన స్థానికంగా ఉంటున్న మరికొందరికి సమాచారం ఇచ్చారన్నారు.మొత్తం ఆరుగురు ఈ చోరీలో పాల్గొన్నట్లు పోలీసులు అనుమానించారు. సీసీ ఫుటేజీలు పరిశీలించగా దొంగలు ఆటోలో వచ్చి చోరీ చేసి ఆటోలో వెళ్లినట్లు గుర్తించారు.వీరంతా ముందే బుక్ చేసుకున్న బస్సులో పారిపోయినట్లు గుర్తించారు. వెంటనే రెండు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు.

### ముంబై బస్టాండ్‌లో నిందితులను పట్టుకున్న పోలీసులు

నగరంలోని రాంగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని సింధుకాలనీలో 5 కోట్ల భారీ చోరీ సంచలనం సృష్టించిన కేసులో నిందితులను 24గంటల వ్యవధిలో పట్టుకున్నారు. ముఠాలోని సభ్యులను ముంబైలో అరెస్ట్‌చేసి సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ముంబై బస్టాండ్‌లో కమల్ అతని కుటుంబ సభ్యులు బస్సు కోసం ఎదురుచూస్తుండగా పోలీసులు గమనించారు. వెంటనే పోలీసులను చూసిన కమల్ పారిపోగా మిగిలిన వారిని పట్టుకుని సొత్తురికవరీ చేసినట్లు సమాచారం.

# గ్యాస్ ప్రమాదంలో గాయపడిన బాలిక చికిత్సపొందుతూ మృతి


శరణ్య (ఫైల్)

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 12, ప్రభాతవార్త:** దోమలగూడలోని రోజ్‌కాలనీలో మంగళవారం జరిగిన గ్యాస్ సిలెండర్ లీకేజీ ప్రమాదఘటనలో తీవ్రంగా గాయ పడి, గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి (5) బుధవారం మరణించింది. బోనాల పండుగ సందర్భంగా పిండివంటలు వండుతున్న క్రమంలో రెగ్యులేటర్ నుండి గ్యాస్ లీకయి ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు వ్యక్తులు తీవ్రంగాగాయ పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో గాయపడిన చిన్నారులలో శరణ్య పరిస్థితి విషమించటంతో బుధవారం మరణించిందని దోమలగూడ సీఐ శ్రీనివాసరెడ్డి తెలిపారు.



మహాధర్నాలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

# పెన్షనర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి, టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ. కోదండరాం, ప్రముఖ సామాజికవేత్త ప్రొఫెసర్ హరగోపాల్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 12, ప్రభాతవార్త:** పెన్షనర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి, తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, సామాజికవేత్త ప్రొఫెసర్ హరగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ ప్రభుత్వ పెన్షన్‌దారుల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో పెద్దఎత్తున మహాధర్నా నిర్వహించారు. ఈ మహాధర్నాకు ముఖ్యఅతిధులుగా హాజరై వారు మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల్లో పెన్షనర్లందరికీ నగదురహిత చికిత్స వర్తింప చేయాలని, దీనికోసం ఇప్పటికే పెన్షనర్లు బేసిక్ పెన్షన్ నుండి ఒక్కశాతం కంట్రి బ్యూషన్ చెల్లిస్తామని కూడా చెప్పారని గుర్తుచేశారు. గతంలో విద్యాశాఖలో 398 రూపాయల వేతనంలో పనిచేసి, రిటైరైన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చి, ఆ సర్వీస్‌ను పెన్షన్‌కు లెక్కించడానికి ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు కానీ అది కొన్ని కేటగిరీలకు అమలుచేశారని, మిగిలినవారికి కూడా అమలు చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ధర్నా కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ ప్రధానకార్యదర్శి చావ రవి, ఉపాధ్యాయ సంఘం నాయకులు సదానంద్‌గౌడ్, జెఎసి ఛైర్మన్ కే.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి టి.శుభాకర్‌రావు, నాయకులు ఆంజనేయులు, సుధాకర్, నంరినసంగ్‌రావు, పన్నాల గోపాల్‌రెడ్డితోపాటు 33జిల్లాల నుండి తరలివచ్చిన పెన్షనర్లు పాల్గొన్నారు.

# హామీల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- వాటిని అమలు చేయకుంటే ప్రజాపోరాటాలు తప్పవు
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, జులై 12, ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మండిపడ్డారు.బుధవారం రోజున పట్టణంలోని అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రజా పోరాటాలు తప్పవన్నారు. ప్రజల ఓట్లతో రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి,కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకు సేవ చేయకుండా మోసం చేస్తున్నాయని విమర్శించారు.

దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి కుల మత ఘర్షనలు ఎక్కువైపోయాయని,ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి దేశ సంపదను బడా వ్యాపార వెత్తలకు అప్పగించి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేయడం ద్వార కోట్లాది మంది ఉద్యోగులు రోడ్డున పడ్డారన్నారు.దేశ ప్రజలను ఐక్యం చేసేందుకు వామపక్ష ప్రజాతంత్ర శక్తులు ఏకం కావాలని,దేశంలో బలమున్న ప్రతీ చోట వామపక్ష పార్టీలతో కలసి పోటీ చేస్తామని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి స్పష్టం చేశారు. బిజెపి హటావో దేశ్‌కి బచావో నినాదంతో దేశ వ్యాప్తంగా 15,16 ప్రతిపక్షాలు కూటమిగా ఏర్పడి చర్చలు జరుపుతున్నాయన్నారు. శాసనసభ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో అటు దేశంలో,ఇటు రాష్ట్రంలో రాజకీయ వేడి పెరుగుతోందన్నారు.తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీతో ఇంకా ఎలాంటి స్పష్టత రావాల్సి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్‌లో ఉన్న లోపాలను సవరించాలని,ధరణితో పాటు మాన్యువల్ రికార్డును మెయింటైన్ చేయాలన్నారు.సాదాబైనామా భూ సమస్యలకు సంబందించి రాష్ట్రంలో తొమ్మిది లక్షల దరఖాస్తులు పెడింగ్‌లో ఉన్నాయని,వాటిని వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో రెక్కాడితే డొక్కాడని పరిస్థితుల్లో పని చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించి వారికి న్యాయం చేయాలన్నారు.ఇక టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఉచిత విద్యుత్ గురించి చేసిన వ్యాఖ్యలను గురించి మాట్లాడుతూ,ఆయన చేసిన వ్యాఖ్యలు ఏ విధంగా చేసినా సరికాదని,రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తుడడం సరైనదే కానీ నాణ్యమైన విద్యుత్‌ను అందించాలన్నారు.అనంతరం పట్టణ కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు గత 7రోజుల నుండి చేస్తున్న నిరవధిక సమ్మెకు సంఫీుభావంగా మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడిపె మల్లేష్,నాయకులు కొమ్ముల భాస్కర్, ఎడల వనేష్,జాగిరి సత్యనారాయణ,మాడిశెట్టి శ్రీధర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.




# ₹ 2,900 కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శంకుస్థాపన

**గురువారం, 13 జూలై 2023 | 11:30 గం.ల.కు | తారక రామ స్టేడియం, తిరుపతి**

## నాయుడుపేట – తూర్పు కనుపూర్ సెక్షన్

(పొడవు: 35 కి.మీ., **NH-71** | వ్యయం: ₹ 1399 కోట్లు)

## చిల్లకూరు క్రాస్ – కృష్ణపట్నం పోర్ట్ సౌత్ గేట్ సెక్షన్ వయా తూర్పు కనుపూర్

(పొడవు: 36 కి.మీ., **NH-516 W** | వ్యయం: ₹ 909 కోట్లు)

## తమ్మినపట్నం – నారికెళ్లపల్లె సెక్షన్ మరియు ఇపూరు నుండి కృష్ణపట్నం పోర్ట్ వరకు డెడికేటెడ్ పోర్ట్ రోడ్డు పొడిగింపు

(పొడవు: 16 కి.మీ., **NH-516W & NH-67** | వ్యయం: ₹ 610 కోట్లు)

- కృష్ణపట్నం పోర్టుకు అంతరాయంలేని మరియు సురక్షితమైన అనుసంధానం
- నేషనల్ మాస్టర్ ప్లాన్ నోడ్లకు, ఇండస్ట్రియల్ నోడ్లకు మరియు నెల్లూరు SEZ కు వేగవంతమైన అనుసంధానం
- తిరుపతిలో గల శ్రీ బాలాజీ క్షేత్రము మరియు శ్రీ కాళహస్తిలో గల శివ క్షేత్రము వంటి ధార్మిక ప్రదేశములను సందర్శించే భక్తులకు మరింత సౌకర్యం
- నేలపట్టు పక్షి అభయారణ్యం మరియు శ్రీ హరికోటలోని షార్ వంటి పర్యాటక ప్రదేశములను అనుసంధానించడం ద్వారా పర్యాటక అభివృద్ధి
- పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాల కల్పన.

CBC 37107/15/0020/2324

## నితిన్ గడ్కరి

కేంద్ర మంత్రివర్యులు, రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారులు

వారి అమృత హస్తాల మీదుగా

వీరి ఘనమైన సమక్షంలో

**జనరల్ (డా.) వి.కె. సింగ్ (రిటైర్డ్)**
కేంద్ర సహాయ మంత్రివర్యులు
రోడ్డు రవాణా, జాతీయ రహదారులు మరియు పౌర విమానయానం

**దాడిశెట్టి రామలింగేశ్వర రావు**
రహదారులు మరియు భవనాల శాఖ మంత్రివర్యులు,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

పార్లమెంటు సభ్యులు

**బీద మస్తాన్ రావు | వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి | మద్దిల గురుమూర్తి**

www.morth.nic.in www.facebook.com/MoRTHIndia www.twitter.com/MoRTHIndia

FASTag
• Saving invaluable time of approx 40 crore hours per year • Saving fuel of approx 35 crore liters per year
• Ecological conservation by producing less carbondioxide of approx 10 lacs ton per year
Use FASTag... and contribute to the nation...

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14